# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**గురువారము, మార్చి 17, 2005**

**12 వ శా. స. III స. వాల్యూం -- IV నంబరు -- 3**

**శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 26**

## THURSDAY, THE 17th MARCH, 2005

**12 L.A. III S. VOL-- IV No. - 3**

26 - Phalgun , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

**హైదరాబాదు - 500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు : ఇరవై ఒకటవ రోజు )

గురువారము, మార్చి **17, 2005**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**17-3-2005**

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. ప్రకటన

తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల అరెస్టు మరియు విడుదల గురించి

3. సభాకార్యక్రమము

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

5. స్వల్పవ్యవధి ప్రశ్నలు

6. జీరో అవర్

7. సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ యం. నాగిరెడ్డి గారి మృతి పట్ల

8. రెవిన్యూ శాఖా మంత్రిగారి వివరణ

వడగండ్ల వాన వల్ల జరిగిన నష్టం మరియు ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యల గురించి

9. ప్రకటన

ఇంటర్నెట్‌లో శాసనసభ ప్రొసీడింగ్స్ లభ్యత గురించి

10. లఘుచర్చ

దుర్భిక్ష పరిస్థితి, వ్యవసాయ కార్మికుల వలసపై (కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment motion given notice of by Sri Y.Ramakrishnudu Garu and others regarding the delay in D.S.C. selections and creation of other employment opportunities as promised in the election manifesto, is disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding urgent need for appointment of teachers selected in D.S.C. and not effecting promotions and transfer of teachers to improve the education in Government schools, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Chada Venata Reddy Garu and others regarding undue delay in appointment of teachers selected in D.S.C. and indifference of the Government in effecting promotions and transfer of teachers resulting in fall of standards in Government schools, is also disallowed.

The other adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the ineffective functioning of various employment generation schemes including Rajiv Yuva Shakti, is disallowed.

The last adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the need to increase the quota for B.C., S.T. and S.C. students in admission to post-graduate medical courses, is also disallowed.

## ప్రకటన

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల అరెస్టు మరియు విడుదల గురించి

I am to announce to the House that I have received a communication from the Assistant Commissioner of Police Saifabad Division, Central Zone, Hyderabad that the following Members were taken into preventive custody under Section 151Cr.P.C., at 2.20 p.m. on 16.3.2005 at N.T.R. Gardens while they were trying to take out a rally from N.T.R. Ghat to Airport without permission and trying to disturb the free flow of traffic and later they were released on bail:

Sri Nara Chandrababu Naidu, Leader of Opposition
Sri Yerrabelli Dayakar Rao
Sri K.Subbarayudu
Sri T.Devender Goud
Dr. Nagam Janardhan Reddy
Sri Ch.Babu Ramesh
Sri V.Narender Reddy
Sri D.Ramesh
Sri K.Jogulu
Sri D.Narendra Kumar
Sri G.Sayanna
Sri D.Uma Maheswar Rao
Sri N.Amarnath Reddy
Sri A.S.Manohar
Sri B.C.Govindappa
Sri Kodali Srivenkateshwara Rao
Sri P.Ranga Nayakulu
Sri G.Shyam Sunder Shivaji
Sri Ch.Ayyanna Patrudu
Smt. P.Sujatha
Sri Ganta Srinivasa Rao
Sri Payyavulu Kshav

Sri K.Atchannaidu
Sri K.Mohan Rao
Sri R.P.Bhanj Deo
Sri Ch.Satyanarayana Murthy
Sri Sana Maruthi
Sri P.Narayana Swamy Naidu
Sri Yanamala Ramakrishnudu
Sri K.Kala Venkata Rao
Sri Karanam Balarama Krishna Murthy
Sri K.Harishwar Reddy
Smt. A.Uma Madhava aReddy
Smt.Aruna Padala
Smt. A.Sridevi
Sri G.Jayalakshmamma

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్....షేమ్.... అన్నారు.)

## సభా కార్యక్రమము

Q.No. 2770

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు "2.5 లక్షల ఖాళీల భర్తీ వూసే లేదాయె" అని రాసి వున్న ప్లకార్డులను ప్రదర్శించారు)

MR. SPEAKER: Adjournment motion has been disallowed. You give me a notice. We will take it up later.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): సార్, పోనీ ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమనండి.

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్థన్నపేట): రెండున్నర లక్షల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పి ఈ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తున్నది. నిరుద్యోగులు ఈ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అధ్యక్షా.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అసలు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిపైన న్యాయం జరగలేదు. అందువల్లదీనిపై ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వనుని చెప్పండి సార్.

MR.SPEAKER: Give me a notice. I will examine that. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిస్ అలౌ చేసిన తరువాత మళ్లీ దాని గురించి పట్టుపట్టడం వల్ల ప్రతి రోజూ పది పదిహేను నిమిషాల సమయం కోల్పోతున్నాము. కాబట్టి Please give me a notice. We will find a way-out. I will examine it. Now Question Hour.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

I will call a meeting during Tea Brake and find a solution to it. Now Question Hour. Please take your seats. దానికి వేరే నోటీసు ఇస్తే పరిశీలిస్తానని చెప్పాను కదా? Minister Garu, do you have anything to add?

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, తమరు అడ్జర్న్‌మెంట్ మోషన్ డిసలౌ చేశారు. తమరు పర్మిషన్ ఇస్తే దీనిపై ఒక స్టేట్‌మెంట్ ఇస్తాను.

MR.SPEAKER: O.K.

శ్రీ ఎస్. ఉదయభాను: అధ్యక్షా, పోచంపల్లి చీరలపైన పేటెంట్ హక్కులు సాధించడంలో ఈ ప్రభుత్వం విజయం సాధించినందుకు చాలా సంతోషం.......

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, స్టేట్‌మెంట్ అంటే స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు కేవలం డి ఎస్ సి పై ఇస్తామంటున్నారు. మేము అదర్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీస్ గురించి కూడాఅడిగాము. దానిపై కూడా స్టేట్‌మెంట్ ఇస్తారా చెప్పమనండి.

MR.SPEAKER: We will examine it.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, అదర్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీస్ క్రియేషన్ మీద కూడా ఒక స్టేట్‌మెంట్ ఇమ్మనండి.

MR.SPEAKER: I will discuss it with the Minister. You can bring it to my notice. I will call the Minister and discuss with him. Government said that they would make a statement. You have given adjournment motions. I will examine them and call the Ministers. They will make statements.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, డి ఎస్ సి ఒక్కదానిపైనే కాకుండా including employment opportunitiesమీద కూడా స్టేట్‌మెంట్ ఇమ్మనండి.

MR.SPEAKER: Minister has come forward to give a statement. ఆ విషయమే చెప్పాను కదా! I made myself clear. I call the Ministers and discuss. Accordingly they will make statements.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పోచంపల్లి చీరలపై పేటెంట్ హక్కులు

ప్రశ్న నెం.161(2770)

Sri S. Udayabhanu (Jaggaiapet): Will the Chief Minister be pleased to state:

(a) Whether is is fact that Government have proved to be successful in claiming patent rights on Pochampalli Sarees recently;
(b) If so, whether the Government have any such plan to claim patent rights in similar products which reflect cultural legacy of the State and ;
(c) If so, the details thereof?

MINISTER FOR RURAL DEVELOPMENT (ON BEHALF OF CHIEF MINISTER)(SRI D. SRINIVAS):

(a) Yes Sir.
(b) Yes Sir.
(c) Government have plan to obtain Patent Rights for Gadwal Sarees (Silk and Cotton) Uppada, Jamdhani fabrics and Dharmavaram silk sarees.

శ్రీ ఎస్. ఉదయభానుః అధ్యక్షా, పోచంపల్లి చీరలపైన పేటెంట్ హక్కులు సాధించడంలో ఈ ప్రభుత్వం విజయం సాధించినందుకు చాలా సంతోషం....... అధ్యక్షా, పోచంపల్లి కళాకారులను రక్షించవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద వుంది. మంత్రి గారు వీరికి కూడా పేటెంట్ హక్కులు కల్పించడంలో భాగంగా జియోగ్రాఫికల్ ఇండికేషన్ రిజిస్ట్రేషన్ చేయడం కోసం ఫిబ్రరి 15, 2005 సంవత్సరం నాడు ప్రభుత్వం ఆమోదించడం జరిగిందని చెప్పడం చాలా సంతోషించదగ్గ విషయం. అధ్యక్షా, కలంకారీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న పోచంపల్లి కళాకారులు రాష్ట్రంలో చాలా మంది వున్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లా మరియు వరంగల్ జిల్లాలలోని ఆలేరు, జనగాం ప్రాంతంలో వున్న బచ్చన్నపేట, కోయలగూడెం గ్రామాలలో ఈ కళ విస్తరించింది. ముఖ్యంగా ఈ కలంకారీ పరిశ్రమ, అదేవిధంగా ఈ పరిశ్రమకు చెందిన పోచంపల్లి కళాకారులు కూడా పాత తరాలలోని సాంస్కృతిక పరిజ్ఞానానికి ప్రతీకలుగా నిలుస్తారు.
ఉ.8.40

కాబట్టి ముఖ్యంగా నేత వృత్తుల మీద ఆధారపడే వారిని ప్రభుత్వం సమర్థించాలి, వారిని కాపాడవలసిన అవసరం ఉంది. అయితే ఈ మధ్య గుజరాత్‌లో ఉన్న సూరత్ నుండి మెషిన్ ద్వారా టై అండ్ డై అనే పద్ధతి ద్వారా ప్రత్యేకంగా కొన్ని చీరలు ఇక్కడికి తెచ్చి చాలా తక్కువ రేటుకి అమ్ముతున్నారు. ఈ విధంగా చెయ్యడం వల్ల వరంగల్, నల్గొండ జిల్లాలలో పనిచేసే పోచంపల్లి వృత్తి మీద ఆధారపడే కలంకారీలకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తున్నాయి. వారిని ప్రభుత్వం ప్రోత్సహించి, ప్రత్యేకించి కొన్ని సబ్సిడీలు ఇచ్చి మార్కెటింగ్ చేసుకోడానికి వారికి అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. వారికి జి.ఐ హక్కులను కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ హక్కులుంటే వారికి మార్కెటింగ్ అవడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా నిర్మల్ పెయింట్స్ కాని, కలంకారీ అద్దకాలు, గద్వాల్ చీరలు, కొండపల్లి బొమ్మలు, వరంగల్ తివాచీలు వీటికి కూడా ప్రభుత్వం జి.ఐ హక్కులు కల్పించడానికి ప్రయత్నించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. వరంగల్‌లోని జనగాం, నల్గొండ లోని పోచంపల్లి వారికి ప్రభుత్వం ఏదైనా సబ్సిడీలు కాని వారికి ప్రోత్సాహకాలు కల్పించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమామాధవ రెడ్డి (భువనగిరి): అధ్యక్షా, నాకు కొంచెం టైం ఇవ్వాలి. నేను ఇంతకు ముందు ఒకసారి అడిగినప్పుడు మంత్రి గారు వేరే ఫార్మ్‌లో రమ్మన్నారు. పోచం పల్లి మీద డిస్కషన్ వచ్చింది కాబట్టి నాకు కొంచెం టైం ఇవ్వాలి. చాలా సమస్యలున్నాయి పోచంపల్లి మీద, ఆ విషయాలన్నీ అడుగుతాను. మంత్రి గారు సరైన సమాధానం ఇచ్చి కార్మికులను ఆదుకునే విధంగా హామీలివ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పోచంపల్లి గ్రామం ఒక్క చేనేతకే కాదు. భూదానోద్యమంలో కూడా పేరెన్నికైన గ్రామం. అదే విధంగా పట్టు చీరల తయారవుతాయి. ఆ చీరలు నెయ్యడానికి దాదాపు రెండు వేల నుండి పది వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. అయితే, మిల్లులలో అదే డిజైన్‌లను కాపీ చేసి రెండు వలందల నుండి నాలుగు వందల వరకు అమ్మడం వల్ల ఈ చేనేత చీరలు అమ్ముడుపోక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మా ప్రభుత్వ కాలంలో చేనేత కార్మికుల విషయం ఆనాడు మేము మా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లినప్పుడు, ముఖ్యమంత్రి గారు మా సమస్యలను విని వాటికి పేటెండ్ హక్కులు కల్పించవలసిన బాధ్యత ఉందని బావించి, చంద్రబాబు నాయుడు గారు సెంట్రల్ గవర్నమెంట్‌కి రాయడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

గతంలో మేమే రాసామండి! మీరు అట్లా మాట్లాడితే ఎట్లా? అదే విధంగా పార్లమెంట్ సభ్యులపై ఒత్తిడి తీసుకొచ్చి వారందరి చేత ప్రధాన మంత్రి గారికి రిప్రజెంటేషన్ ఇప్పించడం జరిగింది. అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్న వాజ్‌పేయ్ గారు ఒక పార్లమెంట్ కమిటీని పోచంపల్లికి పంపించి అక్కడ సమస్యలను తెలుసుకునే విధంగా వారు ప్రయత్నం చేశారు. ఆ ప్రాసెస్ లోనే ఇప్పుడు పేటెంట్ హక్కులు ....

మిస్టర్ స్పీకర్: ప్రశ్నలు అడగండి!

శ్రీమతి ఎ. ఉమామాధవ రెడ్డి: అధ్యక్షా, అదే విధంగా పేటెండ్ హక్కులు కల్పించడమే కాదు, వారికి సరైన మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించవలసిన అవసరం ఉంది. మేము అప్పుడు పేటెంట్ హక్కులు తీసుకురావడానికి ప్రయత్నం చేసాము. గతంలో పోచం పల్లిలో ఆత్మహత్యలు జరుగుతున్నప్పుడు మా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చి, నల్గొండ జిల్లా వ్యాప్తంగా 14 కోట్ల పోచం పల్లి నిల్వలు కొనిపించడం జరిగింది. ఆ విషయంలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేను గత అసెంబ్లీ బడ్జెట్ సెషన్‌లో కూడా కార్మి కులను తీసుకొని ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు హామి ఇచ్చారు. కార్మికుల వద్ద ఉన్న నిల్వలను రెండు నెలల్లో కొనిపిస్తామని చెప్పారు. గత బడ్జెట్ సెషన్ అయ్యింది, ఇప్పటి బడ్జెట్ సెషన్ కూడా అయిపోతుంది కాని ఇప్పటి వరకు ఒక్క రూపాయి పెట్టి కొనిపించలేదు. వారు హామిని నిలబెట్టుకోవాలని అడుగుతున్నాను. అదే విధంగా ఈ పోచంపల్లి కార్మికులను, పుట్టపాక, నారాయణ పూర్ కార్మికుల సంక్షేమం కోసం ఒక టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం చెయ్యడానికి మల్కాపూర్ దగ్గర వేయడం జరిగింది. అది ఇప్పుడు ఆపేసారు. దానిని పూర్తి చేసినట్లయితే తప్పకుండా చేనేత కార్మికులకు లాభం చేకూరుతుంది కాబట్టి అది ఎప్పటి లోగా పూర్తి చేస్తారని అడుగుతున్నాను? అదే విధంగా గతంలో పోచంపల్లిలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరిగినప్పుడు అప్పటి ప్రతిపక్ష నాయకులుగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు పోచంపల్లికి వచ్చి పబ్లిక్ మీటింగ్ పెట్టి హామి ఇచ్చారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షన్నర రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని అన్నారు. అప్పుడు చనిపోయిన వారికి కాదు కదా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చనిపోయిన వారికి కూడా ఇంత వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. అదే విధంగా చేనేత చేనేత కార్మికులకు 250 రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పారు, అది కూడా ఇప్ప టివరకూ ఇవ్వలేదని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వంలో 2,500 మందికి లోన్లు దీన్‌దయాళ్ స్కీమ్ క్రింద మా ప్రభుత్వం ఉన్నప్పుడు పది వేల రూపాయల వరకు ముట్టాయి. ఎలక్షన్ రావడం మూలంగా

మిగిలిన అమౌంట్ ఇవ్వలేకపోయాము. దానిని ఎప్పటి లోగా ఇస్తారు? నేను క్లియర్‌గా కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వాటికి సరైన జవాబు ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: ఇది పేటెంట్స్ రైట్స్ గురించి వేసిన ప్రశ్న. పోచంపల్లి సమస్యల గురించి కాదు.

శ్రీమతి ఎ. ఉమామాధవ రెడ్డి: అదే విధంగా ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఎప్పటి లోగా ఇస్తారు? వృద్ధాప్య పింఛన్లు ఎప్పుడు చెల్లిస్తారు? పోచంపల్లిలో నిల్వ ఉన్న నిల్వలను ఎప్పటి లోగా కొనిపిస్తారు? మల్కాపూర్‌లోని టెక్స్‌టైల్ పార్కును ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? దీన్‌దయాళ్ స్కీం క్రింద ఇచ్చిన లోన్‌లలో మిగిలిన అమౌంట్‌ను ఎప్పటికి ఇస్తారు?

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, పోచంపల్లి శారీస్ విషయంలో దీనిని వాస్తవంగా Geographical Indication (GI) Act క్రింది రిజిస్ట్రేషన్ చెయ్యడం జరిగింది. గౌరవసభ్యురాలు ఉమామాధవ రెడ్డి గారు వాళ్ల ప్రభుత్వంలో చేసామని అన్నారు. నేను నార్మల్‌గా ఆ సబ్జెక్ట్‌లోకి పోను. Governments are continuous process. This representation was made by them on 15th December, 2003 by the care-taker Government. నేను దాంట్లోకి పోదలచుకోలేదు. వాస్తవంగా, పోచంపల్లి వీవర్స్ ఏదైతే సఫర్ అవుతున్నారో దానిని కాంగ్రెస్ ప్రభుత్వం గత చరిత్రలో పోచంపల్లి శారీస్ పట్ల మిగతా వాటి పట్ల ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో తెలిసిందే. అయితే ఈ కాంపిటీటివ్ ఫీల్డ్‌కి వచ్చేసరికి సిమిలర్ క్లాత్ మన మిల్లులు కూడా తయారు చేస్తున్నాయి. అధ్యక్షా, I am so thankful to you, మీరు ఇప్పుడే అసెంబ్లీ ప్రెమిసిస్‌లో ఇనాగ్యురేట్ చేసి వచ్చారు. మీకు శారీస్ అంటే చాలా ఇష్టం.

మిస్టర్ స్పీకర్: శారీస్ అండ్ షర్ట్స్ రెండూ ఇష్టమే!

శ్రీ డి. శ్రీనివాస్: మీరు పోచంపల్లి శారీస్ చూసి చాలా ముగ్ధులై ఉంటారు కనుక దాని యొక్క కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది కనుక after serious consideration దానిని 31 డిసెంబర్, 2004న పోచం పల్లి ఐ కార్డ్ is the tie and dye of the ... వాళ్లకు పేటెన్సీ దొరికింది. దానికి టెక్నికల్‌గా Geographical Indication అనే మాట అంటారు. ఫైనల్లీ, ఈనాడున్న పరిస్థితులలో పోచంపల్లి శారీస్ ఇంకెవ్వరూ మ్యానుఫ్యాక్చర్ చెయ్యడానికి వీలు లేదు. Only the Registered Societies మట్టుకే చెయ్యగలుగుతారు. అదే విధంగా ఉదయభాను గారు అడిగిన విషయంలో ఇంకా కొన్ని కూడా తీసుకొస్తారా అని అడిగారు. For example, గద్వాల్ చీరలు గాని ధర్మవరం సిల్క్ శారీస్ గురించి గాని already proposals have been forwarded to Government of India. ఇది కాకుండా వెంకట గిరి శారీస్, కలంకారి ఫ్యాబ్రిక్స్, కుప్పం దోతీస్, నారాయణ పేట సారీస్ అలాగే కొండపల్లి టాయిస్, బాంబూ ఐటమ్స్, ఈ రకమైన హ్యాండి క్రాఫ్ట్స్ చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని నేను మనవి చేస్తున్నాను.
ఉ.8.50

పెన్షన్స్ గురించి అడిగారు. వాటి గురించి లాస్ట్‌వీక్‌లో ఇచ్చిన జవాబులో క్లియర్‌గా చెప్పాను. ఇంతకు ముందు ముప్పై వేల వరకు ఉంటే 50 వేల వరకు అదనంగా ఇస్తున్నాము. అయితే రు.250లు భవిష్యత్తులో

చేస్తామని చెప్పడం జరిగింది. మార్కెటింగ్ ఫెసిలిటీస్ ఇంప్రూవ్ చేయడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉంది. పెండెన్సీ చేయగలిగాము. దాని పాపులారిటీ పెంచి మార్కెటింగ్ వ్యవస్థను స్ట్రెంగ్తెన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దీనికి తగు చర్యలు తీసుకుంటాము. మల్కాపూర్‌లో ఉన్న టెక్స్‌టైల్స్ గురించి అడిగారు. ఇది నాకు సంబంధించింది కాదు. అయినప్పటికీ మా అధికారుల ద్వారా తెలుసుకొని తెలియచేస్తాను.

శ్రీ ఎస్.ఉదయభానుః వారసత్వపు ఆస్థిగా సంక్రమించిన కళలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వం గుర్తించిందా? దానికి సంబంధించిన లిస్టు తయారు చేసిందా? జిఐ రిజిస్ట్రేషన్ జియాలాజికల్ ఫిజికల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు ముంబాయిలో ఉంది. అటువంటి బ్రాంచిని హైదరాబాదులో నెలకొల్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. ఆన్సర్ కూడా అలాగే ఇచ్చారు. ఇక్కడ ఒక మోసం జరుగుతుంది. రు.500ల నోటును కంప్యూటర్‌లో యధావిధిగా చేస్తున్నారు. పేటెంట్ రైట్సు వచ్చిన వారికి ఆర్థిక పరమైన బెనిఫిట్సు సక్రమంగా చేరడం లేదు. ఏదో విధంగా వారికి కావలసిన వెసులుబాటు జరగటం లేదు. అంతకుముందు వేరే అంశంలో చూశాము. రిజిస్ట్రేషన్ పేటెంట్ రైట్స్ ఆగడం లేదు. పుట్టపాక, నారాయణపూర్, చౌటుప్పల్ ఏరియాలలో ఉండే చీరలను పోచంపల్లి చీరలు అంటారు. భారతదేశంలో అందరూ అక్కడికి వచ్చి తీసుకువెళతారు. మీరు చేసే శ్రమ బాగుంది. పేటెంట్ రైట్సుకు చేస్తున్న కృషితోబాటు, లాభం చేకూర్చడానికి ఒక ప్రత్యేకమైన కమిటీని వేసి దానితో పర్స్యూ చేసి ఎప్పటికప్పుడు వేరేవాళ్లు ఇది చేయడానికి చూడకుండా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా?

శ్రీమతి ఎ.ఉమా మాధవ రెడ్డిః ముఖ్యమంత్రిగారి ఎక్స్‌గ్రేషియా గురించి స్పెసిఫిక్‌గా అడిగాను సమాధానం చెప్పలేదు. దీన్‌దయాళ్ స్కీమ్ గురించి అడిగాను. సమాధానం రాలేదు. క్రెడిట్ కార్డ్స్ అని పెట్టారు. చేనేత కార్మికులకు బ్యాంకు వాళ్లు డబ్బు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. కట్టగలరని నమ్మకం ఉంటేనే ఇస్తారు. లేకపోతే ఇవ్వడం లేదు. వారికి క్రెడిట్ కార్డ్స్ రావు. క్రెడిట్ కార్డ్స్ అడిగిన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పాలి.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, జిఐ యాక్ట్ ద్వారా ఒక లీగల్ ప్రొటెక్షన్ వీవర్సుకు వస్తుంది. అనాథరైజ్డ్ రూల్ ఆఫ్ రిజిస్ట్రేషన్స్ ఆటోమెటిక్లీ బై అదర్స్‌ని ప్రివెంట్ చేస్తుంది. ఈ యాక్టును విస్మరించిన వారికి వివిధ రకాల శిక్షలు యాక్ట్ ప్రకారం ఇంక్లూడింగ్ ఇంప్రిసన్‌మెంట్ ఉన్నాయి. ఈ దిశలో జిఐ యాక్టు క్రింద రిజిస్టర్ అయింది. కాబట్టి తప్పకుండా ప్రభుత్వం ఆ రకమైన చర్యలు తీసుకొని డూప్లికేటు చేసిన వారి మీద తప్పకుండా కేసులు బుక్ చేస్తాము. ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ గురించి సోమవారం రోజు చెప్పాను.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెం .162 **(2601) ఈజ్ పోస్ట్‌పోన్డ్ ఎట్ ది రెక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్.**

## బినామి పేర్లపై మందుల షాపులు

ప్రశ్న నెం .163(2557)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో అనేక మందుల దుకాణాలను బినామి పేర్లతో నడుపుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. మందుల విషయంలో సరియైన పరిజ్ఞానం లేని కొంతమంది నిరుద్యోగులు మందుల దుకాణాలను నడుపుతున్నారన్న విషయం వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

ఈ. రాష్ట్రంలో డ్రగ్ ఇన్స్పెక్ట ర్ల పదవులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

**గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (ముఖ్యమంత్రి తరుపున) (శ్రీ డి. శ్రీనివాసు)**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ. ప్రస్తుతం యాభై ఐదు మంజూరైన డ్రగ్ ఇన్స్పెక్టర్ల పదవులు ఉన్నాయి. ఆ 55 డ్రగ్ ఇన్స్పెక్టర్ల పదవులలో 6 ఖాళీగా ఉన్నాయి. సదరు 6 ఖాళీలను భర్తీ చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారికి నోటిఫై చేయడమయ్యింది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, జనాభా పెరిగిపోతుంది. దానికి తోడు రకరకాల జబ్బులు వస్తున్నాయి. ఆర్ఎమ్పి నుండి మొదలుకొని సూపర్ స్పెషాలిటీ డాక్టర్సు వరకు , వారు నిర్వహించే హాస్పిటల్సు అనేకం వస్తున్నాయి. నాకు తెలిసి గౌరవ మంత్రి రోశయ్యగారు నా ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సమాధానం కూడా నిక్కచ్చిగా మాట్లాడే వ్యక్తి కాబట్టి కాస్త అసంతృప్తిగా ఇచ్చి ఉంటారని నా ఉద్దేశ్యము. చాలా మంది మెడికల్ డాక్టర్సు /నాట్ పిహెచ్డి హోల్డర్సు/ ఈ పన్నెండవ అసెంబ్లీలో ఉన్నారు. వాళ్లలో ఏ ఒక్కరైనా, మెడికల్ షాప్స్ బినామీ పేర్లతో రన్ చేయడం లేదంటే ఓ.కె. 75 శాతం మెడికల్ షాప్సు క్వాలిఫైడ్ కాని వాళ్లే నడుపుతున్నారు. వారికి మందులపై అవగాహన ఉండదు. వినియోగ దారులు మందులు అడిగితే ఒక దానికి ఇంకొకటి ఇస్తున్నారు. అదేంటంటే, కంపెనీ వేరని చెబుతున్నారు. ఇది నిజం కాదా, అని అడుగుతున్నాను. జ్వరం వస్తే క్రోసిన్ ఇస్తారు. అది వైరల్ ఫీవరా? మలేరియానా? టైఫాయిడా? అని చూడకుండా ఇస్తున్నారు. కడుపునొప్పి వస్తే బరాల్గన్, గొంతు నొప్పి వస్తే యాంటిబయాటిక్ ఇవ్వడం ప్రతి షాపులో జరుగుతున్నాయి. తమకు కూడా తెలుసు. నేను సభ్యుడిగా మాట్లాడడం కాదు. నా మనస్సాక్షి, నాకు తెలిసినంత వరకు మాట్లాడితే ఇక్కడ నిలబడి యధార్థం మాట్లాడుతున్నాను తప్ప ఇతరత్రా కాదు. ఈ విధంగా కొన్ని లక్షల రూపాయల మెడిసెన్సు రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముడుపోతున్నాయి. రోగులకు డబ్బు పోతుంది కాని జబ్బు నయం కావడం లేదు. మెడికల్ షాప్ పెట్టాలంటే వారి క్వాలిఫికేషన్ అవసరం లేదు. ఒక డాక్టరు క్లినిక్ కాని, హాస్పిటల్ కాని నడుపుతుంటే దాని ప్రక్కనే ఒక షాపు ఓపెన్ చేసి కొంత డబ్బు ఇచ్చేట్టు అవగాహన కుదుర్చుకొని మెడికల్ షాపులు పెట్టడం జరుగుతుంది. డిప్లొమా హోల్డర్సు ఉన్నారు. ఫార్మాస్యుటికల్సులో వారు సర్టిఫికెట్సు తీసుకొని ఆ సర్టిఫికెటు పేరుపై డ్రగ్ ఇన్స్పెక్టర్స్తో అవగాహన చేసుకొని మెడికల్ షాప్సు నడుపుతున్నారు, ఇది నిజం కాదా అని అడుగుతున్నాను.

ఉ.9.00

అధ్యక్షా, ఇక్కడ తమరి దృష్టికి ఒక విషయం చెప్పవలసి వుంది. పూర్వం అంటే once upon a time ఇరవై, ముప్పయి సంవత్సరముల క్రితం డిప్లమో చదివిన వారు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ అయ్యి, లక్షల రూపాయలను గడించారు. కాని ప్రస్తుతం యం.టెక్., ఇంజనీరింగ్ చదివిన వారు ఉద్యోగాలు దొరకక యల్ఐసి., ఏజెంట్స్‌గా పనిచేస్తున్నారు. పూర్వం డిప్లమో చదివిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ నెలకు లక్షా, రెండు లక్షల రూపాయలను సంపాదించారు. ఇప్పుడు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కూడా మంత్‌లీ బేసిస్, కాంట్రాక్ట్ బేసిస్ పైన నెలకు పది వేల రూపాయలను సంపాదించుకోడానికి కష్టముగా వుంది. ఇంకా కరెక్ట్‌గా చెప్పాలంటే ఈ కాంట్రాక్ట్ బేసిస్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన డాక్టరుకు నెలకు 9,700 రూపాయలు ఇస్తున్నారు. ఇది నిజమా, కాదా అని మీద్వారా అడుగుతున్నాను. ఈ వ్యవస్థను ఎప్పుడు మార్చాలి, దీనిని ఏమి చేయాలి, దీనికి ఏ ప్రయత్నం చేయాలి, అని నేను అడుగుతున్నాను. గౌరవనీయులు డా. రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వాన్ని ప్రజలు మెచ్చుకుంటున్నారు, అధినేతలూ మెచ్చుకుంటున్నారు. కాని ఈ వ్యవస్థను మార్పు చేయడానికి ఎలాంటి పరిపాలన చేయాలో, ఏమి చేయాలో సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినప్పుడు రాష్ట్రంలో బినామీ పేర్లతో లేరు అని సమాధానం వచ్చింది. ఇది అవాస్తవం. ఖచ్చితంగా బినామీ పేర్లతో నడుపుతున్న వారు వున్నారు. కొంతమంది అయితే చనిపోయిన వారి సర్టిఫికేట్‌తో కూడా నడుపుతున్న వారు వున్నారు. ఈ పేర్లు కావాలంటే జిల్లాల వారీగా తెప్పించుకొని, దానిని సరిచేయాలని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం ఏమిటంటే, 55 డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ పోస్టులు మంజూరు అయ్యి వున్నాయి. వాటిలో ఆరు మాత్రమే ఖాళీలు వున్నాయని అన్నారు. ఈ అలాటెడ్ పోస్టులలో మహిళా డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్‌కు ఎంత శాతం ఇచ్చారు? బ్యాలెన్స్ వున్న ఈ ఆరు ఖాళీలలో మహిళా డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్‌ను పోస్ట్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి రామకృష్ణా రెడ్డి గారు బినామీ పేర్లతో నడుపుతున్నారనేటటువంటి మాట చెప్పారు. డా. కుతూహలమ్మ గారు బినామీ పేర్లతో నడుపుతున్న మాట నిజమే అని అన్నారు. చట్ట ప్రకారంగా ఒక మనిషి క్వాలిఫైడ్ పర్సన్ అంటే మమూలుగా ఫార్మాసిస్ట్‌గా వున్న వ్యక్తి. అతనికి లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఒక డాక్టర్ గారు నర్సింగ్ హోం పెట్టుకొని, ఆయన ఎవరినైనా క్వాలిఫైడ్ పర్సన్‌ను తీసుకువచ్చి ఎంగేజ్ చేసుకొని ఆయన పేరుతో మెడికల్ షాపు నడుపుతూ వుంటే దానిని కూడా జనరల్‌గా బినామీ అని అనవచ్చు గాని మనం చట్ట ప్రకారంగా అలా డిఫైన్ చేసేదానికి వీలులేదు. మామూలుగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా వున్నటువంటి వారు పీరియాడికల్‌గా చెక్ చేస్తూ వుంటారు. చనిపోయిన వారి పేర్లతో కూడా నడుస్తున్నాయని కుతూహలమ్మ గారు ఒక మాట చెప్పారు. ఏ జిల్లాలోనైనా ఆవిధంగా వున్నాయా అని నేను ఒకసారి వెరిఫై చేయిస్తాను. దానిని తప్పనిసరిగా తీవ్రమైన నేరంగా పరిగణించి, శిక్ష తీసుకోవలసిందే. వారి దగ్గర ఏమైనా అటువంటి సమాచారం వుంటే, ఎవరైనా చనిపోయిన వ్యక్తి పేరుతో షాపు నడుపుతూ వుంటే ఇప్పించండి. వారి దగ్గర వున్న సమాచారాన్ని అందుకొని నేను ఇమ్మీడియట్‌గా రెండు రోజుల లోపల, నలభై ఎనిమిది గంటల లోపలనే ఆ షాపు దగ్గరకు వెళ్లి, తనిఖీ చేసి చర్య తీసుకుంటామని కూడా సభకు హామీ ఇస్తున్నాను. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం లేదు అని నేను చెప్పను. ఆ విధంగా చేయడం నేరం. అక్కడక్కడా జరుగుతున్న మాట వాస్తవం. నేను లేదని చెప్పడం లేదు. డిపార్టుమెంట్‌కి సంబంధించినంత

వరకూ ఇంకా స్ట్రీమ్‌లైన్ చేసి ఈ స్పూరియస్ డ్రగ్స్ రావడం కాని, హాస్పిటల్స్‌లో నాట్ ఫర్ సేల్ అని వున్న డ్రగ్స్‌ను మనకు తెలియకుండా అక్కడక్కడా అమ్మకాలు జరుగుతున్నాయి. ఇదంతా లేదని నేను చెప్పడం లేదు. అంతా పునీతంగా వుంది, పవిత్రంగా వుందని చెప్పలేను కాని వున్నటువంటి పరిస్థితులలో ఇంకా ఎఫెక్టివ్‌గా చర్యలు తీసుకోవాలని అన్న సభ్యుల అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. డిపార్టుమెంట్‌కి అలాంటి సూచనలు చేస్తాను. 2004-05లో రాష్ట్రంలో 37,674 షాపులు వున్నాయి. వీటిలో 23,123 ఇన్‌స్పెక్షన్స్ జరిగాయి. Number of violations detected - 3,543, Show-cause notices issued - 2.783, Number of suspension orders -2,397, Number of Cancellation Orders issued 693, Number of joint raids/surprise raids - 276, Number of complaints filed - 258 ఇది చాలని నేను చెప్పడం లేదు. ఇంకా ఎఫెక్టివ్ డ్రైవ్ పెట్టవలసిన అవసరం వుంది. మందులు ప్రాణ రక్షణకు ఉపయోగపడాలే తప్ప, ప్రాణాలు తీసే రకంగా వుండకూడదనే మాట అందరూ కూడా అంగీకరిస్తున్నారు. వారి సూచనలను కూడా మనసులో పెట్టుకొని మరొక్కసారి డిపార్టుమెంట్‌ని ఎఫెక్టివ్‌గా ఆలోచించమని కోరతాను.

MR. SPEAKER: I do not think that you will be requiring any thing more.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, బినామీ పేర్లతో మందుల షాపులు నడుస్తున్నాయనేది వాస్తవం, యధార్థం, అందరికీ తెలిసిన నగ్నసత్యం. గతంలో దీనికి సంబంధించిన నిబంధనలను అనుసరించి మందుల దుకాణాల లైసెన్స్‌లు ఇప్పుడు ఇంకా ఇస్తున్నారు. బి ఫార్మసీ, డి ఫార్మసీ చదువుకున్న పట్టభద్రులకు ఈ దుకాణాలను కేటాయిస్తున్నారు. అయితే దీనికి సంబంధించి బినామీ పేర్ల మీద వారి సంఖ్య ఎంత వుంది?దానికి సరిపడకుండా మందుల దుకాణాల సంఖ్య పెరిగిపోతుంది. అందువలన బినామీ పేర్ల మీద నడుస్తున్న మాట వాస్తవం. అయితే దీనికి కూడా కొంచెము లోతుగా నిబంధనలను అధ్యయనం చేయాలి వాస్తవికంగా మందుల దుకాణాలకు మామూలు పేదవాడు వెళ్లినప్పుడు ప్రిస్క్రిప్షన్ లేకుండా కూడా మందులు ఇస్తున్న మాట వాస్తవం. సరైన మందులు ఇచ్చే దానికి, పరిశీలన చేయడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటే మంచిది. మన రాష్ట్రంలో 55 డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇవి ఇప్పటివి కావు, ఎప్పుడో 40,50 సంవత్సరాల క్రితం నాటివి. ఇప్పుడు మందుల దుకాణాలు బాగా పెరిగిపోయాయి. జనాభా పెరుగుతున్న కొద్దీ మందుల దుకాణాలు పెరిగిపోయాయి. ఈ పెరిగిపోతున్నటువంటి మందుల దుకాణాల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ పోస్టులను పెంచి తద్వారా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడానికి ఈ ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? దానికి సంబంధించి సరైన సమాధానం రావాలని తమ ద్వారా నేను అడుగుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker sir, through you I would like to put forth two questions to the Hon'ble Minister.

The Hon'ble Minister while answering gave the details about the cases and the action taken etc. I would like to know whether there was any case of benami found or not. Secondly, the Hon'ble Minister also gave the number of shops, which are running and the number of shops, which have increased. Was this staff adequate enough to cater to the demand and look into all these irregularities? Thirdly, we have very strict enactments, rules and regulations, which stipulates that medicines should not be sold without production of Doctor's prescription. But sir, in reality we found that people sitting in the shops give medicines without any medical prescription. Lastly, I want to bring it to the notice of the Hon'ble Minister that there are hundreds and thousands of shops are running on benami names and strict action has to be taken in this matter. I just want answers for these four questions.

శ్రీ యం.ఏ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, మంత్రిగారు దీనిని ఒవరాల్ చేయవలసిన అవసరమున్నది. మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము అని అంటున్నారు. ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినా కూడా, మరలా డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ చేయవలసిందే కదా? డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్‌కి తెలియకుండా ఈ వ్యవహారం నడుస్తుందని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే రాష్ట్రంలో 37,000 కు పైగా షాపులు వున్నాయని చెప్పారు. ఇందులో 60,70 శాతం కంటే ఎక్కువ షాపులు బినామీ పేర్లతో నడుస్తున్నాయని నేను చెబుతున్నాను. డి. ఫార్మసీ, బి. ఫార్మసీ చదివినా వారు ఎవరైనా వుంటే, వారి సర్టిఫికేట్ తీసుకొని నెలవారీగా వారికి వేతనాలు ఇస్తూ వుంటారు. మనం ఇన్‌స్పెక్ట్ చేసినప్పుడు చాలా తేలికగా దొరికిపోతారు. ఆ షాపులో ఎవరు వుంటారు సార్? పేర్లు వుండే వారు వుండరు. షాపులో ఎవరెవరు వుంటారో ఇది అందరికీ తెలిసిందే అధ్యక్షా.

ఉ.9.10

కాబట్టి స్పెషల్‌గా ఏమైనా డ్రైవ్ ఇస్తారా? లేదా? ఇది ఒకటి సార్. ఇక రెండోది – ఇది కేవలం మందులు అమ్మే దుకాణాల వరకే కాదు, ఈ మందుల కంపెనీలు కూడా బినామీ పేర్ల మీద నడుస్తున్నాయి. ఎలాంటి స్టాండర్డ్స్ లేనటువంటి కంపెనీలు నడుస్తున్నాయి. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. సార్, రోగులు పల్లెటూరు నుంచి డాక్టర్ వద్దకు పోతారు, అప్పుడు డాక్టర్ మందులు వ్రాస్తే మందుల షాపులలో ఆ మందులు ఇవ్వరు, వేరేవి ఇస్తారు . ఎందుకంటే కమిషన్లు, పర్సంటేజీలు కంపెనీల వాళ్లు చాలా ఎక్కువ మొత్తంలో ఇస్తారు కాబట్టి . ఈ డ్రగ్ ఇండస్ట్రీ అన్నది లాభాల పంట పండిస్తోంది. ప్రజలకు మాత్రం చాలా అనారోగ్యాన్ని తెచ్చిపెడుతోంది.. దీన్ని కంట్రోల్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

అధ్యక్షా, మరొక విషయమేమంటే ఇక్కడ ట్యాక్స్ ఎవేషన్ జరుగుతోంది. శాంపిల్స్ అమ్ముకుంటున్నారు, కేవలం డ్రగ్ ఇన్‌స్పెక్టర్స్ మాత్రమే గాకుండా విజిలెన్స్ వాళ్లు కూడా రెయిడ్ చేసి కొన్ని కేసులు రిజిస్టర్ చేసిన మాట వాస్తవమేనా? అటువంటపుడు ఆ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఎందుకంటే అతను ఫెయిల్ అయితేనే కదా విజిలెన్స్ వాళ్లు రంగంలోకి వచ్చేది. మరి ఆ రకంగా విజిలెన్స్ రంగంలోకి వచ్చినపుడు ఆ పర్టిక్యులర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మీద చర్యలు తీసుకుంటే మిగతా వాళ్లకు భయం ఉంటుంది. ఆ రకంగా మొత్తాన్ని overhaul చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెబితే బాగుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈరోజు 37వేల షాపులున్నాయని మంత్రిగారు చెప్పారు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులు మాత్రం 55 వున్నాయి. అంటే యావరేజ్‌గా 700 పై చిలుకు మందుల షాపులకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వున్నాడు. ఇది పాజిబిలిటీ కాదు కాబట్టి శాస్త్రీయంగా వుండాలి. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో పోల్చి చూస్తే, మన దగ్గర రేషియో ఎక్కువగా వుంది, ఒక్కొక్క డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఎక్కువ షాపులున్నాయి. కాబట్టి ఈ విషయాన్ని ఆలోచించి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచవలసిన అవసరం వుంది. ఈరోజు పెద్ద ఎత్తున నాసిరకమైన మందులను అమ్మడం జరుగుతోంది మెడికల్ షాపులలో . అది ఒక పెద్ద కుంభకోణం . అది అందరికీ తెలుసు . ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుని ఈ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల చేత ఇన్‌స్పెక్షన్‌ను పటిష్టంగా చేయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మాట్లాడిన సభ్యులందరూ కూడా ప్రశ్నా రూపకంలో అడుగుతూ, ఇప్పుడున్న స్టాఫింగ్ పేట్రన్ చాలదు, కేవలం 55 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేయలేకపోతున్నా

రని చెప్పిన మాట నూటికి నూరు శాతం కరెక్ట్ . దాన్ని దృష్టిలో పెట్టుకుని కాంట్రాక్ట్ బేసిస్ మీద మరొక 50 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను ఎపాయింట్ చేయాలని ప్రభుత్వం ఒక పాలసీగా నిర్ణయం తీసుకుంది. వీటిని స్ట్రిక్ట్‌గా , ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . దీంట్లో రిజర్వేషన్, రోస్టర్ సిస్టం వుందా అని గౌరవ సభ్యులు అడిగారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎపిపిఎస్‌సి లో వుంది, రోస్టర్ ప్రకారమే రిక్రూట్‌మెంటు జరుగుతుందనే మాట మనవి చేస్తున్నాను. అధ్యక్షా, Staff is not adequate అనే మాట మీద చర్చ అక్కర్లేదు. నేను కూడా అంగీకరిస్తున్నాను. ఆ ఉద్దేశ్యంతోటే ఆరు పోస్టులను ఫిలప్ చేయమని సర్వీస్ కమిషన్‌కు వ్రాశాం . మరొక 50 పోస్టులను కాంట్రాక్ట్ బేసిస్ మీద ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . గవర్నమెంటు హాస్పిటల్స్ లో గాని, నిమ్స్‌లో గాని, డిఎంఇ కంట్రోల్ వుండే హాస్పిటల్స్‌లో వుండే మెడికల్ షాప్స్ మీద ఇటీవల వేరే సందర్భంలో ప్రశ్న వస్తే, ప్రశ్న ఇక్కడ ఉదయించి నేను జవాబు చెప్పిన మరుసటి రోజే డిపార్టుమెంటు వాళ్లను కూర్చోబెట్టుకుని , చాలా లోతుగా పరిశీలించడం జరిగింది. హాస్పిటల్ ప్రక్కన వుండే మెడికల్ షాపుకు రోగి ఆతృతతో వస్తాడు, ఆ షాపు వాళ్లేమో అబ్‌నార్మల్‌గా ఛార్జ్ చేస్తున్నారు, ఏవో డ్రగ్స్ మార్చి ఇస్తున్నారనే కంప్లెయింట్ వుంటే వాటిని ఎలా స్ట్రీమ్‌లైన్ చేయాలనే విషయంపై ఒక ప్రత్యేకమైన మీటింగు పెట్టుకుని, ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు దాన్ని కూడా స్ట్రీమ్‌లైన్ చేయడానికి అంటే గవర్నమెంటు హాస్పిటల్స్, క్వాసీ గవర్నమెంటు హాస్పిటల్స్‌లో కూడా మెడిసిన్స్ అమ్మకాన్ని కొంచెం సవ్యంగా నడపడానికి కావలసిన ప్రయత్నాలు చేస్తున్నాం . విజిలెన్స్ వాళ్లు నరసరావు పేటలో కొన్ని శాంపిల్స్ తీసుకున్నారు, ఫర్‌దర్ ఎగ్జామినేషన్ కోసం వీటన్నింటినీ కలకత్తా లోని సెంట్రల్ డ్రగ్ లేబరేటరీకి పంపించడం జరిగింది.

## అరకులోయలో అడవుల నిర్మూలన

ప్రశ్న నెం .164( 2783)

సర్వశ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ(సోంపేట), సిహెచ్. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం), సిహెచ్. వెంకటరావు(పాయకరావుపేట) – గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చెట్లను నరికి, గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తున్నందున విశాఖపట్నం జిల్లాలోని అరకు వ్యాలీ అటవీ ప్రాంతం తరిగిపోతున్న విషయం వాస్తవమేనా

ఆ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి ( శ్రీ ఎస్. విజయరామరాజు )ః**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు ః అధ్యక్షా, మంత్రిగారు తన సమాధానంలో 'అ' ప్రశ్నకు లేదండీ అని 'ఆ' ప్రశ్నకు ఉత్పన్నం కాదన్నారు. ఇది వాస్తవం కాదు. అరకు వ్యాలీలో పోడు వ్యవసాయం చేస్తున్నపుడు పత్రికల వాళ్లు ఫోటోలు తీశారు, అవి పత్రికలలో రావడం జరిగింది. అంతేగాకుండా అరకు నుంచి పాడేరు మీదుగా పోతున్నపుడు పోడు వ్యవసాయం చేయడం కనిపిస్తుంటుంది. ఈ విషయంలో మంత్రిగారిదో, లేక ప్రభుత్వానిదో తప్పని నేను అనడం లేదు. దీనికి కారణమేమంటే, అక్కడ సామంతులు అనే ఒక సంచార జాతుల వారున్నారు. వారు ప్రతి సంవత్సరం ఒక ఏరియాకు వెళ్లి కొన్ని ఎకరాలలో చెట్లు కొట్టేసి పోడు వ్యవసాయం చేస్తుంటారు. దాన్ని అరికట్టడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. గతంలో ఇటువంటి ప్రాంతాలలో ఆ గ్రామస్తులను వన సంరక్షణ సమితులలో సభ్యులుగా చేర్చి ఈ పోడు జరిగే ప్రాంతాలలో చెట్లు నాటే కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టింది. అటువంటి కార్యక్రమం ఏదైనా ఈ ప్రభుత్వం చేపడుతుందా? విశాఖపట్నం జిల్లాలో పోడు వ్యవసాయం చేసే ప్రాంతం ఎంత గుర్తించారు? దాంట్లో వన సంరక్షణ సమితుల ద్వారా ఎన్ని చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారో తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కొంతమంది వ్యక్తులు అక్రమంగా చెట్లు నరికే కార్యక్రమం చేపట్టారు . ఈ సంవత్సరం 2004-05లో అలాంటి ఎంతమంది మీద మీరు కేసులు బుక్ చేశారు? వారి ద్వారా ఇంతవరకు ఎంత **ఫీజు** (అపరాధ రుసుము) వసూలు చేశారో మంత్రిగారు క్లియర్‌గా చెప్పవలసిన అవసరం వుంది. వన సంరక్షణ సమితుల ద్వారా చెట్లు నాటే కార్యక్రమానికి గత ప్రభుత్వంలో వరల్డ్ బ్యాంక్ నుంచి డబ్బులు తీసుకరావడం జరిగింది. మీరు చెట్లు నాటే కార్యక్రమం కోసం వరల్డ్ బ్యాంకు నుంచి తెచ్చిన డబ్బులలో ఈ సంవత్సరం ఎంత డబ్బు కేటాయించారు, దాంట్లో ఎంతవరకు మీరు ఖర్చు చేశారో ఈ సభాముఖంగా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. మోహన్‌రావు (పాతపట్నం) ః అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, సీతంపేట మండలంలో సుమారు నాలుగు వందల ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ వుంది. ఆ నాలుగు వందల ఎకరాలలో 60 సంవత్సరాల క్రితం టేకు చెట్లు వేశారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పది, పదిహేను సంవత్సరాలకు వాటిని వేలం వేయడం, మళ్లీ అక్కడ చెట్లు నాటడం జరగాలి. కాని అలా జరగకుండా, కొత్తూరు మండలంలో గల చిరుసువాడ, కుంటుబద్రలో ఒక రెండు సామిల్లులతో అక్కడ వున్నటువంటి ఫారెస్ట్ డిపార్టుమెంటు వాళ్లు లాలూచి పడి ఆ కలపను దొంగతనంగా అమ్ముకోవడం జరిగింది. ఫారెస్ట్ డిపార్టుమెంటుకు చెందిన కొన్ని వందల కోట్ల విలువ చేసే కలప అది. అది దుర్వినియోగం జరుగుతోంది, దాని మీద ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని తమరి ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు అయ్యన్నపాత్రుడుగారు చెప్పిన దాంట్లో కొంతే వాస్తవం వుంది. ఈ చెట్లు నరికే కార్యక్రమం అన్నది గత 20 సంవత్సరాల క్రితం చేశారు. ఇప్పుడు దాదాపు 96 వన సంరక్షణ సమితుల ద్వారా, ఒక్కొక్క వన సంరక్షణ సమితికి 250 ఎకరాల చొప్పున దాన్ని పర్యవేక్షణ చేయడం జరుగుతోంది. దీనికి సంబంధించి ఒక ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త – భట్‌గారు ఒక అప్రిషియేషన్ లెటర్ ఇచ్చారు. ఎందుకంటే I want to bring it to the notice of this House. చాందీప్రసాద్ భట్ అనే ఒక ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త గత 20 సంవత్సరాల క్రితం గోదావరికి వరదలు వచ్చినపుడు అక్కడికి వచ్చారు. ఆ టైము లోనే ఈ చెట్లు నరికేశారు. ఆ తర్వాత మళ్లీ ఆయన ఫిబ్రవరి 17, 18 తేదీలలో వచ్చారు. మన దేశంలో ఆయన 8 నుంచి 11 వరకు పర్యటించారు. ఆయన ఒక లెటర్ వ్రాశారు . " But my recent visit to this area after eighteen years gives me a ray of hope and reassures me that the down-hill trend has been halted and we are on the path of

recovery today. One can notice the regenerating roots and the hills covered with young plantations. This has been possible with the cooperation of the tribals and forest dwellers. The Forest Department of Andhra Pradesh through its people-friendly policies have been doing excellent facilitation in the process of recovery. "
ఉ.9.20

కాబట్టి ఇప్పుడు లేదు. వారు అన్నారు ఇప్పటి వరకు ఎంత మంది మీద కేసు పెట్టారని. గత మూడు సంవత్సరాలలో అక్రమంగా చెట్ల నరికివేతకు సంబంధించి ఒకే ఒక కేసు 16 మందిపై పిఆర్‌ఓ నంబరు 117/2004-I , 2-7-2000గా నమోదు చేయబడింది. తరువాత గౌరవనీయులైన మోహన్‌రావుగారు అడిగారు. అది సీతంపేటకు సంబంధించినది కాబట్టి, దానికి వేరే ప్రశ్న వేస్తే నేను సమాధానం చెపుతాను.

శ్రీ కె. ధర్మశ్రీ (మాడుగుల) : అధ్యక్షా, ధన్యవాదాలు అవకాశం ఇచ్చినందుకు. విశాఖపట్టణం జిల్లాలోని అరకు వ్యాలీ, పాడేరు ఏజెన్సీ ప్రాంతం ఆంధ్రా ఊటీ అని పేరు ప్రతిష్టలు పొందింది. అరుకు వ్యాలీ నుండి జి. మాడుగుల, పాడేరు వరకు చూస్తే మాత్రము పోడు వ్యవసాయం విపరీతంగా జరుగుతున్నది. అక్కడ ఉన్న అడవులన్నీ నరికివేసి వ్యవసాయం చేస్తున్నారు. అక్కడి నుండి మరో ప్రాంతానికి వెళ్లిపోయి, అక్కడి చెట్లను నరికివేసి, అక్కడ మళ్లీ వ్యవసాయం చేస్తుంటారు. దీని మీద మంత్రివర్యులు దృష్టి పెడితే బాగుంటుంది. ఈ విధంగా చెట్లు నరుక్కొంటూ పోతే, మొత్తం అడవులన్నీ నిర్మూలన అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి గిరిజనులకు ఒక అవగాహన కల్పించేందుకు సెమినార్ నిర్వహించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఐటిడిఎ ద్వారా ఎన్నో నిధులు కేటాయించి ఖర్చు పెడుతున్నది. కాబట్టి గిరిజనులు ఎక్కడయితే నివసిస్తున్నారో అక్కడ వ్యవసాయ యోగ్యమైన భూములు కేటాయిస్తే తప్ప అడవుల నరికివేతను అరికట్టలేము. లేదంటే గిరిజనులు విపరీతంగా వలసలు పోయి, వ్యవసాయం చేసుకుంటూ పోతే, అడవులు మొత్తం నిర్మూలన అయ్యే ప్రమాదం ఉంది. దానికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి) : తమరి ద్వారా మంత్రిగారిని స్ట్రేయిట్‌గా అడుగుతున్నాను. విశాఖ ఏజెన్సీలో ఆదిమ గిరిజనులు తినడానికి తిండి లేక టేకు చెట్లను నరికిన మాట వాస్తవమే. దానిని మంత్రిగారు స్వయంగా పరిశీలించి, ఎవరయితే ఈ చెట్లను నరికారో, వారికి ప్రత్యామ్నాయ భూమి ఇస్తామని, వారికి అవసరమయితే చెక్‌డామ్‌లను కూడా నిర్మించి ఇస్తామని చెప్పిన మాట వాస్తవమా కాదా? కాబట్టి ఇప్పటి వరకు ఎంత మందికి మీరు పునరావాసం కల్పించారు? 1980కి ముందు ఎవరయితే పోడు వ్యవసాయం చేసుకుంటూ ఉండేవారో, వారికి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఎంత మందికి ఇప్పటి వరకు పట్టాలు ఇచ్చారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా.సిహెచ్.వంశీకృష్ణ (అచ్చంపేట): అధ్యక్షా, నల్లమల ఫారెస్టు అనేది ఎంతో ప్రాముఖ్యం ఉన్న ఫారెస్టు. ఈ మధ్య కాలంలో ...

మిస్టర్ స్పీకర్ : ఇది అరకుకు సంబంధించిన ప్రశ్న. వేరే ఏరియా గురించి అడిగితే మీకు సమాధానం రాదు.

డా.సిహెచ్. వంశీ కృష్ణ: నల్లమల ఫారెస్టు గురించి.........

MR. SPEAKER: I am sorry, you can take the opportunity at some other time.

శ్రీ ఎస్. విజయరామరాజు : రిజర్వు ఫారెస్టులో పోడు జరగడం లేదు. కాని కొన్ని రెవిన్యూ కొండ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం జరుగుతున్న మాట వాస్తవమే. దానికి ఫారెస్టు డిపార్టుమెంట్ జవాబుదారీ కాదు. అలాగే వారు చెప్పారు మేము రిజర్వు ఫారెస్టులో పోడు వ్యవసాయం చేసుకోవడానికి అనుమతి ఇచ్చామని. రిజర్వు ఫారెస్టులో పోడు వ్యవసాయం చేసుకోవడానికి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదు. రెవిన్యూ డిపార్టుమెంట్‌కు సంబంధించిన ల్యాండ్స్‌ల్లో ఏమైనా ఇవ్వడానికి అయితే, రెవిన్యూ శాఖను సంప్రదిస్తే బాగుంటుంది.

డా.కె.రవిబాబు (ఎస్.కోట) : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఒకవైపు అడవుల్ని అభివృద్ధి చేస్తూ గిరిజనుల యొక్క జీవన సరళికి ఏ మాత్రం భంగం కలగకుండా వారు మంచి జీవితాన్ని కొనసాగించాలనే సదుద్దేశ్యంతో 2002 సం.లో వరల్డు బ్యాంక్ రూ. 654 కోట్లు ఈ రాష్ట్రానికి కేటాయించింది. ఇందులో రూ. 125 కోట్లను ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అడవుల్లో జీవితాన్ని కొనసాగిస్తున్నటువంటి గిరిజనులకు సంబంధించి జీవితాలను బాగు చేయాలనే ఉద్దేశ్యంతో 2002 సం.లో వరల్డ్ బ్యాంక్ నిధులు కేటాయించింది. అయితే ఇప్పటి వరకు కేవలం 8 కోట్ల రూ.లనే ఖర్చు పెట్టడం అయింది. ఇది మనం జాగ్రత్తగా గమనించవలసిన అంశం. ఈ రూ.125 కోట్లల్లో కేవలం 7 శాతం మాత్రమే ఖర్చు పెట్టిన దాఖలాలు ఇప్పటి దాకా మనకు ఉన్నాయి. పోడు వ్యవసాయం అనేది ఈవేళ రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో చాలా ఎక్కువుగా జరుగుతున్న విషయాన్ని ఇక్కడ మనం గమనించాలి. కొండల్లో, లోయల్లో, బాగా ఎత్తైన ప్రాంతాల్లో కేవలం వ్యవసాయమే ఆధారంగా చేసుకుని బ్రతుకు కొనసాగిస్తున్న ప్రజానీకానికి పోడు తప్ప మరొక మార్గం లేదు అనే విషయాన్ని ఇక్కడ మనం గుర్తించాలి. ఈ పోడు వ్యవసాయాన్ని అరికట్టాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంక్ రూ. 654 కోట్లు కేటాయిస్తే, ఈ మూడు, నాలుగు సంవత్సరాలలో 8 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు పెట్టే దుస్థితి ఎందుకు వచ్చిందో తెలియచేయవలసిన బాధ్యత ఈ సభ మీద ఉంది. అధ్యక్షా, ఇక్కడ నేను స్పష్టంగా చెపుతున్నాను--పోడు వ్యవసాయాన్ని అరికట్టవలసిన బాధ్యత మన అందరి మీద ఉంది. అయితే ఎవరయితే జీవనాధారం కోసం పోడు వ్యవసాయం చేస్తున్నారో, వారికి పునరావాసం కల్పించి, ఖచ్చితంగా వారికి సరైనటువంటి జీవన విధానాన్ని చూపించే దాని కోసం వరల్డ్ బ్యాంక్ ప్రత్యేకంగా నిధులు కేటాయించినా, ఆ డబ్బుని ఖర్చు పెట్టకుండా, దానిని దుర్వినియోగం చేస్తున్న పరిస్థితిని సభ ముందుకు తీసుకుని వస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న గిరిజనుల అభివృద్ధికి, అడవుల అభివృద్ధికి సంబంధించిన నిధులను ఫారెస్టు డిపార్టుమెంట్ అధికారులు ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో తెలియచేస్తున్నాను. 2004, డిసెంబరు 17వ తేదీన వరల్డ్ బ్యాంక్ టీమ్ వస్తున్నదని చెప్పి వైస్రాయ్ హోటల్‌లో ఓ బ్రహ్మాండమైన పార్టీ ఇవ్వడం జరిగింది. అయితే ఆ పార్టీకి వరల్డ్ బ్యాంక్ టీమ్ రాలేదు, ఏ అధికారి రాలేదు. కాని ఆ పార్టీ కొరకు 65 వేల రూ.లు ఖర్చు పెట్టడం అయింది. దీనిని మినిస్టర్‌గారు జాగ్రత్తగా గమనించాలి...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

గిరిజనులకు సంబంధించిన 65 వేల రూ.లు ఖర్చు పెడితే, ఆ డబ్బును ఎందుకు ఖర్చు పెట్టారో ఎంక్వయిరీ చేయించవలసిన బాధ్యత ఈ రోజు ఈ సభ మీద ఉంది. అప్పటి ప్రిన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ దాస్ బర్త్ డే సందర్భంగా వైశ్రాయ్ హోటల్‌లో పార్టీ నిర్వహించి, గిరిజనులకు సంబంధించిన 65 వేల రూ.లను ఖర్చు

పెట్టారంటే ఏ విధంగా ఫారెస్టు డిపార్టుమెంట్ గిరిజనుల నిధులను దుర్వినియోగం చేస్తున్నదో ఈ సభ తేల్చి చెప్పవలసిన అవసరం ఉంది.........

MR. SPEAKER: It is not a debate. You have made your point clear.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు : మంత్రిగారు పోడు వ్యవసాయం జరగడం లేదని చెపుతున్నారు. అది వాస్తవం కాదు. చింతపల్లి ఎంఎల్ఏ, పాడేరు ఎంఎల్ఏ వాస్తవాలు చెప్పుతుంటే, మంత్రిగారు జరగడం లేదని చెపుతున్నారేమిటి? వాస్తవాల్ని మంత్రిగారు కూడా చూశారు. ఈ మధ్య చింతపల్లికి వచ్చి చూశారు. చూసిన తరువాత కూడా దానిని రెక్టిఫై చేయడానికి ఆలోచన చేయకుండా జరగడం లేదని చెప్పడం భావ్యం కాదు. గత మూడు సంవత్సరాల నుండి చెట్లు నరికిన వారి మీద ఎన్ని కేసులు పెట్టారు అని అడిగితే ఒకే ఒక కేసు పెట్టామని చెపుతున్నారు. నేను అడుగుతున్నది ఏమిటంటే, ఈ సంవత్సరం వరల్డ్ బ్యాంక్ ఇచ్చిన నిధుల్లో ఎంత కేటాయించారు చెట్లు పెంపకానికి? అందులో ఎంత ఖర్చు పెట్టారు ఈ సంవత్సరం?

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, ప్రపంచ బ్యాంక్ రూ. 650 కోట్లు ఇచ్చిన మాట వాస్తవము. మార్చి 14వ తారీఖున వారు వచ్చి, మనం ఖర్చు పెట్టిన దానిని చూసి satisfaction వ్యక్తపరిచారు. ఈ 650 కోట్ల రూ.లో ఇప్పటి వరకు రూ. 240 కోట్లు ఖర్చు పెట్టబడింది. మిగిలిన దానిని కూడా సాధ్యమైనంత త్వరలో ఖర్చు పెట్టేలా మేము చూస్తాము. తరువాత గౌరవ సభ్యులు అయ్యన్నపాత్రుడుగారు మాట్లాడుతూ పోడు జరుగుతున్నదన్నారు. There are two sorts of lands. రెవిన్యూ ల్యాండ్‌లో కూడా పోడు ఉంది. దాదాపు 150, 200 సంవత్సరాల కిందట నుండి అటు రెవిన్యూ భూమిలోనూ, ఇటు ఫారెస్టు భూమిలోనూ ఉంది. అయితే రిజర్వు ఫారెస్టులో 20 సంవత్సరాల కిందట మాత్రం చెట్లను నరికిన మాట వాస్తవమే. కాని ఇప్పుడు లేదు. ఎందుకంటే, N.R.S.A. అనే కేంద్ర సంస్థ వారు ఇచ్చిన data ద్వారా ఈ విషయం మనకు స్పష్టమవుతున్నది.
ఉ.9.30

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు : సార్, మంత్రిగారు రెవిన్యూ భూముల్లోనూ, ఫారెస్టు భూముల్లోనూ పోడు జరుగుతున్నదన్నారు. నేను దానిని కాదనడం లేదు. వారితో ఏకీభవిస్తున్నాను. అయితే జరుగుతున్న దానిని రెక్టిఫై చేసుకోవాలి కదా! గ్రామస్థులను వన సంరక్షణ సమితుల్లో సభ్యులుగా చేర్చే కార్యక్రమాన్ని చేపట్టమని రిక్వెస్టు చేస్తున్నాను. రెండవది, గత రెండు సంవత్సరాలు కలిపి రూ. 250 కోట్ల రూ.లు వరల్డ్ బ్యాంక్ నిధులు ఖర్చు పెట్టామంటున్నారు. నేను అడిగేది ఈ సంవత్సరం అంటే 2004-05 లో ఎంత కేటాయించారు, అందులో ఎంత ఖర్చు పెట్టారో స్పష్టంగా చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : ఈ సంవత్సరం 120 కోట్ల రూ.లు ఖర్చు పెట్టాము.

MR. SPEAKER: Question No. 165 (2241) is postponted at the request of the Member.

శ్రీ వై. రామకృష్ణుడు : సార్, ఎం.ఎల్.ఏ.లకు సంబంధించిన ప్రశ్న. దానిని పోస్ట్‌పోన్ చేస్తే ఎట్లా?

MR. SPEAKER: The question has been postponed at the request.

శ్రీ వై. రామకృష్ణుడు : ఎప్పుడొస్తుంది అధ్యక్షా ?

MR. SPEAKER: It has been postponed at the request of the Member. You are well aware how the postponed question will be taken up.

శ్రీ వై. రామకృష్ణుడు :రీ--పోస్ట్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : రీ-పోస్టింగ్ గురించి మనం మొన్ననే ఒక నిర్ణయం తీసుకున్నాము. ఆ నిర్ణయం ప్రకారం రీపోస్ట్ అవుతుంది.

## పి.హెచ్.సి.లలో ఖాళీగా ఉన్న వైద్యుల పదవుల

ప్రశ్న నెం. 166 (2063)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ), శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి (పుంగనూరు) - గౌ.ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పదవుల సంఖ్య ఎంత?

(ఆ) ఎప్పటిలోగా ఆ పదవులను భర్తీ చేస్తారు?

(ఇ)ఆ పదవులలో చేరనట్టి వ్యక్తులపై తీసుకుంటున్న చర్య ఏమిటి?

**ఆర్థిక వ్యవహారాల శాఖ మంత్రి (ముఖ్యమంత్రి తరపున)(శ్రీ కె. రోశయ్య):**

(అ)రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 584 డాక్టర్ల పదవులు ఖాళీగా ఉన్నాయి.

(ఆ)అతి త్వరలో ఈ ఖాళీలను భర్తీ చేయడమవుతుంది.

(ఇ) ఎంపికైన డాక్టర్లకు నియామకపు ఉత్తర్వులను పంపినపుడు వారు డ్యూటీలో చేరనట్లయితే, ఆ నియామకం యాదృచ్ఛికంగా రద్దవుతుంది. అట్టి ఖాళీలను అన్ని నియమాలను పాటిస్తూ, ఆ జాబితాలోని అర్హులైన మిగిలిన అభ్యర్థులతో భర్తీ చేయడమవుతుంది.

MR. SPEAKER: Now 09.30. Hereafter only single supplementary.

(ఎక్కువ మందికి అవకాశం ఇవ్వాలని సభ్యులు కొంత మంది అడిగారు)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, రాష్ట్రంలోని 1474 పి.హెచ్.సి.ల్లో దగ్గర దగ్గర 900 డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్య విధాన పరిషత్‌లో 800, గవర్నమెంట్ టీచింగ్ హాస్పిటల్లో 700, మొత్తం దగ్గర దగ్గర 2400 డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 32 వేల మంది వైద్యులున్నప్పటికీ, డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రాకపోవడానికి కారణం ఏమిటో ఒకసారి ఈ సభ ఆలోచించవలసిన అవసరం ఉంది. జీతాలు తక్కువగా ఉన్నాయని చేరడం లేదా? గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పేద పిల్లలు అనారోగ్యంతో చాలా బాధపడుతున్నారు. కాబట్టి దయచేసి మంత్రిగారు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు అట్రాక్టివ్ సాలరీస్ ఇచ్చే ఆలోచన ఏమైనా చేస్తున్నారా? అదే విధంగా ఎం.బి.బి.ఎస్.

చేసిన తరువాత తప్పనిసరిగా రెండు సంవత్సరాలపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పి.హెచ్.సి.ల్లో పనిచేసే విధంగా లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడి ఒక చట్టాన్ని తీసుకుని వచ్చే ఆలోచన ఏమైనా చేస్తారా? అదే విధంగా పి.జి. చేయదలచుకున్న డాక్టర్లు కూడా తమ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తరువాత తప్పనిసరిగా రెండు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విధంగా స్పష్టంగా ఒక చట్టం తెచ్చే ఆలోచన ఏమైనా చేస్తున్నారా? ఎందుకంటే గతంలో రోశయ్యగారు ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు, చాలా అనుభవం ఉంది. కాబట్టి లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడి, అదే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒక చట్టాన్ని తీసుకొని రావలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ సభలో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారితో కలుపుకుని 20 మంది వరకు డాక్టర్లు ఉన్నారు. వారిని కూడా సమావేశపరిచి, సమస్యకు పరిష్కార మార్గాన్ని కనుక్కోవాలి. ఎందుకంటే, ఈనాడు వైద్య రంగం అనారోగ్యానికి గురయింది. ప్రభుత్వం వచ్చి పది నెలలు అయినా ఇంతవరకు ఆ శాఖకు మంత్రి లేడు. ఇటీవల స్వయంగా ముఖ్యమంత్రిగారే హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఉస్మానియా హాస్పిటల్ పరిస్థితి చూసి వచ్చారు. హైదరాబాదులోనే ఆ విధంగా ఉంటే, ఇక గ్రామీణ ప్రాంతాల్లోని పిహెచ్‌సిల పరిస్థితిని మనం ఊహించుకోవచ్చు. మా కృష్ణా జిల్లాలోనే 151 పోస్టుల్లో 36 పోస్టుల్లో డాక్టర్లు లేరు. 15 మంది డాక్టర్లు పి.జి.ల కొరకు వెళ్లిపోయారు. ఉన్న 151 మందిలో 51 మంది డాక్టర్లు లేరు. కాని మంత్రిగారు 584 డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెపుతున్నారు. ఈ పదవుల భర్తీ కొరకు మీరు నోటిఫికేషన్ జారీ చేశారా? దాంట్లో ఎన్ని పోస్టులకు మీరు దరఖాస్తులు పిలిచారు?

MR. SPEAKER: Lot of Members want to seek supplementaries, but it had passed 09.30. ఈ రోజు ఎజెండా చూస్తే, అందులో కూడా even 304 is listed. కాబట్టి, it can be taken up today. Now, I will allow only single supplementary.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన ఉమామహేశ్వరరావుగారు చెప్పినటువంటి స్పిరిట్‌తో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఎంత ప్రయత్నం చేసినా డాక్టర్లు గ్రామీణ ప్రాంతాల్లో చేరకుండా, ఒకవేళ చేరినా, నాలుగు రోజులుండి, లీవ్ పెట్టేదానికి ప్రయత్నించడం, లేకపోతే, ప్రక్కనే ఉన్న టౌన్‌లో ఉండి వెళ్లి వస్తూ ఉండటం ఇవన్నీ ఈ ఒక్కరోజులో వచ్చిన డెవలప్‌మెంట్స్ కావు. చాలా కాలంగా అంటే 1993-94లో కూడా పిహెచ్‌సిల్లో డాక్టర్లు ఉండే దానికి కావలసిన ఆలోచన చాలా గట్టిగా చేశాము , కాని succeed కాలేకపోయాము. దరిమిలా, తొమ్మిది పదేళ్లు వారు కూడా ప్రయత్నం చేసి ఉంటారు, బహుశా నేను వారి ప్రయత్నం విఫలం అయిందనే మాట చెప్పను కాని, పరిస్థితుల అలా ఉన్న మాట వాస్తవం. అందుకనే అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత తీసుకున్న నిర్ణయం ఏమిటంటే, ఒక వేయి సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను భర్తీ చేయాలని. ఈ వేయి కూడా సెలక్టెడ్ బేసిస్‌లో అంటే జనరల్‌గా సెలక్టు చేసి నువ్వు ఆ ఊరికి పోయి పనిచేసుకో అంటే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో మనందరికీ తెలుసు, కాబట్టి ఆ విధంగా కాకుండా ఏరియా వైజ్‌గా రిక్రూట్ చేసి, ఇదిగో ఫలానా చోట పనిచేసేందుకు నిన్ను రిక్రూట్ చేసుకున్నాము, నువ్వు అక్కడకు వెళ్లి పనిచేసుకో అని చెప్పుతాము. అలా పనిచేయడానికి ఇష్టపడి వచ్చిన వారినే రిక్రూట్ చేసుకోవాలనే విధంగా రిక్రూట్‌మెంట్ విధానంలో మార్పులు చేసి, భర్తీ చేయాలని ప్రయత్నిస్తున్నాము. అయితే గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడైనా డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉంటే, వారి దగ్గర ఉన్న సమాచారాన్ని నాకు పంపించవలసిందిగా కోరుతున్నాను. డిపార్టుమెంట్ పరంగా నాకు వచ్చిన సమాచారం ప్రకారం , Director of Health and Commissioner of Family Welfare లో 660, Commissioner of A.P.Vaidya Vidhana Parishad లో 251, Director of Medical Education లో 144, మొత్తం 1055 డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

వీటిని భర్తీ చేసే దానికి ప్రయత్నిస్తున్నాం. అది ఒకటి. రెండవది, వీరిని భర్తీ చేసేటప్పుడు కంట్రాక్టు బేసిస్‌లో తీసుకుని, వారంతా తప్పనిసరిగా పిహెచ్‌సిల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోబోతున్నాము. కాని జనరల్‌గా డాక్టర్లు అంటే చాలా influential. ఎవరి దగ్గరకు వచ్చినా వారిని కాదని కాని, లేదు లేదు నీకు సిఫార్సు చేయ్యము అని కాని చెప్పే వాళ్లు చాలా తక్కువగా ఉంటాము. అందరికీ ఏదో ఒక మాట చెప్పవలసి వస్తుంది. గౌ.సభ్యులు ఒక మాట అన్నారు--ఇక్కడ 20 మంది డాక్టర్లు ఉన్నారు, వారందరినీ సమావేశపరచి, మాట్లాడండి అని. నాకెలాంటి అభ్యంతరం లేదు. ఆ 20 మంది సభ్యులే కాకుండా, సభలోని అన్ని పక్షాల నాయకులతో ఒక రోజు కూర్చొని, చర్చించి, వారందరూ ఏకాభిప్రాయానికి వచ్చి, మెరుగైన పరిస్థితిని కల్పించగల్గితే ప్రభుత్వానికి అంత కంటే సంతోషకరమైన మాట లేదు. తప్పకుండా ఆలోచిస్తాము.

ఉ. 9.40

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: కంపల్సరీగా గ్రామీణ ప్రాంతాలలో రెండు సంవత్సరాలు పనిచేసే విధంగా చేయవలసి వుంది. టెక్నికల్‌గా యిబ్బందులు వస్తాయనుకుంటే ఎక్స్‌పర్ట్స్‌తో దీనికి సంబంధించి మాట్లాడండి. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఎందుకంటే మీరు కొన్ని యిన్సెంటివ్స్ కూడా వీరికి యివ్వవలసి వుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే వారికి శాలరీస్ డబుల్ చేయడం మొదలైనవి చేయకపోతే వారు ముందుకు రారు. ఎన్ని పోస్టుల కోసం నోటిఫికేషన్ యిచ్చారని అడిగాను. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అడిగాను. వీటికి సమాధానం రాలేదు. హౌస్‌సర్జన్‌గా చేస్తున్నప్పుడే డాక్టర్లు పిజి కోర్సుల కోసం ప్రిపేర్ అవుతున్నారు. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని మెడిసిన్ పూర్తయిన తరువాత కంపల్సరీగా రెండు సంవత్సరాలు గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే విధంగా చట్టం తీసుకురావడానికి ఏమయినా ప్రయత్నిస్తున్నారా?

శ్రీ కె. రోశయ్య: గతంలో ఒకసారి చేసి సఫలీకృతం కాలేకపోయినాము. మరొకసారి ప్రయత్నం చేయడంలో అభ్యంతరం లేదు. సేల్ ఆఫ్ అప్లికేషన్స్ గడువు 18.03.05 సాయంత్రం ఐదు గంటల వరకు వుంది. అప్లికేషన్స్‌ను పూర్తి చేసిన తరువాత 19.03.05 సాయంత్రం ఐదు గంటలవరకు , డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు లేదా డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్‌కు వారి వారి దరఖాస్తులు అందజేయాలి. 18వ తారీకు వరకు దరఖాస్తులు అమ్ముతున్నారు. 19వ తేదీ నాటికి దరఖాస్తులు యివ్వాలి. ప్రాసెస్ కూడా త్వరగా పూర్తి చేయాలి. వేకెన్సీస్ త్వరగా ఫిలప్ చేయాలనే ఆతృతతో ఈ పద్ధతిని ప్రవేశపెట్టాము.

## విదేశీ కంపెనీలచే ట్యూనా చేపల వేట

ప్రశ్న నంబర్ 167 (2351)

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు(పర్చూరు) – గౌరవనీయులైన అల్పసంఖ్యాకవర్గాలు, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) ఆంధ్రప్రదేశ్ సముద్ర నీటిలో లభ్యమయ్యే ' తున ' చేపలను పట్టుకోవడానికి విదేశీ కంపెనీలకు అనుమతి యిచ్చిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ విషయంలో రాష్ట్రం నష్టపోతున్న మొత్తం ఎంత?

**అల్పసంఖ్యాక వర్గాలు, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి ( శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ ): అధ్యక్షా,**

(అ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి అనుమతిని యివ్వలేదు.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు ఎటువంటి అనుమతిని యివ్వలేదని సమాధానం చెప్పారు. భారత ప్రాదేశిక జలాలు అంటే హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం, వీటికి సంబంధించిన జలాలలో లభించే 'తున ' చేపల మూలంగా రు. 2000 కోట్ల నుండి రు. 2500 కోట్ల దాకా ప్రతి సంవత్సరం ఎగుమతి జరుగుతోంది. ఇందులో సింహభాగం ఎగుమతులు మన రాష్ట్రంలోని విశాఖపట్నం ద్వారా జరుగుతున్నాయి. కేంద్ర వ్యవసాయ శాఖ ' తున ' చేపలు పట్టడం కోసం మన దేశస్థులకు ట్రాలర్స్‌కు సబ్సిడీ, పర్మిషన్ యిస్తున్న నేపధ్యంలో విదేశీయులు ట్రాలర్స్‌ను ఏర్పాటు చేసుకొని ' తున ' చేపల వేట చేస్తున్నారు. వీరు ట్రాలర్స్‌కు కావలసిన డీజిల్, తినుబండారాలు కూడా మన ప్రాంతం నుండి కాకుండా బయట నుండి తెచ్చుకుంటున్నారు. బయట ఒక్కొక్క ట్రాలర్ 5 కోట్ల విలువ చేస్తుంది. ఒక్కొక్క చేప 50 కిలోల బరువు వుంటుంది. కిలో రు. 500 నుండి రు. 600 వరకు విలువ చేసే చేప అది. ఈ చేపలను విపరీతంగా ఎక్స్‌పోర్ట్ చేస్తున్న నేపధ్యంలో , కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ పర్మిషన్ యిచ్చింది. మనకేమీ అధికారం లేదు అనే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం దాన్ని వదిలివేసి వూరుకున్నట్లయితే సెస్ లేదా డ్యూటీస్ రూపంలో , యితరత్రా కేంద్రానికి , మనకు రావలసిన 100 కోట్ల రూపాయల సొమ్ము రాకుండా పోతుంది. ఉదాహరణకు శ్రీలంక లాంటి చిన్న దేశంలో కూడా విదేశీయులను వేట చేయనివ్వరు. విదేశీయులు వారి దేశ జలాల గుండా వెళ్లినా 12 శాతం డ్యూటీ వసూలు చేస్తున్న నేపధ్యం వుంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం దీన్ని నియంత్రించి , ఆ యొక్క అవకాశం లేని వ్యవస్థ కల్పిస్తే మంచిదే. లేనట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలు తీసుకొని రు. 2000 కోట్ల నుండి రు. 2500 కోట్ల దాకా చేసే ఎగుమతులను నియంత్రించి వచ్చే రాబడిని రాబట్టుకునే అవకాశం వుంది. ఈ విషయం తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రశ్నలోనే సమాధానం చెప్పారు. తీరప్రాంతం నుండి 24 కిలోమీటర్ల పరిధి దాటిన సముద్ర జలాలు కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుండడం వల్ల , ఆ జలాలలో మత్స్య సంపద వేటకై భారత ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారు అర్హులైన మత్స్యకారులకు ఎక్స్‌క్లూజివ్ ఎకనమిక్ జోన్ పరిధి లోని లోతట్టు సముద్ర జలాలలో చేపలు పట్టుకోవడం కోసం నిబంధనలకు లోబడి అనుమతి యిస్తారు. మనకు సంబంధం లేదు. తీర ప్రాంతం నుండి 24 కిలోమీటర్లు డీప్‌కు వెడితే ఆ ఏరియా కేంద్రప్రభుత్వ అధీనంలోకి వస్తుంది. అంతే కాకుండా మన దగ్గర సమాచారంలేదు. భారత ప్రభుత్వంచే అనుమతి మంజూరు చేయబడిన వెసెల్స్ గురించి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఎలాంటి సమాచారం లేదు. గౌరవ సభ్యులు విదేశీయులు వేట చేయడం వల్ల మనకు రావలసిన ట్యాక్సెస్ , యితర బెనిఫిట్స్ మనకు రాకుండా పోతున్నాయని అంటున్నారు. దాని గురించి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి రాష్ట్ర ప్రభుత్వానికి వాటా దక్కేటట్లుగా అన్ని విధాల కృషి చేస్తాము.

శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు కృషి చేస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు. తమరి అనుమతితో ఆ శాఖకు సంబంధించిన మరొక ప్రశ్న అడగదలచాను. సునామీ సందర్భంగా కొన్ని వందల, వేలమంది మత్స్యకారులు తమ బోట్స్ వలలు కోల్పోయిన విషయం వాస్తవం . వాటికి సంబంధించి ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ, 50 శాతం రుణం యిచ్చే కార్యక్రమం రూపొందించిన సందర్భంలో ఇప్పటివరకు ఎన్ని వేల వలలు, ఎన్ని వందల బోట్లు గ్రౌండ్ చేయడం జరిగింది? అనేకప్రాంతాలకు వెళ్లిన సందర్భంలో తమకు

యింకా వలలు, బోట్లు రాలేదని చెబుతున్న నేపథ్యంలో ఎప్పటివరకు యిస్తారు? ఎంత విలువ చేసే వలలు, బోట్లు పోయినాయి? ఎంతవరకు గ్రౌండ్ చేశారు? గ్రౌండ్ చేయకపోతే ఎప్పటివరకు గ్రౌండ్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్: దీనికి సంబంధించి మీ దగ్గర సమాచారం ఏమయినా వుందా?

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: ఇది రిలవెంట్ ప్రశ్న కాదు. నా దగ్గర పూర్తి సమాచారం లేదు. గౌర వసభ్యులు చెప్పినట్లుగా మొదట్లో 50 శాతం సబ్సిడీ, 50 శాతం లోన్ మీద యిస్తామని చెప్పాము. తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు 75 శాతం ఎనౌన్స్ చేశారు. జీవో వస్తున్నది. అతిత్వరలో మొత్తం వివరాలు సభ్యులకు తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నం . 168 ( 1897) సభ్యుని రిక్వెస్ట్ మేరకు వాయిదా వేస్తున్నాను.

( ప్రశ్న నంబర్ 168 వాయిదావేయడం జరిగింది )

ప్రశ్న నం . 169 ( 2849 ) సభ్యుని రిక్వెస్ట్ మేరకు వాయిదా వేస్తున్నాను.

( ప్రశ్న నంబర్ 169 వాయిదావేయడం జరిగింది )

## చేతి వృత్తుల వారికి ఆధునిక పరికరాలు

ప్రశ్న నెం . 170(2145)

సర్వశ్రీ చాడా వెంక టరెడ్డి (ఇందుర్తి), జి. దేముడు, పి. వెంకటరెడ్డి(మునుగోడు),షేక్ నాజర్ వలీ(విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్(దేవరకొండ), పి.వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) గ్రామాలలోని కుమ్మరి, కమ్మరి, వడ్రంగి వంటి చేతి వృత్తులు క్రమంగా తగ్గిపోతున్నందున వారికి ఆధునిక పనిముట్లు సమకూర్చేందుకు ఏదయినా ప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందా?
( ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ వి. లక్ష్మీకాంతరావు ) అధ్యక్షా,**

(అ) అవునండీ.
(ఆ) వెలుగు ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మత్స్యకారులు, చేనేతకారులు మొదలైన చేతి వృత్తుల వారికి పనిముట్లను అందజేయడానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు 2004–05 బడ్జెట్‌లో రు. 40 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, మత్స్యకారులు, చేనేత కార్మికులు మొదలైన అనేక చేతి వృత్తులవారికి సంబంధించి ఏ జిల్లాలో, ఏ మండలంలో ఎంతమంది వున్నారో సర్వే చేసి గుర్తించారా? వారికి వెలుగు పథకం ద్వారా మార్జిన్ మనీ అందిస్తున్నారా? సబ్సిడీ ఎంత శాతం అందిస్తున్నారు? 2004-05 సంవత్సరం నాటికి ఏయే జిల్లాలలో ఎంతమందికి ఆర్థిక సహాయం అందించగలరనే అంశం పైన సమాధానం యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. బిసి , ఇతర బలహీన వర్గాలకు సంబంధించిన వికలాంగులకు వెలుగు క్రింద డబ్బు కేటాయించారా?
ఉ.9.50

కెప్టెన్ శ్రీ వి. లక్ష్మీకాంతరావు : అధ్యక్షా, ' వెలుగు' ద్వారా ప్రత్యేకమైన సర్వే పూర్తిగా ఇప్పటి వరకూ జరగలేదు. జిల్లాల వారీ మొత్తం 79,648 మందికి ఇప్పటి వరకూ ఈ సహకారం అందించడం జరిగింది. జిల్లాల వారీగా ఇవ్వమంటే ఇవ్వగలను. ఆ తర్వాత యాక్షను ప్లాను ప్రకారం ఈ సంవత్సరం 1 లక్షా 2 వేల 459 మందికి ఇవ్వవలసి ఉంది. ఈ సంవత్సరం ఇంకా ఉంది కాబట్టి ఈ టార్గెట్ పూర్తి చేస్తామని ఆశిస్తున్నాము. ఇకపోతే సభ్యులు సబ్సిడీ గురించి అడిగేరు. ఎందుకంటే 75 వేల మందికి ఇచ్చిన వారికి తగిన సదుపాయాల ద్వారా ఇవ్వడం జరిగింది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : నేను అడిగింది, ' వెలుగు' ద్వారా సబ్సిడీ లేదని మాకున్న సమాచారం. 'వెలుగు' ద్వారా వచ్చే పథకాలకు సబ్సిడీ అందిస్తున్నారా? లేదా? మార్జిన్ మనీ అందిస్తున్నారా? వెలుగు ద్వారా ఆల్‌రెడీ సర్వే చేయబడింది. అది తప్పులు తడక అని, చీకటి సర్వే అని చర్చ వచ్చింది. దీనిని ఆ సర్వే ద్వారా చేస్తున్నారా? అట్లా చేస్తే అన్యాయం అవుతుంది.

కెప్టెన్ శ్రీ వి. లక్ష్మీకాంతరావు: దానిలో కొన్ని కేటగిరీలు ఎ,బి,సిగా కేటాయించబడినాయి. దాని ప్రకారం నియమించబడిన అందరికీ డబ్బు అందించబడుతుంది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## హైదరాబాదులో మెట్రో రైలు వ్యవస్థను ప్రవేశ పెట్టుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.170 - ఎ(2725-డబ్ల్యు)

శ్రీ పి. జనార్దనరెడ్డి (ఖైరతాబాద్)- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు కొత్త ఢిల్లీలో చేసిన విధంగా హైదరాబాదు నగరంలో మెట్రో రైల్ సిస్టమ్‌ను ప్రారంభించడానికి ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?
ఆ. అయితే, ఈ విషయంలో ఏవైనా సర్వేలను నిర్వహించడం జరిగిందా?
ఇ. ప్రాజెక్టు వ్యయం ఎంత?
ఈ . దీనిని ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ. హైదరాబాదు నగరంలో మెట్రో రైల్ సిస్టమ్‌ను అమలు పరచేందుకోసం సాధ్యా సాధ్యాలను అన్వేషించడానికి ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషను ఒక ప్రాజెక్టు నివేదికను తయారు చేసింది. నగరంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి సమగ్ర రవాణా వ్యూహాన్ని మదింపు చేసేందుకు వివిధ ఆప్షన్సును అధ్యయనం చేసి, సిఫారసులు చేయడానికి 11-3-2005 తేదీన ఒక అధికారుల సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది. సదరు సంఘం, మెట్రో రైల్ ప్రాజెక్టు సాధ్యా సాధ్యతలను స్వయం పోషక శక్తిని పరిశీలిస్తుంది.

ఆ. హైదరాబాదులో మెట్రో రైల్ నిర్మాణం కోసం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషను, ట్రాఫిక్ సర్వేను జరిపి, రెండు కారిడార్లను అంటే, మియాపూర్- చైతన్యపురి (26 కిలోమీటర్లు), సికిం దరాబాదు-ఫలక్‌నుమా (13 కిలోమీటర్లు) లను గుర్తించింది.

ఇ. ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషను తయారు చేసిన ప్రాజెక్టు నివేదికలో పేర్కొన్న విధంగా ఈ ప్రాజెక్టు (రెండు కారిడార్లు)కు అంచనా వేసిన మొత్తం వ్యయం రూ.4,206 కోట్లుగా ఉంటుంది.

ఈ. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యత, స్వయం పోషక శక్తికి సంబంధించిన విషయాలను అధికారుల సంఘం పరిశీలించి, తమ సిఫారసులను సమర్పించవలసి ఉన్నది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదులో రోజు రోజుకూ ట్రాఫిక్ పెరిగిపోతున్న విషయం అందరకూ తెలిసిందే. గతంలో కూడ ప్రభుత్వం అధ్యయన కమిటీని ట్రాఫిక్ తగ్గించాలనే ఉద్దేశంతో వేస్తే, వారు ప్రాజక్టు రిపోర్టు తయారు చేయడం జరిగింది. అయితే వాటి వల్ల రద్దు తగ్గే దానికి బదులు ఎక్కువ అయింది. ట్యాంకు బండు వద్ద సెక్రటేరియట్‌కు ఎదురుగా ఒక ఫ్లైఓవర్ కట్టారు. అది పనికిరాకుండా అయింది. దాని మీద అసలు జనమే ఉండరు. సికిందరాబాదులో 3 ఫ్లైఓవర్‌లు కట్టేరు. అక్కడ కూడా ట్రాఫిక్ ఉండదు. మెహదీపట్నం వద్ద ఒక ఫ్లైఓవర్ వేశారు. అక్కడ కూడా ట్రాఫిక్ లేని చోట ఫ్లైఓవర్ వేయడం జరిగింది. హైదరాబాదులో ఎంఎంటిఎస్ ట్రెయిన్‌ను ఇంట్రడ్యూస్ చేశారు. ఆ ట్రెయిన్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.92 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.92 లక్షలు ఇవ్వడం జరిగింది. ఈ డబ్బుతో కొత్త రైల్వే స్టేషన్సును మోడర్నయిజు చేయడం జరిగింది. కాని దాని వల్ల ట్రాఫిక్ సదుపాయాలేం కలగలేదు. ఎంఎంటిఎస్ వల్ల కొత్త రైల్వే లైను ఏదీ రాలేదు. దానిద్వారా హైదరాబాదుకు ట్రాఫిక్ రద్దీ తగ్గించే సదుద్దేశం లేనట్లు కనిపిస్తోంది. ఈ మెట్రో ట్రెయిన్ కొరకు మంత్రి గారు చెప్పినట్లు సర్వే చేశారు. చేసి రిపోర్టు ఇచ్చారు. సుమారు రూ.4 వేల 206 కోట్లు అవుతుందని చెప్పారు మంత్రి గారు. సర్వే చేశారు, 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. చెప్పేక ఇంకా కమిటీ ఎందుకు? ఈ మెట్రో ట్రెయిన్ సెంట్రల్ గవర్నమెంట్ అండర్‌టేకింగ్. ఢిల్లీలో, బెంగుళూరులో వేస్తున్నారు. బెంగుళూరులో పని జరుగుతోంది. కలకత్తాలో మెట్రో ట్రెయిన్ వేయడం జరిగింది. మెట్రోని భారతదేశంలో వీళ్లే వేయడం జరుగుతోంది. దేనికోసం డిలే చేస్తున్నారు? నేను మనవి చేసేది మునిసిపల్ కార్పొరేషనులో ఉండే కొందరు అధికారులు కుట్ర పన్ని ఈ రైలును రాకుండా చేయాలని చూస్తున్నారు. పంజాగుట్టలో ఫ్లై ఓవర్ వేసి, మెట్రో ట్రైన్‌ను రాకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. చార్మినార్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్ వేసి, అలాగే నల్గొండ క్రాస్ రోడ్డు వద్ద కూడా చేస్తున్నారు. మొన్న చిదంబరం గారు సెంట్రల్ ఫెనాన్సు మినిస్టరు గారు రూ.5,500 కోట్లు బడ్జెటులో కేటాయించడం జరిగింది. హైదరాబాదు సిటీకి, అహ్మదాబాదు, చెన్నయి కి కూడా డబ్బు కేటాయిస్తూ ఉంటే, ఇమీడియెట్‌గా ఎందుకు తీసుకోవడం లేదు? అధ్యయన కమిటీ అంటున్నారు. దీనికి ఛైర్మన్, సభ్యులు ఎవరెవరు? గతంలో ఇచ్చినట్టే ఆఫీసర్సు రిపోర్టు ఇస్తారు. హైదరాబాదు అంటే శ్రద్ధ లేదు. నేను మనవి చేసేది, ఈ మెట్రో ట్రెయిన్ వాళ్లిచ్చిన రిపోర్టు నా వద్ద ఉంది. మీ వద్దకు పంపిస్తాను. ఇది 2003లో సబ్మిట్ చేయడం జరిగింది. స్టేట్ గవర్నమెంటు రూ.167 కోట్లు ప్రతి సంవత్సరం కేటాయించాలి. ఖర్చు చేయాలి. సెంట్రల్ గవర్నమెంటు అంతే మొత్తం డబ్బు ఇస్తుంది.

ఈసారి ఇంకా ఎక్కువ ఇస్తుంది. బడ్జెట్‌లో చెప్పడం జరిగింది. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు వాళ్లు, జపాన్ బ్యాంకు వాళ్లు రెండున్నర శాతానికి చేస్తారని రిపోర్టులో చెప్పడం జరిగింది. ఎటువంటి ఇబ్బందులూ లేకుండా మెట్రో ట్రెయిన్‌ను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామని, అప్పుడు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ఈ రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. ప్రభుత్వం డిలే చేసింది. ఇప్పటికైనా డిలే చేయకుండా ఇమీడియెట్‌గా స్టార్ట్ చేయాలని కోరుతున్నాను.

ఉ.10.00

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker Sir, through you I would like to ask four questions. Firstly, a Committee has been constituted to study and also see the other comprehensive transportation strategy. I would like to know as to the Departments involved and also as to the number of Committee Members. Secondly, when is the Committee going to study the recommendations. Is there any time limit fixed? Or are they going to take as much time as they want? There should be a time bound study. Thirdly, through you Speaker Sir, I request to call for a meeting with the City MLAs and City M.Ps. in this regard so that we are also briefed upon as to what is happening and what is going to happen and when it is going to happen. Fourthly, a Project Report was prepared. I request that a copy of the Project Report be supplied to all the City MLAs and MPs. Lastly, the Hon'ble Minister has said that this Project is going to cost Rs.4,206 crores. Through you, I would like to know as to how the amount is going to be mobilized and also as to the share of the Central Government and the State Government in this regard. Also, I would like to know as to whether any financial institutions are coming forward to give some loans for this Project. The most important thing, once again, I repeat and request that a meeting of City MLAs and MPs be called for and I also feel that a City MLA or an M.P. from Secunderabad and Hyderabad, one from the new city and one from the old city should be made Members of this Committee which would enable the early completion of the project and also ease the traffic problem.

MR.SPEAKER: The Hon'ble Minister is willing to take some more supplementaries.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకర్ సర్, గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ఫైనలైజేషను కోసం సబ్ కమిటీ వేశారు. నేను ఛైర్మన్‌గా ఉన్నాను. డిటెయిల్సు వర్కువుట్ చేసి, శ్రీధరన్ గారిని ఢిల్లీ మెట్రో నుంచి పిలిపించి ఫాస్టుగా ఎప్పుడూ జరగనంత వేగంగా ట్రాఫిక్ మీద సర్వే చేయించడం జరిగింది. హైదరాబాదు ట్రాఫిక్ చాలా పెరిగిపోతోంది. దీనికి తప్పనిసరిగా మెట్రో ట్రెయిన్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో డీటెయిల్డు సర్వే చేయించడం, శ్రీధరన్ గారు సర్వే చేయడమే కాకుండా ప్రాజెక్టు ఎగ్జిక్యూషన్‌కి కూడా కావలసిన డ్రిల్లింగ్, సాయిల్ కండిషన్సు కూడా చూసి వున్నారని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అన్నీ కంప్లీట్ అయిపోయాయి. కనుక ఎగ్జిక్యూషన్ చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బడ్జెటులో పెట్టారు. గత ప్రభుత్వం కూడా కొంత ఫైనాన్సు చేస్తామని ఒప్పుకున్నారు. అంతే కాకుండా కొంత ఎక్స్‌టర్నల్ ఎయిడ్ జపాన్ ఏజెన్సీస్, మిగతా ఏజెన్సీస్ కూడా ఈ ప్రాజెక్టు కోసం ముందుకు వచ్చారు. దీనిని ఫాస్టుగా గ్రౌండ్ చేయడానికి హైదరాబాదులో ఫీజిబిలిటీ ఉంది. కాకపోతే, 2 రూట్సు చెప్పారు. మియాపూర్ నుంచి వనస్థలిపురం వరకు, సికిందరాబాదు నుంచి ఫలక్‌నుమా అనుకుంటే టన్నెల్ వేయాలి. ఫీజిబిలిటీ వర్కువుట్ చేయడానికి అక్కడ డిలే అయితే, ఈ ప్రాజెక్టు మాత్రం తీసుకోడానికి ప్రిపరేషను జరిగింది. న్యూ ఏర్‌పోర్టును కనెక్టు చేస్తూ, సర్వే చేయమని చెప్పాము. అది కూడా ఆల్‌మోస్టు ఒక స్టేజికి వచ్చింది. సెంట్రల్ గవర్నమెంటు కూడా దాదాపు రూ.6 వేల కోట్లు ఈ హైదరాబాదు సిటీకి పెట్టారు. ఈ సిటీని కూడా ఇన్‌క్లూడ్ చేశారు. శ్రీధరన్ గారి రిపోర్టులు అన్నీ కూడా ఉన్నాయి. కనుక మీరు దీనిని గ్రౌండ్ చేయడానికి గౌ. ముఖ్యమంత్రి గారిని, మంత్రి

గారిని రెవ్యూ చేసి, వెంటబడితే గాని కాదని మనవి చేస్తున్నాను. లేకపోతే ఆ డబ్బు బెంగుళూరుకు డైవర్టు చేస్తారు. కనుక దయచేసి, ఎప్పటిలోగా దీనిని గ్రౌండ్ చేస్తారు? ఫీజిబిలిటీ రిపోర్టులున్నాయి. కావాలంటే దీని వల్ల బెనిఫిట్ ఉన్న సిటీ మరియు రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలను పిలిపించండి. టోటల్ రిపోర్టులు ఉన్నాయి. ఎక్కడ స్టేషన్సు రావాలి, ఎంత ట్రాఫిక్ వస్తుంది అనేవి కంప్లీట్ రిపోర్టులు ఉన్నాయి. దీనిని గ్రౌండ్ చేయడానికి ఎప్పటిలోగా తీసుకుంటారు?

డా.కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, సామాన్య ప్రజానీకం, ఉద్యోగులు హైదరాబాదు నగరంలో ఎక్కడికైనా వెళ్లాలన్నా, ఆఫీసుకు వెళ్లాలన్నా కనీసం రెండు గంటల టైము పడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, రోడ్ సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టు గాని, రైల్వే సర్ఫేస్ ట్రాన్స్‌పోర్టు గాని , అండర్ గ్రౌండ్ ట్రాన్స్‌పోర్టు గాని టేకప్ చేయాలని ప్రణాళిక వేశారు. మేము పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ తరపున ఢిల్లీ వెళ్లినపుడు మన రాష్ట్రం గురించి అడిగితే, ప్రాజెక్టు రిపోర్టు ప్రజెంట్ చేశారు. దీనికి మనం సంవత్సరానికి రూ.170 కోట్లు పెట్టుకుంటే, నూటికి నూరు పాళ్లు సక్సెస్ కావడానికి అదే విధంగా సైడ్ రోడ్సు ఉన్నాయి కనుక సర్ఫేస్ మీద తక్కువ ఖర్చుతో అవుతుంది. జపాన్, ఫ్రాన్స్, జర్మనీ వాళ్లు సర్వే చేశారంటున్నారు. వయబిలిటీ ఉంది కాబట్టి 5 సంవత్సరాల తర్వాత మనకు లాభాల బాట వచ్చే అవకాశం ఉంది. దీనిని 100 శాతం టేకప్ చేయాల్సిన అవసరం ఉంది. అండర్‌గ్రౌండ్ మెట్రోలు ఢిల్లీ, జర్మనీ, ఫ్రాన్స్‌లు జపాన్ కంటే మంచి ప్రాఫిట్ మెజర్‌తో స్పీడ్ మేకప్ వంటివి అన్ని అత్యాధునికమైనవి వచ్చాయి. వీటిని టేకప్ చేయడానికి బిజియెస్ట్ ప్లేసెస్‌లో శ్రీధరన్ గారు చెప్పినట్లు ఫలక్‌నుమా నుంచి మియాపూరుకు, ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు నుంచి అండర్ గ్రౌండ్ సర్వే చేయాలని కోరుతున్నాను.

వాహనాలు బాగా పెరిగిపోతున్నాయి. పదివేలు పెడితే, 50 వేలు పెడితే వాహనాలు వచ్చే పరిస్థితి ఉంది. మామూలు ప్రజలు, ఉద్యోగులు డ్యూటీలకు వెళ్లాలంటే 4 గంటలు వృధా అవుతోంది. కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. 20వ తేదీన ఆల్ ఇండియా లెవెల్‌లో డిస్‌కస్ చేసి పేపర్సు రిలీజు చేశారు. మెట్రో రైల్ అంటే దాదాపు రూ.8,950 కోట్లు వెచ్చించాలి. ఢిల్లీలో మెట్రో రైల్‌ని మెజారిటీ వారు ఉపయోగించుకుంటున్నారు. కర్ణాటకలో కూడ ఉపయోగించుకుంటున్నారు. ఇప్పుడు ఈ బడ్జెటులో డబ్బులను మనం ఉపయోగించుకోకుంటే కర్ణాటకకు డైవర్టు చేసుకునే అవకాశం ఉంది. ఒకటి రెండు సంవత్సరాలు పోతే కష్టం అవుతుందని, కాబట్టి ఇమీడియెట్‌గా యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, 2003 ఫిబ్రవరి 20వ తేదీన ఢిల్లీ మెట్రోరైల్ కార్పోరేషన్ ఎం.డి. శ్రీధరన్ గత ప్రభుత్వం వద్దకు వచ్చి వారికి ఒక ప్రజెంటేషను ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని మేము ఏర్పాటు చేస్తామని, దాని ప్రకారం ప్రజెంటేషను చేసి, అప్పటి ప్రభుత్వం ప్రాజక్టు రిపోర్టు తయారు చేయడానికి వారికి అనుమతిని ఇవ్వడం జరిగింది. వారు ఆ రిపోర్టు కూడా ప్రభుత్వానికి అందించారు. గత ప్రభుత్వానికి వారు ఆగస్టు, 2003లో ఇచ్చారు. దాని ఖరీదు రూ.2 కోట్ల 70 లక్షలు. అందులో కేంద్ర ప్రభుత్వం 40 శాతంగా కొంత అనగా రూ.1 కోటి 5 లక్షలను రిలీజు చేయడం జరిగింది. మిగతా డబ్బును కావలసిన దానిని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమోదించడం జరిగింది. ఈ రిపోర్టు చూసిన తర్వాత వారు వేసిన ఈ లైనులో వారు చేసిన ప్రాజెక్టు ప్రకారం చాలా డిమాలిషన్సు వస్తున్నాయి. దాని వల్ల చాలా నష్టం, వ్యయప్రయాసలకు గురి కావలసిన పరిస్థితి, ప్రభుత్వం దానిని అమలు చేయకుండా గత ప్రభుత్వమే అడ్డు పెట్టిందన్న విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తర్వాత, మా ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు

పూర్తి చేస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని, త్వరగా చేయాలనే ఉద్దేశ్యంతో మళ్లీ దాని మీద పునరాలోచన చేయడం జరిగింది. మళ్లీ శ్రీధరన్ రెండు మూడు రోజుల క్రితమే మా వద్దకు వస్తే సంబంధిత మంత్రులతో, గౌ.ముఖ్యమంత్రి గారితో కలిసి, ప్రజెంటేషను ఇచ్చి దానిమీద వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు కొన్ని దేశాలు మలేషియా వంటివి ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని అనుమతి ఇవ్వాలని ప్రజెంటేషను చేస్తామని అడగటం జరిగింది. ముఖ్యమంత్రి గారు అనుభవం కలిగిన సీనియర్ ఆఫీసర్సుతో ఒక కమిటీ వేయడం జరిగింది. కమిటీ విషయం అడిగేరు. Secretary, MA& UD, Secretary, TR&B, Commissioner, MCH, Commissioner of Police, Hyderabad, Commissioner of Police, Cyberabad, Vice-Chairman, HUDA, Project Director, MMTS వంటి సీనియర్ ఆఫీసర్సుతో కమిటీ వేయడం జరిగింది. పోయిన ప్రాజెక్టు వల్ల సాధ్యాసాధ్యాలను పరిశీలన చేశాక ఈ ఖర్చు విషయంలో గాని, వారు తయారు చేసిన ప్రాజెక్టు విషయంలో గాని, నష్టాలు, డిమాలిషన్‌లు, తర్వాత వచ్చే ఇబ్బందులు, ఏజెన్సీలు ఏం చేస్తాయో వంటివి వారి ఒపీనియన్స్ తీసుకుని పరిశీలన చేసి, నిర్ణయం చేయడానికి అనుభవం కలిగిన సీనియర్ నాయకులతో కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీ తప్పకుండా మలేషియా, జపాన్, ఫ్రాన్స్ వంటి ముందుకు వచ్చిన దేశాల వారిలో ఎవరు అనుకూలంగా చేస్తారో వారిని ఆహ్వానించి, ప్రజెంటేషన్సు తీసుకుని, ఎవరైతే కట్టుదిట్టంగా ఉపయుక్తంగా చేస్తారో వారికి ఇవ్వడం జరుగుతుంది. ఇది నిర్లక్ష్యం చేయడం కాదు. తప్పకుండా చేయాలనే ఉద్దేశ్యం.

ఉ.10.10

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ట్రాఫిక్‌తో కొంచం కష్టంగానే వుంది. ఈ ప్రాజక్ట్‌ను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ట్రాఫిక్ సమస్య కాని, పొల్యూషన్ సమస్య కాని, హౌజింగ్ సమస్య కాని, ఇటువంటి అనేక రకాలైన సమస్యలు మెట్రో ట్రెయిన్ ప్రవేశపెట్టడం ద్వారా తొలగిపోయి సిటీకి లాభం కలుగుతుంది. మీకు ప్రపోజల్స్ రెండు రకాలుగా ఇచ్చారని చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్ 20 శాతం, స్టేట్ గవర్నమెంట్ 20 శాతం భరిస్తే, మిగతా నిధులను ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ భరించాల్సి వుంటుందని చెప్పారు. అదే కాకుండా బిల్డ్ అండ్ రన్ పద్ధతి మీద టోటల్‌గా ప్రైవేటు వారికే ఇవ్వవచ్చునని కూడా చెప్పారు.

ప్రభుత్వం ముందు రకరకాలైన ప్రపోజల్స్ వున్నాయి కాబట్టి మెట్రో ట్రెయిన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టమని కోరుతున్నాను. ప్రాజక్ట్ కాస్ట్ కూడా ప్రైమరీ ఎస్టిమేషన్ రు.3205 కోట్లు వుంటే, వచ్చే ఐదేళ్లలో రు.4,392 కోట్లకు పెరుగుతుందని చాలా కాంక్రీట్‌గా ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజక్ట్ విషయమై హైదరాబాదు, హైదరాబాదు చుట్టు ప్రక్కల నియోజక వర్గాల శాసన సభ్యులతో కలసి మీటింగ్ పెట్టి చర్చించి సలహాలూ, సూచనలూ తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే హైదరాబాదు సిటి ఈ రోజు దేశంలో ఐదవ స్థానంలో వుంది, మనం మెగా సిటీ కావాలనే ఆలోచనతో వున్నాము కాబట్టి ఈ మెట్రో ట్రెయిన్ మెగా ప్రాజక్ట్‌ను హైదరాబాదు చుట్టు ప్రక్కల వుండే మునిసిపల్ ఏరియాలు కవర్ అయ్యే విధంగా ఎక్స్‌టెండ్ చేస్తే బాగుంటుందని, ప్రాజక్ట్ అమలుకు అందరి సహాయ సహకారాలు వుంటాయని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్): అధ్యక్షా, హైదరాబాదు నగరంలో ట్రాఫిక్ సమస్యను పూర్తిగా తొలగించడానికి మెట్రో ట్రెయిన్ సిస్టమ్ చాలా ఉపయోగపడుతుంది. మియాపూర్ నుంచి చైతన్యపురి

వరకూ, ఫలక్‌నుమా నుంచి సికింద్రాబాదు వరకూ అని చెప్పారు. కాని సికింద్రాబాదు నుంచి మేడ్చల్ వరకు కాని, లేక బొల్లారం వరకూ కాని పొడిగిస్తే బాగుంటుంది. అట్లాగే ఈ కమిటీలో శాసన సభ్యులకు కూడా స్థానం కల్పిస్తే చాలా బాగుంటుంది, సలహాలూ, సూచనలూ, అన్ని రకాల సహాయ సహకారాలనూ వారు అందించడం జరుగుతుంది. కేవలం ఎం.సి.హెచ్. అధికారులు, పోలీసు అధికారులు, హుడా అధికారులు మాత్రమే కాకుండా హైదరాబాదు సిటీకి సంబంధించిన కొంతమంది శాసన సభ్యులను కూడా కమిటిలో వేయవలసిందిగా కోరుతూ, ఈ ప్రాజక్ట్ ఏ దశలో వుందో చెప్పాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి దగ్గర సరియైన సమాచారం లేదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించలేదు, రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను కేటాయించలేదు. దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడుతూ, తాను చైర్మన్‌గా వున్నానని అన్నారు. 2003 జూన్‌న ఢిల్లీ మెట్రో ట్రైన్ వారు రిపోర్టును సబ్మిట్ చేయడం జరిగింది. ఆ రిపోర్ట్‌ను మీకు పంపిస్తాను, చూడండి. సక్రమంగా, సవ్యంగా జరిగే కార్యక్రమాన్ని అనవసరంగా తప్పుదోవ పట్టిస్తున్నారు.

మంత్రిగారు చెబుతున్నారు, కొన్ని ఇళ్లు పోతాయని, చాలా డిమాలిషన్స్ చేయాల్సి వుంటుందని. మేము మెట్రో ట్రైన్ వారితో ఢిల్లీలోనూ, హైదరాబాదులోనూ కూడా మాట్లాడడం జరిగింది. కొంత మంది అధికారులు మలేసియా కంపెనీ వారితో సంబంధాలు పెట్టుకుని, వారికే కాంట్రాక్ట్ ఇవ్వాలనే ఉదేశ్యంతోనే ఈ విధంగా చేస్తున్నారేమో తెలియదు కాని, మలేసియాలో మోనో ట్రెయిన్ సిస్టమ్ సరిగా పనిచేయడం లేదని అక్కడి ఇంటర్నెట్‌లో న్యూస్ వచ్చింది. మలేసియాలో, రష్యాలో, కౌలాలంపూర్‌లో ఈ మోనో ట్రైన్ సిస్టమ్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. 6-3-2005 ఇంటర్నెట్‌లో వచ్చింది, ఒకసారి మీకు చదివి వినిపిస్తాను. Several major mono rail projects and recently launched new mono rail system in the USA and abroad are experiencing serious problmes. Their experience stands in concert plan of many mono rail promotors who potray as miraculous alternative. కాబట్టి నేను మనవి చేసేది, to raise the standard system particularly, the light rail, here are examples of some problems being encountered. సర్, మోనో రెయిల్ వాళ్లు ఏదైతే ఎల్లుండి మన రాష్ట్రానికి వచ్చి డిమాన్‌స్ట్రేట్ చేస్తున్నారో, అదే సిస్టమ్‌ను వారు కౌలాలంపూర్, మాస్కో, జకార్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. అందులో చాలా ప్రాబ్లమ్స్ వచ్చాయి. మేము శ్రీధరన్ గారిని ఢిల్లీలో కూడా కలవడం జరిగింది. ఎటువంటి ఇబ్బందీ లేదు, రోడ్లు వైడెన్ చేయవలసిన అవసరం కూడా లేదని చెప్పారు. గత ప్రభుత్వం వున్నపుడు డబ్బులు కూడా కేటాయించలేదు. ఈ ప్రభుత్వం మొదలు పెడితే అంతా మా టైమ్‌లోనే జరిగిందని చెప్పుకోవడం తప్ప, మరొకటి కాదు. కొత్తగా వారు ప్రపోజల్స్ కూడా ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : సిటీ శాసన సభ్యులతో మళ్లీ ఒక కమిటీని వేస్తామని మంత్రిగారు చెప్పారు కదా.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : సర్, ఇంతకు ముందు కూడా శాసన సభ్యులతో కమిటీలను వేయడం జరిగింది. హైదరాబాదు సిటీలో 18 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. సంవత్సరానికి 1.5 లక్షల వాహనాలు కొత్తగా పెరుగుతున్నాయి. ఎక్కడకైనా వెళ్లి రావాలంటే 2,3 గంటల సమయం పడుతోంది. కొంతమంది అధికారులు కావాలని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వారు హైదరాబాదును ఎందుకు చిన్న చూపు చూస్తున్నారో తెలియడం లేదు. గత ప్రభుత్వ హయాంలోనూ ఇదే విధంగా జరిగింది, ఈ ప్రభుత్వ హయాంలో కూడా అదే

విధంగా జరుగుతోంది. ఏదీ కూలగొట్టవలసిన అవసరం లేదు. పాన్ షాపుల వంటి కొన్ని కొన్ని చిన్న చిన్న షాపులు పోతాయని చెప్పారు. వాటికి కూడా ఇట్లా ఇబ్బంది పెడితే ఎట్లా ?

సెంట్రల్ గవర్నమెంట్ రెడీగా వుంది డబ్బులు ఇవ్వడానికి. ప్రతి సంవత్సరం రు.167 కోట్లు స్టేట్ గవర్నమెంట్‌కు ఇవ్వవలసి వస్తుంది. దానికి కావలసిన రిపోర్ట్, అన్నీ నా దగ్గర వున్నాయి. అనవసరమైన కాలయాపన చసి, హైదరాబాదు నగర ప్రజలను ఇబ్బందికి గురి చేయవద్దని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

SRI AKKBARUDDIN OWAISI: Once again, I request through you and state is that it is a very vast subject. I request the Hon'ble Minister to call for a meeting of all the City MLAs. The committee has been constituted but time should be given for them to complete and give recommendations within one month, two months or three months. Otherwise, the issue will be prolonged. I also request for a project report to be supplied to the City MLAs to study so that when we come for the meeting we can make some recommendations and give advice to the Government.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఇది చాలా ఇంపార్టెంట్ ప్రాజక్ట్. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు, మంత్రిగారూ ఇక్కడే వున్నారు. మీరు ఆఫీసర్స్ కమిటీని వేసామని చెప్పారు. వారిని రెగ్యులర్‌గా మానిటర్ చేయకపోతే ఇందులో చాలా మినిస్ట్రీస్ వుంటాయి కాబట్టి దీనిని సరిగ్గా కోఆర్డినేట్ చేయకపోతే 5 ఏళ్లయినా ఇట్లానే వుంటుంది కాని, ఫైనల్‌గా ఏమీ జరగదు. గతంలో మా ప్రభుత్వం వున్నపుడు మేము డే టు డే పద్ధతిలో మానిటర్ చేసాము కాబట్టే ఇంత ఫాస్ట్‌గా ప్రాజక్ట్ ప్రిపరేషన్ జరిగింది. గతంలో ఏ గవర్నమెంట్ హయాంలోనూ అంత తొందరగా జరగలేదు. I am really proud of it.

అంత ఫాస్ట్‌గా సర్వేలు జరిగాయి. జనార్ధనరెడ్డి గారు చెప్పినట్లుగా ఎక్కడా పెద్దగా డిమాలిషన్స్ లేవు. వారు తప్పుదోవ పట్టిస్తున్నారు. కావాలంటే రిపోర్ట్ పెట్టించమనండి. అందరు సిటీ శాసన సభ్యులం కూర్చుని మాట్లాడదాము. మరి హైదరాబాదు గురించి తెలియకుండానే మేము రిపోర్ట్స్ ప్రిపేర్ చేయించామా ? హైదరాబాదు సిటీలో ఎటువంటి ప్రాబ్లమ్స్ వున్నాయో, ఎక్కడ ఏ బిల్డింగ్స్‌కు ఫౌండేషన్స్ ఏ విధంగా వున్నాయో, అవన్నీ థరోగా స్టడీ చేయించిన తరువాతనే, ఎటువంటి హర్డిల్స్ లేవని తేలిన తరువాతనే ప్రాజక్ట్ ప్రిపేర్ అయింది. Sridharan has got a lot of experience in it.

మీకు వున్న రేటింగ్స్‌లో వారు ఏమేమి ప్రాజక్టులు ఎట్లా చేస్తారనే సందేహాలుంటే, మీరు కాంపిటీటివ్ బిడ్డింగ్‌కు పొండి. కాని మన దేశంలో ఎక్స్‌పర్టయిజ్ వుంది, ఆల్‌రెడీ ఎగ్జిక్యూట్ చేసారు. ఢిల్లీ మెట్రో రెయిల్ వారు స్టార్ట్ చేసారు, వారికి డెడ్ లైన్ కూడా ఇచ్చారు. అదే పద్ధతిలో చేయడానికి మన దగ్గర కూడా అవకాశం వుంది. కాబట్టి Put a deadline for it.

ఇక ఆఫీసర్స్ కమిటీ వేసామని అంటున్నారు. ఆఫీసర్స్‌కు ఇగో ప్రాబ్లమ్ ఎక్కువ. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు చెబితే రైల్వే వారు అంగీకరించరు, వారు చెబితే ఇంకొక డిపార్ట్‌మెంట్ వారు ఒప్పుకోరు. ~~ఈ~~ విషయాలకు సంబంధించి బాగా అనుభవం గల ఒక ఆఫీసర్ వుండేవారు. He was co-ordinating. You call him. You make him a member in this. ఆయనను మళ్లీ రైల్వేవారు డెప్యుటేషన్ మీద

తీసుకునిపోయారు. అందువల్ల ఆఫీసర్లు ఇంటరెస్ట్ తీసుకుని బాగా వర్క్ చేస్తే తప్ప ఈ ప్రాజక్ట్ సకాలంలో పూర్తి కాదు కాబట్టి డెడ్ లైన్ పెట్టండి, టైమ్ బౌండ్ షెడ్యూల్ పెట్టండి, ఆ విధంగా అయితేనే పని జరుగుతుంది.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మేము వచ్చి 10 మాసాలైంది. ఈ రిపోర్టును సమగ్రంగా తయారు చేసి అప్పటి ప్రభుత్వానికి సమర్పించింది 2003, ఆగస్టులో. ఆ రిపోర్టు సమర్పించబడిన తరువాత దాదాపు సంవత్సర కాలం పాటు వారు అధికారంలో వున్నారు. డిమాలిషన్స్ లేనపుడు, ప్రాజక్ట్ రిపోర్ట్‌ను వారు దగ్గరుండి మానిటర్ చేసి తయారు చేయించినపుడు, మరి పెద్దలు దేవేందర్ గౌడ్ గారు ఈ ప్రాజక్ట్‌ను ఎందుకు అమలు జరపలేదో నాకు అర్థం కావడం లేదు. ఇప్పుడు చెయ్యడానికి మాకేమీ అభ్యంతరం లేదు. ఈ ప్రాజక్ట్ ప్రాధాన్యతనూ, అవసరాన్నీ గుర్తించాము కాబట్టే ముఖ్యమంత్రి గారు శ్రీధరన్ గారిని పిలిపించి ప్రెజెంటేషన్స్ తీసుకున్నారు.

ఉ.10.20

విదేశాల వారికి అంటే మలేషియాకి మేము ఇవ్వలేదు. వారితో ప్రజెంటేషన్ కూడా జరగలేదు. వారు వస్తానని అంటున్నారు. జపాన్, జర్మనీ వారు కూడా చేయవచ్చు. వారందరూ వచ్చిన తరువాత మొదట ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ జరగలేదు కాబట్టి గత ప్రభుత్వ కారణాలు ఉన్నాయి. అలా కాకుండా అనుభవం కలిగిన అధికారులతో ఒక సమగ్రమైన పరిశీలన చేయించి ప్రజంటేషన్ చేసి త్వరగా అమలుచేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. ముఖ్యమంత్రి దీనిని త్వరగా తీసుకొని ఆలోచించాలని అనుకుంటున్నారు. అధికారులని అంటున్నారు. అధికారులు మిస్‌లీడ్ చేస్తే ఎవరు అంగీకరిస్తారు. అధికారుల మీద ఆపాదించవలసిన అవసరం లేదు. అధికారులకు దీనికి సంబంధం లేదు. గత ప్రభుత్వం ఎందుకు అంటిపెట్టుకున్నారొ తెలియదు. మా ప్రభుత్వం ఈ సమస్యను అతి త్వరలో మెటీరియలైజ్ చేసి ఈ ప్రాజెక్ట్‌ను సామర్ధ్యం కలిగిన వారికి అప్పగించే ఉద్ధేశ్యంతో ఈ క మిటిని గౌరవ ముఖ్యమంత్రిగారు వేయడం జరిగింది. తప్పకుండా త్వరలోనే దీనిని మెటీరియలైజ్ చేసి ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ప్రభుత్వానికి ఏ విధమైన అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డిః గత ప్రభుత్వం అమలు చేయలేదని వారిని అక్కడ కూర్చోబెట్టడం జరిగింది. మంత్రిగారు చెప్పింది నా వద్ద రిపోర్ట్ ఉంది. పంపిస్తాను చూడమనండి. మలేషియా వారు వస్తున్నారు. వారి గురించి ప్రెస్‌వారు ఏమి వ్రాయడం జరిగిందనేది ఉంది. ముఖ్యమంత్రిగారిని సిటీ యం.యల్.ఏలు, యం.పిలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయమనండి. ఆ సమావేశంలో అధికారులు మిస్‌గైడ్ చేస్తున్నారో, లేదో మేము తెలియచేస్తాము. మా అనుభవాలు తెలుపుతాము.

మిస్టర్ స్పీకర్ః మీటింగ్ ఏర్పాటు చేయండి.

శ్రీ కోనేరు రంగారావుః సిటిలో ఉన్న యం.యల్.ఏలు, యం.పిలతో ఇంకా బాధ్యత కలిగిన వారితో మాట్లాడినా నాకు అభ్యంతరం లేదు. మీటింగ్ ఏర్పాటు చేస్తాము.

## కడప జిల్లా నుండి ఇసుక అక్రమ రవాణా

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం:170-బి(2733-కె)

శ్రీ జి. వీరశివారెడ్డి (కమలాపురం )- గౌ. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) కడప జిల్లాలోని కొన్ని క్వారీల నుండి ఇసుకను అక్రమంగా తరలించే విషయం గురించి నిఘా, అమలు శాఖ విచారణ జరిపిన విషయం వాస్తవమేనా?

ఆ) క్వారీవారీగా అక్రమంగా తరలించిన ఇసుక పరిమాణంక ఎంత? దీనివల్ల ప్రభుత్వానికి వాటిల్లిన నష్టం ఎంత?

ఇ) రెవెన్యూ రికవరి చట్ట ప్రకారం, సంబంధిత వ్యక్తుల నుండి ఈపైకాలను తిరిగి రాబట్టడం జరుగుతుందా?

ఈ) ఈ ప్రాంతాలలో ఇసుక త్రవ్వకాన్ని క్రమబద్ధం చేసి, ప్రభుత్వానికి వాటిల్లే భారీ నష్టాన్ని నివారించేందుకు తీసుకోదలచిన చర్యలు ఏమిటి?

**పంచాయతీరాజ్ శాఖా మంత్రి (శ్రీ జె.సి. దివాకర రెడ్డి):**

అ) అవునండి

ఆ) చెన్నముక్కపల్లి శాండ్ రీచ్ నురి 30,600 క్యూబిక్ పరిమాణంలో ఇసుకను అక్రమంగా త్ర వ్వి, తరలించినట్లు కనుగొనడమయింది. ఇందులో రూ.9.18 లక్షల మేరకు సీనరేజి ప్రమేయం ఉంది. సాధారణ సీనరేజి పైకం రూ. 9.18 లక్షలు ప్లస్ పదింతలు పెనాల్టి క్రింద రూ.91,80,000 మొత్తం రూ.1,00,98,000 పైకాన్ని సంబంధిత కాంట్రాక్టరుపై విధించడమయింది. ఇతర ప్రదేశాల నుండి ఎటువంటి అవకతవకలను కనుగొనడం జరగలేదు.

ఇ) నిఘా, అమలు శాఖ నివేదిక ఆధారంగా, సదరు మొత్తాన్ని రాబట్టడం కోసం కాంట్రాక్టరు శ్రీ ఎల్. శివారెడ్డికి డిమాండ్ నోటీస్‌ని కడపజిల్లా పంచాయితీ అధికారి ఇప్పటికే జారీ చేశారు.

ఈ) ఇసుక వేలం పాటలను నిర్వహించడం జరిగింది. ఇసుక వేలం పాటల నుండి రూ.1.54 కోట్ల మొత్తాన్ని పొందడమయింది. కడప జిల్లాలోని కొన్ని పరిశ్రమలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. నిఘా బృందాలను ఏర్పాటు చేయడమయింది. ఆకస్మిక దాడులను నిర్వహించడం జరుగుతున్నది. ఈ విధంగా అక్రమమైన రీతిలో ఇసుకను తరలించే వారి నుండి రూ.3.30 లక్షలను వసూలు చేయడమయింది.

శ్రీ జి. వీరశివారెడ్డి: కడప జిల్లాలో కొన్ని రోజులుగా టెండర్స్ జరగలేదు. ఆ కాలంలో, ఇసుక విచ్చలవిడిగా తరలించడం జరిగింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు చెన్నముక్కపల్లి రీచ్ ఒక్కటే ఎందుకు ఎంక్వయిరీ చేశారు. మిగతా రీచ్‌లలో కూడా ఎంక్వయిరీ చేశారా? టెండర్స్ జరపకుండా కాలహరణం చేయడానికి కారణం ఏమిటి? ఇది కడప జిల్లాలోనే కాదు. ఇసుక తరలించేందుకు కొన్ని మాఫియాలు రాష్ట్రం మొత్తం మీద తయారయి పక్క రాష్ట్రాలకు ఇసుక రవాణా చేయడం జరుగుతోంది. టెండర్స్ జరపకుండా ఈ ఇసుకను విచ్చలవిడిగా తరలించడం జరిగింది. భూగర్భ జలాలు నిలచిపోవడమేకాకుండా రకరకాల ఇబ్బందులు కూడా వస్తూనే ఉన్నాయి కడప జిల్లాలో చాలా కాలంగా టెండర్స్

పిలవలేదు. దానికి కారణం ఏమిటి? ఆ సమయంలో ఈ చెన్నముక్కపల్లి క్వారీనే కాదు. ఇంకా ఎక్కువ క్వారీలలో జరిగింది. ఎంక్వయిరీ జరిపిస్తే ఎక్కువ మొత్తంలో వస్తుంది. శివారెడ్డిగారికి రు.1.99 కోట్లకు నోటీస్ ఇచ్చారు. ఇప్పటికి నాలుగు నెలలయింది. ఏ రెవెన్యూ ఆక్ట్ ప్రకారంగా ఆ మొత్తాన్ని వసూలు చేస్తారు. ఎలా రాబడతారు? ఇంత జాప్యం జరగడానికి కారణం ఏమిటి?

శ్రీమతి కె.ప్రభావతమ్మ (రాజంపేట): ఇసుక తీయడంవల్ల భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయనేది పెద్ద సమస్యగా తయారయింది. ఈ సమస్య నుండి బయటకు రావాలంటే, రోబో ఇసుకని ఇంట్రడ్యూస్ చేయాలని అనుకుంటున్నారు. జిల్లాకు ఒకటి, రెండు అలాంటి ఇండస్ట్రీస్ ప్రారంభిస్తారా? చేయగలిగిన వారుంటే చేస్తారు. చేయలేని చోట ముందుకు రానప్పుడు ప్రభుత్వం సుమోటో అలాంటి ఇండస్ట్రీస్ కోసం ప్రయత్నం చేస్తుందా? మంత్రిగారు టెండర్స్ పిలిచామన్నారు. నిజమే. మా జిల్లాలో టెండర్స్ పిలిచారు. కొన్ని గ్రామాలలో , ఈ గ్రామాల మధ్య నుండి పోయే ఇబ్బందులున్నాయి. అలా ఉన్నప్పుడు గ్రామంలో రాత్రి పూట ఈ ట్రాక్టర్సలలో ఇసుక తోలుతారు. అటువంటి పరిస్థితి తమకు తెలుసు. మా వైపు గ్రామాలలో రాత్రిపూట ఎండా కాలంలో పిల్లలూ, పెద్దవారు అందరూ బయట పడుకుంటారు. అలాంటప్పుడు గ్రామం మధ్యలో పోయే క్వారీలు టెండర్లు పిలిచినాకానీ ఇబ్బందే. టెండర్స్ పిలిచినాకానీ డిస్టర్బెన్స్ ఎందుకు? అలాంటి ఇబ్బంది ఉన్న క్వారీలను క్యాన్సిల్ చేసే ఆలోచన ఏదయినా ఉందా, వారి నోటీస్‌కి వస్తే చేస్తారా?

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: అన్ని ప్రాంతాలలోనూ సమస్య ఉంది. ప్రత్యేకంగా కడప జిల్లాకు సంబంధించింది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: శివారెడ్డిగారు ఇప్పటికే రెండు సార్లు కోర్ట్‌కి వెళ్లారు. దాని వల్ల కొంత ఆలస్యం జరిగింది. అక్కడ ఎంత జరిగిందనేది మరొకసారి నిర్ధారణ చేసుకోవలసిన అవసరం ఉంది. దాని మీద తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కి లెటర్ వ్రాయడం జరిగింది. 15వ తేదీన అంటే మొన్ననే వారి నుండి సమాధానం వచ్చింది. ఇది ఖచ్చితంగా వసూలు చేయడం జరుగుతుంది. అప్పటికీ నోటీస్ ఇస్తాము. వారు మర్యాదగా కడితే ఫరవాలేదు. లేకుంటే, ఆర్.ఆర్.ఏ ప్రకారం వసూలుచేయడం జరుగుతుంది. దానిలో నిర్లక్ష్యం ఏ మాత్రమూ చేయడం జరగదు. ఆ ప్రాంతాలలో చాలా చోట్ల టెండర్స్ పిలిచాము. ఇక రెండవది, గ్రామాలలో దారి ఎక్కడ ఉంటే ఇసుక లారీలు ఆ విధంగా పోతాయి. టెండర్స్ వేసి క్వారీ చేయడానికి ప్రభుత్వం నుండి వారు అనుమతి తీసుకొని చేస్తారు. అభ్యంతరం ఏమయినా ఉంటే, అక్కడున్న పోలీసు ఆఫీస్‌వారికి తెలియచేస్తే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. ప్రజలకు అనుకూలమైన పద్ధతిలో చేయాలనేది మా ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. రోబో ఇసుక గురించి చెప్పారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఎక్కడ ఇసుక బయటకు పోరాదు, తీసుకోరాదుఅనే ఉద్దేశ్యంతో ఉంది. రోబో ఇసుకను ఎంకరేజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఫ్యాక్టరీ విషయం ఇప్పటికి మా ఆలోచనలో లేదు.

ఉ.10.30

శ్రీ కె.పార్థసారథి (ఉయ్యూరు) :- అధ్యక్షా, కృష్ణా జిల్లాలో అనేక ఇసుక క్వారీలు ఉన్నాయి. ఈ ఇసుక బిజినెస్‌లో సిండికేట్లు చొరబడి, ప్రభుత్వాన్ని, కోర్టులను తప్పుదారి పట్టించి, స్టే ఆర్డర్స్ తెచ్చుకొని, వారికి కావాల్సిన క్వారీలను తీసుకొంటున్నారు. వారికి లాభాలు వచ్చేట్లు పనిచేస్తున్నారు. కొన్ని క్వారీలను, ఈ సిండికేట్లు కావాలని మూసివేసి, వారికి లాభాలు వచ్చే విధంగా ఒకటి రెండు క్వారీలను నడుపుతున్నారు. దీని

వల్ల లేబర్, బలహీన వర్గాల వారు అన్యాయానికి గురౌతున్నారు. అటువంటి స్టే ఆర్డర్స్ వచ్చిన చోట, ఆ గ్రామాల్లోని లేబర్ సొసైటీలకు, ఆ క్వారీలను మంత్లీ బేసిస్‌పై, క్వార్టర్లీ బేసిస్‌పై గానీ ఇచ్చే పరిస్థితి ఉందా?

శ్రీమతి పి.అరుణ(గజపతినగరం ) :- అధ్యక్షా, మా విజయనగరం జిల్లా చన్నంకి పేట గ్రామం దగ్గర రెండున్నర ఎకరాలు లీజ్‌కి తీసుకొని, మంత్రిగారి సహకారంతో రోజుకు రెండు వందల లారీల ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మాట వాస్తవం. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా. వస్తే ఏమి చర్యలు తీసుకొన్నారు. విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి జిల్లాలకు రోజూ ఇక్కడ నుండి ఇసుక తరలిపోతోంది. పత్రికల్లో మంత్రి గారి పేరు కూడా వచ్చింది. ఈ విధంగా మంత్రిగారే స్వయంగా చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. మంత్రి గారు సభలో లేరు. దీనిపై ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను.

MR.SPEAKER : This is a complicated subject. అవినీతి గురించి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య ఉంది కాబట్టి If you could elaborately reply, it will satisfy all the Members.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, కృష్ణా జిల్లా గురించి చెప్పారు. సిండికేట్ అవుతున్న మాట వాస్తవం. అలా సిండికేట్ కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులందరిపై ఉంది. కేవలం ప్రభుత్వంపైనే పరిమితి పెడితే లాభం లేదు. సిండికేటై ముందుకు సాగనీయకుండా చేశారంటే అది మా దృష్టికి తీసుకురండి. ప్రభుత్వం యాక్షన్ తీసుకొంటుంది.

(అంతరాయం)

సిండికేట్ అయినట్లు ప్రభుత్వం దృష్టికి తెస్తే ప్రభుత్వం క్యాన్సిల చేసి మరోసారి విస్తృతమైన ప్రచారంలోకి తీసుకు వచ్చి ఆ టెండర్లను కొనసాగించడం జరుగుతుంది. ఆ రకంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే కాదు, మనందరిపైనా ఉందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- మంత్రి గారి సమాధానం వినండి. Listen to his reply. You have to listen. Let the Hon'ble Minister complete.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- అధ్యక్షా, ఎవరూ రాని పక్షంలో లేబర్ సొసైటీలకు ఇవ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. కానీ పోటా, పోటి ఉన్నప్పుడు లేబర్ సొసైటీలకు ఇవ్వడం కరెక్టు కాదు. ప్రభుత్వ బొక్కసానికి డబ్బు రావాల్సిన అవసరం ఉంది. వీలైనంత వరకు టెండర్లపైనే వెళతాము. ఎక్కువగా ఎవరూ రాని పక్షంలో లేబర్ సొసైటీలకు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అరుణ గారు చెప్పిన అంశంపై పూర్తి సమాచారం ఆమె ఇస్తే, యింక్వైరీ చేయించడానికి నాకు ఎట్టి అభ్యంతరం లేదు. మంత్రే కాదు, ఎవరు ఉన్నా జోక్యం చేసుకొని ప్రభుత్వం తగు న్యాయం చేస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. వీరశివారెడ్డి :- అధ్యక్షా, చిన్నముక్క పల్లి స్యాండ్ రీచ్ ఎంక్వైరీలో రూ. ఒక కోటి 80లక్షల రూపాయలు కాంట్రాక్టర్ల దగ్గర నుండి వసూలు చేయడానికి తీసుకొన్నారు. మిగతా క్వారీల విషయంలో ఈ

టెండర్లు జరగని కాలంలో అక్రమంగా తరలించిన ఇసుక నిమిత్తం, ఆ కాంట్రాక్టర్ల నుండి వసూలు చేస్తారా? రోబోస్యాండ్ ని ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కాంట్రాక్టు పనులకు ఈ రోబో స్యాండ్‌ని ఖచ్చితంగా తీసుకోవాలని ఖచ్చితమైన నిబంధన పెడుతున్నారా? ప్రభుత్వం తరఫున ఈ నిబంధనను విధించడం వల్ల, ఈ ఇసుక క్వారీల నుండి అక్రమంగా తరలిపోకుండా ఉంటుంది. రోబో స్యాండ్ ఉపయోగించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందా? కాంట్రాక్టర్లు, చిత్తూరు, కడప జిల్లాల నుండి ప్రక్క రాష్ట్రాలకు తరలిస్తూ, మాఫియా గ్యాంగులుగా తయారౌతున్నారు. ఇసుక అక్రమంగా తరలిపోకుండా ఉండడానికి, చెక్‌పోస్టులు పెట్టడం వల్ల లాభం లేదు. చెక్‌పోస్టుల్లో మామూళ్లు ఇచ్చి తీసుకు వెళుతున్నారు. .

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న. రైల్వే బ్రిడ్జీలు, కల్వర్టుల ప్రక్కన ఒక కి.మీ. ఇటు, ఒక కి.మీ. అటు ఇసుక తరలించరాదని స్పెసిఫిక్ జి.ఓ. ఉందా? లేదా? ఈ స్ట్రక్చర్స్ ఎక్కడైతే ఉంటాయో అక్కడ ఈ ఇసుక ఎక్కువగా అక్యుమిలేట్ కావడానికి అవకాశం ఉంటుంది. ఈ స్ట్రక్చర్స్ దగ్గర నుండి ఇసుకను అక్రమంగా తరలించడం వల్ల, నదీ ప్రవాహం వచ్చినప్పుడు, ఎక్కువగా వచ్చే నీటి వల్ల కోతకు గురై, అక్కడున్న ఫౌండేషన్స్ పాడైపోయి, భవిష్యత్తులోప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ స్ట్రక్చర్స్ కాపాడడానికి ఏమీ చేస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై ఏమి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, స్పెసిఫిక్ రూల్ ఉన్నాయా అని ప్రతాపరెడ్డి గారు అడిగారు. స్ట్రక్చర్స్ ఉన్న చోట నుండి అక్రమంగా ఇసుక రవాణా చేయడం చాలా దురదృష్టకరం. అలా జరిగితే, సంబంధిత వివరాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా కఠినమైన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. వీరశివారెడ్డి గారు, ఇతర సభ్యులు చెప్పినట్లు, ఎక్కడైనా, అక్రమంగా ఇసుక క్వారీ జరుగుతోందని స్పెసిఫిక్‌గా చెపితే యింక్వైరీ చేయించడానికి అభ్యంతరం లేదు. వాస్తవానికి అక్రమ రవాణాలు గత ప్రభుత్వం ఉన్నప్పుడే, అధికారం ఉందికదా అని దుర్వినియోగం చేసుకొన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత జరగడం లేదు. సభలో ఉన్న శాసనసభ్యులంతా ఎక్కడైనా అక్రమంగా ఇసుక క్వారీ మరియు రవాణా జరుగుతోందని స్పెసిఫిక్‌గా చెపితే వెంటనే యాక్షన్ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ వి. నరేంద్రరెడ్డి (మహబూబాబాద్):- రైతాంగానికి గిట్టుబాటుధరలపై ఇంతకు ముందు కూడా చర్చించాము. ఈ నెల రోజుల నుండి శాసనసభలో ఏమి మాట్లాడినా అది శాసనసభ వరకే పరిమిత మౌతోంది. రైతాంగానికి గిట్టుబాటు ధర వచ్చే పరిస్థితి లేదు. ఈనాడు, పత్తి, మిర్చి, పొగాకు, షుగ ర్‌కేన్, టర్మరిక్ మొదలైన పంటల విషయంలో గిట్టుబా ధర లేకుండా, రైతాంగం ఇబ్బంది పడుతోంది. వ్యవసాయ మంత్రి గారు ఢిల్లీ వెళ్లి వచ్చారు. వీటి కొనుగోలు విషయమై, వెంటనే మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఎంటర్ అవుతాయని చెప్పారు. సి.సి.ఐ. కూడా 25ఎమ్.ఎమ్. కాటన్‌ని కొంటుందని చెప్పడం జరిగింది. ఇలా మాటలు చెప్పుకొంటూనే ఈ నెల రోజులు గడిచిపోయాయి.

ఉ. 10.40

ఎక్కడా కూడా గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతాంగానికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఈ రోజు కాటన్ రేట్ రూ. 1500 లోపుకు పడిపోయింది. మిర్చి ధర కూడా 50 శాతం పడిపోయింది.

టొబాకో ధరలు ప్రస్తుతం రూ. 52 ఉంటే మార్కెటులో రూ. 40 లకు పడిపోయింది. ఏ పంటకు చూసినా సరైన ధర లేక రైతాంగం నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఈనాడు ఉంది. ఈ విషయమై మనం ఇక్కడ ఎన్నో సార్లు చర్చించడం జరిగినప్పటికీ , ఏదో మాటలు చెబుతున్నారు తప్ప స్పష్టమైన హామీ ఇవ్వడం లేదు. చెప్పిన మాటలు ఇప్లిమెంట్ కావడం లేదు. ఖచ్చితంగా నా ఫెడ్ ఎప్పుడు ఎంటర్ అయ్యేదీ, మార్క్ఫెడ్ ఎప్పుడు ఎంటరయ్యేదీ , టిసిఐ ఎప్పటి నుంచి కొంటుందనే విషయాలను ఈ రోజు తమరు ఇక్కడ స్పష్టంగా చెప్పాలని, హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ విధంగా మీరు మాటలు చెబుతూ ఎన్ని రోజులు కాలం నడిపిస్తారు? రైతాంగం ఇబ్బందులలో ఉంది. టుబాకో విషయంలో కూడా టుబాకో బోర్డు వద్ద రైతాంగానికి చెందిన డబ్బు రూ. 100 కోట్లు ఉంది. అయితే బోర్డు వారు దానిని రైతాంగానికి ఇవ్వడం లేదు. టొమేటో విషయం చూసినట్లయితే మార్కెట్లో దాని ధర కె.జి రూ.5 ఉంది. అయితే రైతులకు మాత్రం 50 పైసలు కూడా గిట్టుబాటు కావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో ఎన్ని రోజులు ఇక్కడ చర్చలు చేసినా ఏవో మాటలు చెబుతున్నారు తప్ప మరొకటి కాదు. రైతాంగానికి మాటలు మాత్రమే చెబుతున్నారు. మంత్రి గారు లేరు ఢిల్లీ వెళ్లారు అంటున్నారు. స్పెసిఫిక్గా సమాధానం మాత్రం చెప్పడం లేదు. ఎన్ని సార్లు చర్చలు జరిగినా ఇప్పటికి కూడా స్పష్టమైన ఇంప్లిమెంటేషన్ లేదన్నది వాస్తవం . మేము ఇక్కడ అడగడం మీరు నోట్ చేసుకున్నామనడం , లేకపోతే చెబుతాం అనడం మాత్రమే జరుగుతున్నది. ఈ రోజు ఖచ్చితంగా ఎప్పటి నుంచి కొంటారు? ఏ ధరకు కొంటారు? అనే విషయాల పై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, వారు జీరో అవర్లో ప్రస్తావన చేశారు. నోట్ చేసుకున్నాము. తప్పకుండా సభ్యులు చెప్పిన దానిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

( తెలుగు దేశం పార్టీ నుంచి అంతరాయం )
( తెలుగు దేశం వారు లేచి నిలబడి ఈ కింది ప్ల కార్డులు ప్రద ర్శించారు. )

' వట్టి మాటలు కట్టి పెట్టండి.'
' దగా మాటలు మానుకోండి ',
' మిర్చి రైతాంగాన్ని ఆదుకోండి ',
' ప్రత్తి పంటకు దళారీల దోపిడీ అరికట్టాలి ',
' దగా రాజకీయాలు మానండి ',
' రైతులపై దళారీల దోపిడీ అరికట్టాలి ' .

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్లో మీరు లేవనెత్తారు ఇంతకంటే ఏమి చేస్తారు? ప్రొసీజర్ మీకు తెలుసు. మీరు చెపుతారు. గవర్నమెంటు నోట్ చేసుకుంటుంది. వ్యవసాయ శాఖకు సంబంధించిన డిమాండ్స్ ఉన్నాయి. చర్చ ఉంది. అప్పుడు మంత్రి గారు సమాధానం చెబుతారు. జీరో అవర్ లో నోట్ చేసుకోవడం మాత్రమే జరుగుతుంది. అది ప్రొసీజర్.
నేను సి.పి ఎమ్ సభ్యులు జె . రంగా రెడ్డి గారికి జీరో అవర్కు అవకాశం ఇచ్చాను. మీరు కూర్చోండి.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, జీరో అవర్‌లో ఒక విషయాన్ని గురించి ప్రస్తావన చేయడం, ప్రభుత్వం నోట్ చేసుకుని తగు విధమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరగడం సంప్రదాయం . ( అంతరాయం )( తెలుగు దేశం సభ్యుల నుద్దేశించి ఒక్క నిమిషం ఉండండి. ) ఈ రోజు ఉదయం నేను అనుకున్నాను. ఏమిటి, ఇంత కాలం మారింది ? సవ్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయని. అధ్యక్షా, ఇక్కడ తమరు చెప్పినట్లుగా ఈ రోజు అగ్రికల్చరల్ డిమాండ్స్‌కు సంబంధించి చర్చకు సమాధానం చెప్పే సందర్భం ఉంది. ఆ సమయంలో తప్పకుండా సమాధానం మంత్రి గారు చెబుతారు. ( టిడిపి నుద్దేశించి ) అప్పుడు కూడా మీకు తృప్తి కలుగకపోతే అప్పుడు ఏ రకంగా మాట్లాడాలో అలా చేయండి. నేను మనవి చేసేది ఒకరి తర్వాత ఒకరు మాట్లాడితే మీరు మాట్లాడే మాటలు మాకు అర్థం అవుతాయి. మేము చెప్పే విషయం మీకు అవగతం చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. అలా కాకుండా జీరో అవర్‌లో మన పద్ధతికి విరుద్ధంగా చేయడం , నిబంధనలకు విరుద్ధంగా చేయడం మంచిది కాదు. రోజూ ఏవో ప్లకార్డులు పట్టుకు వస్తున్నారు. సరే అది మీకు అలవాటు అయిపోయింది. మేము ఏమీ మాట్లాడటం లేదు. జీరో అవర్‌లో కూడా ఇదే ప్రదర్శనా?

( తెలుగు దేశం వారు లేచి నిలబడి తమ సీట్ల నుంచి ఇవతలికి వచ్చి ప్ల కార్డులు ప్రదర్శించారు. )

ఇప్పటి వరకూ సీట్లో ఉండి మాట్లాడు తున్నారు. ఇప్పుడు బయటకు వచ్చి కూడా మాట్లాడుతున్నారు. ఇదొకటా? రోజూ ఆనవాయితీగా రావాలంటే కాదు. రోజూ ఆనవాయితాగా ఇలా మీ ఇష్టం వచ్చినట్లు చేయండి.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. ఈ రోజు అగ్రికల్చర్ డిమాండ్స్ పై రిప్లై ఉంది . జీరో అవర్‌లో ఇంతకంటే ఆన్సరు ఉండదు. ఈ సమస్య ప్రాధాన్యం అనుకుంటే వేరే నోటీసు ఇవ్వండి . ఎలాగూ ఈ రోజు రిప్లై ఉంది. ( అంతరాయం ) జీరో అవర్‌లో మీరు మాట్లాడారు. ప్రక్క వారికి అవకాశం ఇవ్వాలి .

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. వ్యవసాయ శాఖకు సంబంధించి సమస్య ప్రధానమైంది అనుకుంటే వేరే రూపంలో రండి. జీరో అవర్ ప్రొసీజర్ ప్రకారం వారు చెప్పారు. రోశయ్యగారిని చెప్పమన్నారు. వారు చెప్పారు. వారు మాట్లాడిన తర్వాత మళ్లీ మీకు అవకాశం ఇవ్వాలని చెబుతారు. I made the issue very clear. In Zero Hour this is not the procedure. I am sorry. Now Ranga Reddy Garu... You will not get anything more than that. In Zero Hour I cannot set a new precedent. This is not a good practice. Why do you want to create so much of confusion? జీరో అవర్‌లో ఇది పర్మిటబుల్ కాదు. The Government has taken note of it. I called J.Ranga Reddy Garu.

శ్రీ జె. రంగా రెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, ఇది వైద్య ఆరోగ్య శాఖలోని సిబ్బందికి సంబంధించిన సమస్య . ఆ శాఖలోని వివిధ విభాగాలలో 7 వేల మంది పేరా మెడికల్ మరియు నర్సింగ్ సిబ్బందికి సంబంధించిన సమస్య. రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల మంది సిబ్బంది గత నాలుగు సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. 2001-02 జి.ఓ నెం . 217, జిఓ. నెం . 459 పిఎస్‌సి ద్వారా వీరందరికీ కూడా వ్రాత

పరీక్షలు జరిపి నియామకం చేయడం జరిగింది. వీరందరికీ 100 పర్సెంట్ గ్రాస్ శాలరీ ఇస్తున్నారు. టిఎ, డిఎ, హెచ్ఆర్ఎ అన్నీ ఇస్తున్నారు. వీరి మూలంగా ప్రభుత్వానికి అదనపు భారం ఏ రకంగానూ పడటం లేదు. వీరందరినీ రెగ్యులరైజ్ చేయాలని అనేక సార్లు ఈ ప్రభుత్వానికి, అధికారులకు యూనియన్స్ ద్వారా తెలియజేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వారికి హామీ ఇవ్వడం జరిగింది. వీరికి సంబంధించినటువంటి సమాచారం మెమో జారీ చేయడం ద్వారా కూడా ప్రభుత్వం తెప్పించుకోవడం జరిగింది. అయినా వారి సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. అందుచేత 7 వ తేదీ నుంచీ వీరు ఇందిరా పార్కు వద్ద రిలే నిరాహార దీక్ష జరుపుతున్నారు. దానికి కూడా ప్రభుత్వం స్పందించలేదు. ప్రభుత్వం తరపున అక్కడకు పోయి మేము ఖచ్చితంగా వారి సమస్య పరిష్కారం చేస్తామని ఎవరూ హామీ ఇవ్వలేదు. దాని వల్ల ఈ రోజు నుంచి వారు నిరవధిక నిరాహార దీక్ష జరపాలన్న ప్రయత్నంలో ఉన్నారు.
ఉ.10.50

ప్రభుత్వానికి ఆర్థిక పరమైన అదనపు భారం లేదు. కాబట్టి ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు అన్ని భర్తీ చేయాలి. ప్రజలకు వైద్య రంగంలో మరింత సేవలు అందించాలంటే వీళ్లఅందరిని రెగ్యులరైజ్ చేసుకొని ఇంకా ఖాళీగా ఉన్న పోస్టులు కూడా భర్తీ చేసుకోడానికిఅవకాశం వున్నది. 7000 మంది సిబ్బందిని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రైగ్యులరైజ్ చేసుకోవాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ నీయులైన పెద్దలు రోశయ్యగారు ఈ విషయాన్ని తక్షణమే ముఖ్యమంత్రిగారికి తెలియచేసి ఈ ఏడు వేల మందిని రెగ్యులరైజ్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. తగు అయినటువంటి చర్య తీసుకుంటాము.

శ్రీ షేక్ నాసర్‌వలి: అధ్యక్షా, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కొద్ది నెలల క్రితం పిల్లలు అపహరించిన విషయం కనుమరుగు కాకుండానే మళ్లీ కొత్తగా పిల్లల అపహరణ జరిగింది. ఈ విషయం ఈనాడు పేపర్లో చూశాము. గతంలో కిడ్నీలు అమ్ముకోవడం, రక్తం అమ్ముకోవడం, పిల్లల అపహరణ అనేది మనం చూస్తున్నాము. ఈ పిల్లల అమ్ముకోవడం అనేది వాళ్లు దారిద్ర్యంలో ఉండి తల్లిదండ్రులు భరించలేక అమ్ముకొన్న పరిస్థితి చూశాము. గతంలో తల్లికి మాయమాటలు చెప్పి బెడ్ మీద ఉన్న పసిపిల్లలను అపహరించిన పరిస్థితి కూడా మనం గతంలో చూశాము. ఆ యొక్క తల్లిదండ్రులు ఆసుపత్రిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేసినప్పటికి అక్కడ ఉన్న అధికారులు బలవంతంగా తల్లిని డిస్‌చార్జి చేసిన పరిస్థితి చూశాము. నిన్న ఆసుపత్రిలో తోటిగా పనిచేస్తున్న రంగమ్మ అనే అమ్మాయి 13 మాసాల పసికందుని అపహరించి ఆ అమ్మాయి తీసుకొని వెళ్లి , వాళ్ల ఇంటి దగ్గర పెట్టి ఆ పిల్లవాడిని అమ్మకానికి పెట్టిన పరిస్థితి మనం చూస్తున్నాము. ఈ నాడు టి.వి. వాళ్లు ప్రత్యేకంగా దీని మీద మాటు వేసి ఆ యొక్క వ్యవహారాన్ని బయటకు తీసిన పరిస్థితి వున్నది. ఆసుపత్రిలో పనిచేస్తున్న తోటీలే ఇలాంటి దారుణానికి పాల్పడితే, ప్రసవించిన స్త్రీకి దిక్కు ఎవరు అనేది కూడా మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. గతంలో 8మంది పిల్లలను కూడా అమ్మాము, భవిషత్తులో కావాలన్నప్పుడు మేము సప్లయి చేస్తాము అనే దారుణమైన పరిస్థితి ఇవాళ ఉద్యోగులే చేస్తావుంటే రక్షణం ఎవరు అనేది మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. డిపార్టుమెంటు అధికారులను తీసుకొచ్చి ప్రత్యక్షంగా చూపించిన పరిస్థితి కూడా వున్నది. ఇవాళ ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు ఒక బెడ్ మీద ఇద్దరు,

ముగ్గురు పడుకోబెట్టిన పరిస్థితులు ఉన్నాయి, ఈ ఆసుపత్రిని వెయ్యి బడ్స్‌వరకు పెంచుతామని చెప్పినారు. ప్రభుత్వం ఇంతవరకు దాని మీద చర్య తీసుకోలేదు. కాబట్టి గర్భిణీ స్త్రీలకు సరైన సదుపాయాలు కలుగ చేయాలి. స్త్రీ ప్రసవిస్తే ఒక బెడ్ సప్లయి చేయవలసిన అవసరం వున్నది. పిల్లలను అపహరించిన వారి మీద ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని ఇలాంటి పరిస్థితి జరగకుండా యాక్షన్ తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను, తగు చర్యలు కోసం డిపార్టుమెంటుని ఆదేశించడం జరుగుతుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: అవునండీ, మీరు పోయి కూర్చొండి.

శ్రీ వై. రామకృష్ణుడు:అధ్యక్షా, ఇంతకుముందే హౌస్‌లో రైజ్‌చేశాము. గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో మాట్లాడతామని ఆ రోజున హౌస్‌లో వాగ్దానం చేశారు. ఇప్పుడు ఏమైంది అనే విషయం సాయంత్రానికి అయినా జవాబు వస్తుందా? అగ్రికల్చర్ డిమాండ్ వస్తుంది, అప్పుడైన మంత్రిగారిని అస్యూరెన్సు ఇవ్వమనండి. వెంటనే ఇంటర్‌వీన్ కామనండి మార్కెట్టులోకి రైతులకు హెల్ప్ జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: అగ్రికల్చర్ డిమాండ్ వచ్చినప్పుడు మీరు అడగవచ్చు కదా? You know the procedure. I am not disputing the seriousness of the issue. I am talking about the procedure. When the matter is raised in Zero Hour, what is the option with the Government? They will make only a note of it.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వెరీ సీరియస్ ఇస్యూ సైమల్‌టేనియస్‌గా మన ప్రొసీండింగ్సు కూడా జరగాలి, దానికి కోపరేట్ చేస్తాము. గవర్నమెంటు చెప్పినా వారం, 10 రోజుల నుంచి ఎక్కడ కూడా కొనడం లేదు. కనీసం సమాధానం చెబుతారని ఆశిస్తున్నాము. ఇప్పుడు సమాధానం చెప్పకపోయినా అగ్రికల్చర్ డిమాండ్ అప్పుడు సమాధానం చెబుతారా? అపుడైనా కరక్టు రిప్లయి చెప్ప వచ్చు కదా?

మిస్టర్ స్పీకర్: అప్పుడు అడగవచ్చు కదా మీరు, ఇప్పుడు ఈ గొడవ ఎందుకు?

جناب اکبرالدین اویسی - شہر حیدر آباد کی ترقی میں آصف جاہی حکمرانوں کا اہم رول رہا ہے۔ چاہے کوئی بھی مسئلہ ہو جسے کہ پینے کے پانی کے مسئلہ کو حل کرنے کیلئے حمایت ساگر، عثمان ساگر تالاب بنائے گئے - سکندر آباد میں حسین ساگر تالاب بنایا گیا، تعلیم کے میدان میں عثمانیہ یونیورسٹی نظام کے دور حکومت میں بنائی گئی - روزگار کے مسئلہ پر نظام شوگر فیکٹری بنائی گئی ' کاغذ نگر ملز بنائی گئی ' ہائی کورٹ، عثمانیہ دواخانہ، چارمینار دواخانہ اور نمس ہاسپٹل بنایا گیا یہ اُن کا ویژن تھا - شہر حیدر آباد کی ترقی بھی اُسی ویژن کی مرہون منت ہے ۔ حیدر آباد کے اطراف و اکناف میں زمین چھوڑی گئی تھی تاکہ مستقبل میں اُس سے فائدہ اٹھا سکے جہاں آج ہائی ٹیک سٹی قائم کی گئی ۔ بیگم پیٹ ایرپورٹ کا سنگ بنیاد ایک عورت یعنی شہزادی درشہوار نے 1936ء میں رکھا تھا اور اب راجیو گاندھی انٹرنیشنل ایرپورٹ کا سنگ بنیاد بھی ایک عورت شریمتی سونیا گاندھی نے رکھا ہے ۔ ہماری پارٹی اسکا خیر مقدم کرتی ہے ۔ یہ ریاستی مسئلہ نہیں بلکہ سنٹرل گورنمنٹ کا مسئلہ ہے پھر بھی میں آپ کے ذریعہ حکومت سے ایک چھوٹا مطالبہ کرتا ہوں کہ راجیو گاندھی انٹرنیشنل ایرپورٹ میں تین ٹرمینل رکھے گئے ہیں ۔ اسمیں سے ایک ٹرمینل کو نظام میر عثمان علی خان کے نام سے موسوم کیا جائے' جس طریقہ سے بیگم پیٹ ایرپورٹ پر تین ٹرمینل رکھے گئے ہیں اسمیں سے ایک ٹرمینل کا نام این۔ٹی۔آر۔ ٹرمینل رکھا گیا ہے۔ ایوان اسمبلی کی عمارت بھی نظام کی بنوائی ہوئی ہے اگر اس ایرپورٹ میں ایک ٹرمینل نظام کے نام سے موسوم کیا جائے تو اُن کے لئے خراج عقیدت اور انصاف ہوگا ۔ میں ریاستی حکومత سے مطالبہ کرتا ہوں کہ اس سلسلہ میں وہ سنٹرل گورنمنٹ سے سفارش کریں ۔

ఉ.11.00

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను, ఆలోచిస్తాను.

శ్రీ కె. ఈశ్వర్ (మేడారం): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం కోల్‌మైన్ వర్కర్స్ సంక్షేమానికి సంబంధించినది. మన రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలోని నాలుగు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించిన 53 అండర్‌గ్రౌండ్ మైన్స్, 12 ఓపెన్ కాస్ట్ మైన్స్‌లో సుమారు 92 వేలమంది కార్మికులు, అదేవిధంగా దేశవ్యాప్తంగా 5 లక్షలమంది కోల్‌మైన్ వర్కర్స్‌కు సంబంధించి 7వ వేతన ఒప్పందం జరగవలసి ఉన్నది. ఈ 7వ వేతన ఒప్పందం 01-07-2001 నాటికి అమలుకావలసిన ఉన్నప్పటికీ, 43 నెలలు గడచినప్పటికీ ఇప్పటివరకు అమలుకాలేదు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర అవసరాలు పెరుగుతున్నప్పటికీ కార్మికులయొక్క వేతనాలు పెరగకపోవటంవలన కార్మికులు ఆందోళనకు గురవుతున్నారు. మైన్ వర్కర్స్‌కు సంబంధించి ఒక ప్రత్యేకత ఉన్నది. దేశంలో అనేక రంగాలలో కార్మికులు పనిచేస్తున్నప్పటికీ కోల్ మైన్ వర్కర్స్ ప్రత్యేకంగా అండర్‌గ్రౌండ్‌లో, దాదాపు 5 నుండి 10 కిలోమీటర్ల భూగర్భంలోదిగి అత్యంత కష్టతరమైన పనులు నిర్వహించేవారు. దీనివల్ల వీరు తరచు యాక్సిడెంట్లకు గురై నిత్యం 5, 10 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. అటువంటి వీరికి వేతన సవరణ జరగవలసిన ఉన్నది. ప్రత్యేకంగా మీ దృష్టికి తీసుకువచ్చే విషయం ఒక్కటే. మన రాష్ట్రంలో ఈ వేతన ఒప్పందం కోసం సింగరేణి కాలరీస్ కంపెని కోల్ మైన్స్ వర్కర్స్ సమ్మె చేయకుండా, ఆందోళన చేయకుండా ఏ రోజూ అగ్రిమెంట్ కాలేదు. 4వ వేజ్‌బోర్డ్‌కు సంబంధించి 8 రోజులు, 5వ వేజ్‌బోర్డ్‌కు సంబంధించి 12 రోజులు, 6వ వేజ్‌బోర్డ్‌కు సంబంధించి 16 రోజులు సమ్మె జరిగిన తరువాతగాని అగ్రిమెంట్ జరగలేదు. అగ్రిమెంట్ చేస్తున్నప్పటికీ కార్మికులను కష్టపెడుతూ కంపెనీ నష్టపోతున్న పరిస్థితులు జరుగుతూ వస్తున్నాయి. ఈసారైనా ఆవిధంగా జరగకుం డా చూడాలి సభను, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈసారి ఎలాంటి స్ట్రైక్స్ జరగకుండా ప్రభుత్వానికిగాని, కంపెనీకిగాని,

కార్మికులకుగాని నష్టం వాటిల్లకుండా ఈ అగ్రిమెంట్ జరగాలని కోరుతున్నాను. 1995వ సంవత్సరంలో 5వ వేతన ఒప్పంద సమయంలో, కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో చాలామంది కార్మిక నాయకులను అరెస్ట్‌చేసిన సందర్భంలో ఆనాడు ఉన్న శాసనసభలోని అన్ని పార్టీలవారు పార్టీలకు అతీతంగా కోల్‌మైన్ వర్కర్స్‌యొక్క వేతన ఒప్పందాన్ని వెంటనే అమలుచేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి సిఫారసుచేయటం జరిగింది. ఈరోజు కూడా అదేవిధంగా చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దాదాపు ఆరు లక్షలమంది కార్మికులతో కూడిన ఈ కోల్ మైన్ వర్కర్స్ సమస్య విషయంలో ఈ సభ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రప్రభుత్వానికి నివేదించాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి: గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను, పరిశీలిస్తాను.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, ఇది చాలా కీలకమైన సమస్య, మైక్ కట్ చేయవద్దు. జూనియర్ సివిల్ జడ్జెస్/జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్స్‌కు మార్చ్ 14వ తేదీన ఒక ఎగ్జామినేషన్ పెట్టారు. 89 మంది క్యాండిడేట్స్‌ను జడ్జెస్‌గా సెలెక్ట్ చేశారు. సెలెక్షన్ లెటర్స్ వచ్చి 7 నెలలు అయినప్పటికీ యాంటిసిడెంట్స్, వెరిఫికేషన్ పేరుతో అట్లే ఉండిపోయారు. వారిని రిక్రూట్‌చేయటంలేదు. అటు మెజిస్ట్రేట్ పని చేయలేరు, ఇటు వకీలు పని చేయలేరు. మెజిస్ట్రేట్ పోస్ట్స్ చాలా వేకెంట్‌గా ఉన్నాయి కాబట్టి దయచేసి వెంటనే జి.ఓ. ఇప్పించి రిక్రుట్ చేయించండని మీద్వారా మనవిచేస్తున్నాను. సుప్రీంకోర్టు జడ్జెస్ విషయానికి వస్తే ఒరిస్సావంటి చిన్న రాష్ట్రంనుండి ఎక్కువమంది జడ్జెస్ ఉండగా ఆంధ్రప్రదేశ్‌వంటి పెద్ద రాష్ట్రంనుండి తక్కువ మంది జడ్జెస్ ఉన్నారు. ఈ విషయమై ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. హైకోర్ట్‌లో కూడా వేకెన్సీస్ చాలా ఉన్నాయి. వాటిని ఫిల ప్ చేయించండని మీతో మనవిచేస్తున్నాను. వకీలుల విషయానికి వచ్చినప్పుడు వారిలో చాలామంది పరిస్థితి దయనీయంగా ఉన్నది. ప్రాక్టీస్‌లేకుండా, పనిలేకుం డా చాలామంది ఉన్నారు. చిన్న మఫసిల్ కోర్టులో కానీయండి, జిల్లా కోర్టులో కానీయండి, హైకోర్ట్‌లో కానీయండి ప్రభుత్వం సబ్సిడి రేట్లమీద ఇళ్ల పట్టాలు ఇవ్వటానికి ప్రయత్నించాలని మీద్వారా మనవిచేస్తున్నాను. ముఖ్యంగా జూనియర్ సివిల్ జడ్జెస్/జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్స్‌కు ఒక సంవత్సరం మూడు దినాలక్రింద ఎగ్జామ్ జరిగితే ఇన్ని రోజులపాటు సెలక్షన్ ఆపటం సరి కాదు. వెంటనే యాంటిసిడెంట్స్ తెప్పించి ఒక నెల రోజుల లోపు పోస్టింగ్స్ ఇప్పించాలి. ఎక్కడైతే వేకెన్సీస్ ఉన్నాయో వాటిని ఫిలప్‌చేయాలి. వేకెన్సీస్ ఉండటంవలన ఈనాడు జుడిషియల్ అడ్మినిస్ట్రేషన్ సరిగా పనిచేయటంలేదు. ఈనాడు జుడిషియల్ ఇంపార్టెన్స్ మనందరకు తెలిసిపోయింది. జార్ఖండ్ విషయంలో జడ్జిమెంట్ చూసిన తరువాత సోమనాథ్ ఛటర్జీగారు ఏదైతే స్టాండ్ తీసుకున్నారో దానిని నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంగా మెట్‌పల్లిలో ఒక సబ్‌కోర్టు ఇప్పించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను, పరిశీలిస్తాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మెదక్ జిల్లా కేంద్రం సంగారెడ్డి మునిసిపాలిటీలోని ప్రజలు మంచినీటి సమస్యవల్ల అనేక రోజులనుండి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో మా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు 2003 నవంబర్‌లో ఈ మునిసిపాలిటీకి హడ్కోనుండి రూ.6.30 కోట్లు శాంక్షన్ చేశారు. అదేవిధంగా సంగారెడ్డి పురపాలకసంఘంనుండి రూ.2.70 కోట్లు శాంక్షన్ అయినది. మొత్తం కలిపి రూ.9

కోట్లు మంచినీటి ప్రాజెక్ట్ కొరకు శాంక్షన్ చేయటం జరిగింది. ఆ తరువాత ఎలక్షన్ కోడ్ రావటంతో టెండర్ అయిన తరువాత ఆ పనులు ఆగిపోయాయి. ఈరోజుకు 10 నెలలు అయినది. ఇది మీ ప్రభుత్వంలో శాంక్షన్ అయినది కాదు. పది నెలలనుండి మునిసిపల్ మహిళా ఛైర్మన్ కాలుకు బలపం కట్టుకుని మునిసిపల్ మినిస్టర్ చుట్టూ, అధికారుల ఇళ్ల చుట్టూ తిరిగి నేను పనులు ప్రారంభించుకుంటాను, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఈ రూ.9 కోట్లు శాంక్షన్ అయ్యాయి కాబట్టి అనుమతి ఇవ్వండి అని కోరటం జరిగింది. సంగారెడ్డిలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది. గత పది నెలలనుండి ఆమె ప్రభుత్వ అధికారులచుట్టూ తిరుగుతున్నప్పటికీ, నేను, దత్తాత్రేయగారు, స్థానిక ఎమ్.ఎల్.ఎ. మంత్రితో మాట్లాడినప్పటికీ పనులు ప్రారంభించలేదు. టెండర్ అయినది. కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారు. డబ్బులు సిద్ధంగా ఉన్నాయి. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌వారు వాటర్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు. అయినప్పటికీ ఎందుకు ఆ పనులు ప్రారంభించటంలేదు? గత నాలుగు రోజులుగా మునిసిపల్ మహిళా ఛైర్మన్, ఒక ఆడపడచు ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నది. శాంతిభద్రతలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఏర్పడింది. ఆమె ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ తలెత్తుతుంది. వెంటనే అధికారులను ఆదేశించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం చేయవలసినది ఏమీలేదు. కాంట్రాక్టర్, వాటర్, డబ్బులు అన్నీ సిద్ధంగా ఉన్నాయి. ఆ పైప్‌లైన్ నిర్మాణం చేసుకోవటానికి వెంటనే అధికారులను ఆదేశించి అనుమతి ఇప్పించాలి. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని ఇది చాలా అవసరం. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నటువంటి మునిసిపాలిటీలపై ఈరకంగా అనవసరంగా వేధించటం తగదు. ఇది చాలా అన్యాయం. ★★*

MR. SPEAKER: No remarks will go on record.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. నాకు తెలిసినంతవరకు ఈ విషయం మంత్రిగారు మాట్లాడుతూనే ఉన్నారు. ఇది మంత్రిగారి దృష్టిలో ఉందని తెలియచేస్తున్నాను.

MR. SPEAKER: Members are advised that in Zero Hour an opportunity is given to raise the matters of immediate importance. ఆ సమయంలో సబ్జక్ట్‌కు పరిమితమైతే బెటర్. అలాకాకుండా అటువైపునుండి, ఇటువైపునుండి ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటే జీరో అవర్ పర్పస్ సర్వ్ కాదు. I just want to remind the honourable members that they should stick to the procedure adopted. ఆ సమయంలో అన్నీ చెబుతానంటే ప్రొసీజర్‌కు వ్యతిరేకంగా ఉంటుంది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: నేను ఒక్క ఆరోపణ కూడా చేయలేదు సర్. నేనేమి చేశాను సర్? నావద్ద రికార్డ్స్ ఉన్నాయి. నేను ఆరోపణలు చేయలేదు.

ఉ.11.10

---

* Expunged as ordered by the Chair

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని, ప్రగతి రథం వేగంగా పరుగులు పెట్టిందని ఎన్నో విధాల వాదిస్తున్నారే..... ఇది పురోగతా లేక అధోగతా అని నేను వారిని ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే గత ప్రభుత్వ కాలంలో కొన్ని జూనియర్ కళాశాలల్లో హెచ్ ఇ సి గ్రూపులు ప్రవేశపెట్టారు. అయితే అధ్యక్షా, కాలేజీలకేమో బిల్డింగులు లేవు. సబ్జెక్టులకేమో లెక్చరర్లు లేరు. ఇదేనా వారు సాధించిన ప్రగతి...... ? పురోగతి...? అని నేనడుగుతున్నాను. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయమేమంటే...... సివిక్స్‌కు సంబంధించిన లెక్చరర్లను హిస్టరీ చెప్పమన్నారు. హిస్టరీకి సంబంధించిన లెక్చరర్స్‌ను సివిక్స్ చెప్పమన్నారు. హిస్టరీ అంటే చరిత్ర. సివిక్స్ అంటే పౌర శాస్త్రం. సివిక్స్ లెక్చరర్లను హిస్టరీ చెప్పమంటే, అదేవిధంగా హిస్టరీ లెక్చరర్లను సివిక్స్ చెప్పమంటే ఎట్లా చెబుతారు? దీని గురించి మీరే ఆలోచించాలి. అంటే వారు చేసిన పనుల్లో చిత్తశుద్ధి లేదు కనుకే వారు చరిత్ర గతిని మార్చడం కాదు..... వారి చరిత్రే మారిపోయిందని నేను చెబుతున్నాను. మనిషి మనుగడకు కళ్లు ఎంతో అవసరం. గవర్నమెంటు మనుగడకు కూడా విద్య, వైద్యం రెండూ కళ్ల లాంటివి. మాస్టర్స్ డిగ్రీ చేసి ఉద్యోగాలు లేనివారెందరో వున్నారు కనుక దయచేసి ఏ సబ్జెక్టుకు సంబంధించి ఆ సబ్జెక్టు లెక్చరర్లను త్వరగా రిక్రూట్ చేయాలని, గత ప్రభుత్వం చేసిన తప్పులను మన ప్రభుత్వ హయాంలో చేయకుండా విద్యార్థులకు న్యాయం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీ కె. పార్థసారథి: అధ్యక్షా, నేను ఈ సభ దృష్టికి తీసుకువచ్చే విషయం..... హైటెక్ యుగంలోవున్నామని చెప్పుకునే మనం సిగ్గుపడాల్సిన విషయం. అధ్యక్షా, ప్రకాశం బ్యారేజీ దగ్గర నుంచి క్రిష్ణా నీళ్లు మూడు కాల్వల్లోకి వదలబడతాయి. ఈ కాలువల ద్వారా సాగునీరే కాకుండా త్రాగు నీరు కూడా దాదాపు మూడొంతుల క్రిష్ణా జిల్లాకు ఉపయోగపడుతుంది. మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు నియోజకవర్గాలలో కూడా త్రాగునీరు ఈ కాలువల ద్వారానే ప్రవహిస్తుంది. అంతేకాకుండా భూగర్భ జలాలు అడుగంటిన ఈ పరిస్థితుల్లో అక్కడ లక్షలాది ప్రజలు ఈ నీటిని నిత్యావసర పనులకు కూడా ఉపయోగిస్తున్నారు. కాకపోతే బాధ్యత కలిగి వుండాల్సిన సివిక్ బాడీస్ బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నవి. 20 లక్షల జనాభా కలిగివున్న విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ యొక్క డ్రైనేజీల నుండి ప్రతిరోజూ వెలువడే దాదాపు 40 వేల కోట్ల లీటర్ల మురుగునీటిని అఫీషియల్‌గా ఈ కాలువల్లోకి వదిలేస్తున్నారు. దాని మూలంగా ఈ కాలువలు ప్రవహించే ప్రాంతాలలోని ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారు. అంతే కాకుండా ఈ మునిసిపల్ కార్పోరేషన్ డ్రైనేజ్ వాటర్‌ను ఈ కాలువల్లో వదలడంతో పాటు అక్కడున్న గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ నుండి వెలువడే టన్నుల కొద్ది డిస్పోజల్స్‌ను, వేస్ట్‌ను కూడా ఈ కాలువల్లో వదలడం వల్ల ఆ కెమికల్స్ ప్రభావంతో అఫెక్ట్ అయిన ప్రజలు అనారోగ్యానికి గురవడమే కాకుండా ఆ నీళ్లను త్రాగిన పశువులు చనిపోతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం ఇమ్మీడియట్‌గా ఒక ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టి ఆ వాటర్‌ను శుద్ధి చేసి వదలాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చేస్తున్నది చాలా పెద్ద క్రైం కాబట్టి ప్రభుత్వం ఆ కార్పోరేషన్ పై తగిన యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా కొత్తగా డ్రైనేజ్ సిస్టంను డిజైన్ చేసి ఆ మురుగు నీటిని దూర ప్రాంతంలో వున్న బుడమేరు దగ్గర ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టి ఆ నీటిని శుద్ధి చేసి శుద్ధి చేసిన నీటిని కాలువలకు వదలాల్సిన అవసరముంది. లేకపోతే మనుషులు అనారోగ్యం పాలయ్యే పరిస్థితి, పశువులు చనిపోయే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ఆ పరిస్థితిని నివారించడం

కోసం ఒక కాంప్రహెన్సివ్ ప్రాజెక్టును తయారు చేయడం కోసం ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి పంపిస్తాను.

## సంతాప ప్రతిపాదన

## 'ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎమ్. నాగిరెడ్డి గారి మృతి పట్ల

'ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సభ్యులు శ్రీ ఎమ్. నాగిరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.'

శ్రీ ఎమ్.నాగిరెడ్డి గారు 1955-1962 మరియు 1972-1978 సంవత్సరాలలో వరుసగా గుంటూరు జిల్లా మాచెర్ల మరియు గురజాల నియోజకవర్గములకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. వీరు తమ నియోజకవర్గములోని రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2005, మార్చి 11వ తేదీన మరణించారు. వీరి వయసు 87 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

(అనంతరం సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది)

MR. SPEAKER: Tea break for Ten minutes.

(The House then adjourned for tea at 11.16 AM)

**(టీ విరామం అనంతరం సభ ఉదయం 11.36 గంటలకు పునఃప్రారంభమైనది.)**

(గౌరవసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

★★★

## రెవిన్యూ శాఖా మంత్రిగారి వివరణ

## వడగండ్ల వాన వల్ల జరిగిన నష్టం మరియు ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యల గురించి

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మొన్న కురిసిన వడగండ్ల వాన వల్ల జరిగిన నష్టం మరియు ప్రభుత్వపరంగా తీసుకున్న చర్యలపై రెవెన్యూ మినిస్టర్‌గారు స్టేట్‌మెంటు ఇస్తారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, 2005, మార్చి రెండవ వారంలో సంభవించిన వడగండ్ల/పెనుగాలి వల్ల నిజామాబాద్, మహబూబ్‌నగర్, కర్నూలు, ఆదిలాబాద్, చిత్తూరు, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, పశ్చిమగోదావరి, కడప జిల్లాలలో నష్టం జరిగిందని పేర్కొంటూ ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రాథమిక నివేదికలు సమర్పించారు. పైన పేర్కొన్న జిల్లాల కలెక్టర్లు దిగువ పేర్కొన్న నష్టాలను నివేదించారు.

ఎ)పంట నష్టాలు :

| వరుస సంఖ్య | జిల్లా | నష్టం జరిగిన విస్తీర్ణం (హెక్టార్లలో ) | రిమార్కులు |
|---|---|---|---|
| 1. | నిజామాబాద్ | 1888.30 | తుది మదింపు తర్వాత |
| 2. | మహబూబ్‌నగర్ | 223.11 | నిబంధనల ప్రకారం |
| 3. | కర్నూలు | 95.80 | ఇన్‌పుట్ సబ్సిడీని |
| 4. | ఆదిలాబాదు | 82.74 | చెల్లించడమవుతుంది. |
| 5. | చిత్తూరు | 1.00 | |
| 6. | కరీంనగర్ | 16.00 | |
| 7. | మెదక్ | 7.76 | |
| 8. | రంగారెడ్డి | 668.42 | |
| 9. | పశ్చిమగోదావరి | 5020.00 | |
| 10. | కడప | 191.48 | |
| | మొత్తం | 8194.61 | |

బి) గృహాల నష్టాలు :

| జిల్లా | నష్టం జరిగిన గృహాలు | | మొత్తం | సహాయం |
|---|---|---|---|---|
| | పూర్తిగా | పాక్షికంగా | | పూర్తిగా నష్టం జరిగిన |

| | | | | |
|---|---|---|---|---|
| నిజామాబాదు | 647 | 1931 | 2578 | గృహాలకురూ.1500/ |
| మహబూబ్‌నగర్ | 1 | 313 | 314 | లు, పాక్షికంగా నష్టం |
| చిత్తూరు | 9 | 2 | 11 | జరిగిన గృహాలకు |
| మెదక్ | 11 | 65 | 67 | రూ.750/- లు. |
| పశ్చిమ గోదావరి | 3 | 21 | 24 | |
| మొత్తం | 671 | 2332 | 3003 | |

సి) పశుగణం నష్టం :

| వరుస సంఖ్య | సహాయ పరిధి రూ. | నిజామాబాద్ | మహబూబ్‌నగర్ | చిత్తూరు | కరీంనగర్ | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1.గేదెలు | 3750/- | 10 | | | | 10 |
| 2.గొర్రెలు | 500/- | 160 | | | | 160 |
| 3.కోడిపిల్లలు | 30/- | 8000 | | | | 8000 |
| 4.మేకలు | 380/- | 30 | | 3 | | 33 |
| 5. ఎద్దులు | 1800/- | 2 | | 1 | | 3 |
| 6.ఆవులు | 3000/- | 2 | 2 | | 3 | 7 |
| మొత్తం | | 8204 | 2 | 4 | 3 | 8213 |

డి) పిడుగుపడడం/కప్పు కూలిపోవడం వల్ల జన నష్టం :

| | | |
|---|---|---|
| నిజామాబాదు | - | 1 |
| అనంతపురం | - | 1 |
| చిత్తూరు | - | 4 |
| మెదక్ | - | 1 |
| | - | |
| మొత్తం | | 7 |

ప్రతి అర్హత గల కేసులు ఆపద్బంధు క్రింద రూ. 50,000/- ల చొప్పున రిలీఫ్ సహాయంగా ఇవ్వడమవుతుంది.

**ఇ) ఎలక్ట్రిక్ నిర్మాణాలు :** నిజామాబాదు జిల్లాలో 790 కరెంటు స్థంభాలు నేలకూలాయి. 20 ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం జరిగింది. మరమ్మతులు చేపట్టడం/దెబ్బతిన్న వాటి స్థానే వేరే ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగింది. మహబూబ్‌నగర్‌జిల్లాకు సంబంధించి సుమారు 180 విద్యుత్ స్థంభాలు, 2 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ అధికారులు వివిధ నష్టాల వివరాల గురించి మదింపు చేస్తున్నారు.

ఉ.11.40

శ్రీ బి.గోవర్ధన్ (బాన్స్‌వాడ): అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో ఈ సంవత్సరం మూడు సార్లు వడగండ్ల వాన వచ్చి ఆరుతడి పంటలకు నష్టం జరిగింది. ముఖ్యంగా నిజాంసాగర్ ఆయకట్టు క్రింద ఉన్నా నీరు రావడం లేదు. కాబట్టి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వరి పంట వేసుకోకుండా సన్‌ఫ్లవర్ , కుసుమ ఆరుతడి పంటలు గవర్నమెంట్ చెప్పినట్లుగా వేయడం జరిగింది. గవర్నమెంట్ కూడా 50 శాతం సబ్సిడీ, నీలైనంత విత్తనాలు సప్లై చేయడం జరిగింది. బ్యాంకర్సు ముందుకు వచ్చి లోన్సు ఇవ్వడం జరిగింది. ఇన్ని జరుగుతున్నా భగవంతుడు కరుణించకుండా మూడుసార్లు వడగండ్ల వానలు మూడు ఫేజ్‌లలో వేసిన పంటలు నూరు శాతం నష్టపోవడం వల్ల ఈ రోజు కరువు వచ్చింది. ఆ ప్రాంతంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి కరువు కూడా ఉంది. పంట నష్టం జరగకుండా ఉంటే బ్యాంకుల నుండి తెచ్చిన అప్పు తీర్చే వారు. పంట ఇంటికి రాకుండా నష్టం జరిగేసరికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం కంటి తుడుపుగా ఇచ్చింది. మనం కూడా అదే పరిస్థితులలో ఉన్నాము. హెక్టారుకు రు.1250 ఇస్తుంది. కాబట్టి ఎకరానికి రు.500లు మాత్రమే గవర్నమెంట్ సహకారం దొరుకుతుంది. కాబట్టి ఆ డబ్బు వచ్చినా లాభం లేని పరిస్థితిలో ఉంది. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల కంటే నిజామాబాద్ జిల్లాకు ఎక్కువ నష్టం జరిగింది. బాన్సువాడలో పేదవారున్నారు. నీళ్లకు చాలా ఇబ్బంది ఉంది. సన్‌ఫ్లవర్, కుసుమ, మిర్చి, కాటన్ ఇవన్నీ అధిక వర్షాల వల్ల చెడిపోయి చాలా ఇబ్బందులలో ఉన్నారు. మేము ముఖ్యమంత్రిగారికి ఒక రిప్రజంటేషన్ ఇచ్చాము. ఎకరానికి రు.500 బదులుగా రు.1500 ప్రభుత్వ సాయం అందించాలని కోరుతున్నాను. మేము కోరిన కోరిక సబబైనది. పంటలు వేసుకొని పంట ఇంటికి వచ్చేసరికి ఎకరానికి రు.6000 ఖర్చు అవుతుంది. కనీసం 25 శాతం అయినా అందించాలని కోరుతున్నారు. ఈ నష్టం జరిగిన ప్రాంతాలలో మాకు ఆరు నెలల వరకు ఆహార భద్రత కార్యక్రమాలు జరిపి, రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. ఎకరానికి రు.1500 ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని, రెవిన్యూ మంత్రిగారిని, వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.దివాకర్‌రావు (లక్సెటిపేట): అధ్యక్షా, ఈ వడగండ్ల వాన వల్ల ఆదిలాబాద్ జిల్లాలో జనవరి నెలలో పెద్దయెత్తున పంట నష్టం జరిగింది. ఈ మధ్య కాలంలో పంట నష్ట పరిహారం తక్కువగా ఇవ్వడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాన్ని కూడా అభినందించాలి. మొట్టమొదటిసారిగా ఈ ప్రభుత్వం, అతి త్వరగా సర్వే చేసి నగదు రూపంగా డబ్బులు ఇచ్చింది . రాష్ట్ర చరిత్రలో లేని విధంగా ఈ రాష్ట్రప్రభుత్వం 25 పంటలకు నష్టపరిహారం ఇచ్చింది. అయినా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయడం జరుగుతుంది. ఆదిలాబాదు జిల్లాలో 51 మండలాలను కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. కరువు ఉన్నప్పుడు బిగ్ ఫార్మర్స్ పంటలు వేసుకుంటే ఐదు ఎకరాలకు పరిమితం చేయడం జరిగింది. కరువులో ఉన్న రైతాంగానికి ఐదు ఎకరాలు పైబడిన వారికి కూడా ఇవ్వాలని కోరుతున్నాను. మాజిల్లాలో 2400 మేకలు చనిపోవడం జరిగింది. రైతులు నష్టపోతే నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుంది. కాని వారికి ఎన్ని మేకలుంటే అన్ని మేకలు చనిపోవడం జరిగింది. కాని ప్రభుత్వం స్పందించి వాటికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. మామిడి పూత రాలిన సందర్భంలో చాలా తక్కువ డబ్బులు ఇవ్వడం జరిగింది. దానికి కూడా ఎక్కువ ఇవ్వాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. ప్రభుత్వం ఇంత త్వరగా సర్వే చేసి డబ్బులు ఇచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రిగారు నష్ట పరిహారాన్ని పెంచితే బాగుంటుందని, రైతులకు ముఖ్యమంత్రిగారిపై ప్రేమ ఉంటుందని తెలియ చేస్తున్నాను. ప్రభుత్వం త్వరగా స్పందించి నష్ట పరిహారం పెంచాలని కోరుతున్నాను.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం ఇక్కడ కైండ్స్ ఆఫ్ లాసెస్ ఉన్నాయి. హ్యూమన్ లాసెస్, ప్రాపర్టీ లాసెస్, లైవ్‌స్టాక్ లాసెస్ ఉన్నాయి. ఆపద్బంధు పథకం అన్నిటికీ వర్తిస్తుందా? లేకపోతే వేటికి కంపెన్సేషన్ ఇస్తారో తెలపాలి. క్రాప్ లాసెస్‌కు ఆపద్బంధు వర్తించాలి. ఎంతమందికి ఆపద్బంధు ఇచ్చారు? ఇంకా ఎంతమందికి ఇవ్వాలి? మిగతా మూడు క్యాటగిరీలకు ఆపద్బంధు వర్తించదు . కాబట్టి వాటికి ఏ విధమైన కంపెన్సేషన్ ఇస్తారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, వడగండ్ల వాన, పెనుగాలుల వల్ల నష్టపోయిన వారి వివరాలు మన ముందు ఉంచారు. హెక్టారుకు రు.10 వేల నుండి 15 వేలు ఖర్చు అయి పంట నష్టపోతే రు.1250లు ఇస్తున్నారు. అంత తక్కువ ఇస్తే ఎలా? పంట నష్టాన్ని అంచనా వేసి నీసం ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామంటున్నారు. సబ్సిడీ అంటే రైతుకు ఏమి రాదు. నేరుగా రైతులకు హెక్టారుకు రు.2500లకు పెంచి , నేరుగా రైతాంగానికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను.
ఉ.11.50

అధ్యక్షా, ఈ గొర్రెలు, గేదెలు, మేకలు చనిపోయిన దానికి బ్యాంకులు ముందుకు వస్తే గాని మన ప్రభుత్వం నుండి సబ్సిడీ గాని, ఆర్థిక సహాయం ఇచ్చే నిబంధనలు లేవు. అందువలన బ్యాంకుల పైన కూడా ప్రభుత్వమే వత్తిడి చేసి తప్పనిసరిగా నష్టపోయిన వారికి, మేకలు, గొర్రెలు వీటికి కూడా సబ్సిడీ అందించి వారిని ఆదుకోవలసిన అవసరం వుందని తమ ద్వారా కోరుతున్నాను. ఆపద్బంధు పథకం క్రింద యాభై వేల రూపాయలను అకస్మాత్తుగా, యాక్సిడెంట్‌లో చనిపోయిన వారికి ఇస్తాము. నష్టం ఏదైనా అనుకోకుండా ఈ విధంగా పిడుగు పడి, వడగండ్లు పడి చనిపోయిన వారికి కూడా ఇవ్వవలసిన అవసరమున్నది. పేదవారు, కూలీ చేసుకునే వారు వున్నారు. పేద రైతుల రక్షణకు ఈ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వారికి ఏదైనా ఎక్స్‌గ్రేషియో ఇవ్వడానికి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం నష్టం జరిగిన క్రాప్‌కు సంబంధించి 81,94,000 హెక్టార్స్ పై చిలుకు వుంది. గేదెలు, ఇతర పశువులకు సంబంధించి 8,204 వున్నాయి. నేను చెప్పేది ఏమిటంటే క్రాప్ ఇన్సూరెన్స్‌ను శుభ్రంగా బ్యాంకర్స్ ద్వారా వసూలు చేసుకుంటున్నారు. కాని రైతుకి మాత్రం రావడం లేదు. ఇటువంటివి జరిగినప్పుడు వారికి ఎంత ఇన్సూరెన్స్ కవరేజీ వుంది, వీటికి సంబంధించి ఇప్పుడు సుమారుగా ఎంత ఇప్పించడానికి వీలున్నది అనేది ముందుగా విశ్లేషించాలి. చనిపోయిన జంతువులైనటువంటి గొర్రెలు, మేకలు, గేదెలు మొదలైనవి రైతుకి ప్రాణప్రదమైనవి. వీటికి సంబంధించి ప్రభుత్వం వైపు నుండి కూడా సహాయం అందించాలి. తుఫాను వచ్చినప్పుడు అన్నీ కొట్టుకుపోతే ప్రభుత్వం వైపు నుండి న్యాచురల్ కెలామిటీస్ క్రింద సహాయం అందిస్తున్నాము. ఇది కూడా న్యాచురల్ కెలామిటీ క్రిందకే వస్తుంది. యాక్ట్ పర్మిట్ చేస్తుందా, లేదా అనేది ఒక భాగం. అందుకని అటువైపు నుండి కూడా ప్రభుత్వం తగిన విధంగా అమౌంట్ ఇచ్చి, వీటిని కాంపెన్‌సేట్ చెయ్యాలి. క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఇప్పటి వరకూ పైసా కూడా రాలేదు. కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నారు కాని లక్షల రూపాయలు కూడా వాళ్లు ఇవ్వడం లేదు. అందుచేత దానిని కూడా తగు విధంగా పరిశీలన చేయాలి. ప్రభుత్వం కూడా నామమాత్రంగా కాకుండా, తగిన విధంగా మరియు కొంత అదనంగా ఇవ్వవలసిన అవసరమున్నదని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్) : అధ్యక్షా, మొన్న జరిగిన మీటింగ్‌లో నేను జీరో అవర్‌లో కూడా లేవనెత్తాను. మేడ్చెల్, కీసర, షామీర్‌పేట మండలాలలో వడగండ్ల వాన పడి కోట్లాది రూపాయల క్రాప్ నాశనం అయింది. దానికి మన నార్మ్స్ ప్రకారంగా వరి పంటలాగానో, లేక వేరే పంటలాగానో రెండు వేలు, ఐదు వేల రూపాయల కాంపెన్‌సేషన్ సరిపోదు. ఒక్కొక్క ఎకరానికి రెండు నుండి మూడు లక్షల రూపాయల నష్టం అవుతుంది. కేవలం క్రాప్ మాత్రమే కాకుండా, ఆ తోటలకు 20,25 సంవత్సరాల జీవితకాలం వుంది. అటువంటి తోటలు నాశనం అయినవని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి సైంటిఫిక్‌గా ఎంత నష్టం జరిగిందో ఎసెస్ చేసి బ్యాంకుల లోన్స్‌కు సంబంధించిన దానిలో రీషెడ్యూల్ చేయడం గాని, వారి ఇంట్రస్ట్ మాఫీ చేసే విషయంలో గాని లేదా కాంపెన్‌సేషన్ విషయంలో గాని వీరికి తప్పకుండా సాయం చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

( శ్రీ పై. రామకృష్ణుడు నుండి అంతరాయం )

MR. SPEAKER : If I stop, you can ask me. I have not yet stopped. మీరు బాగా కాంప్రెహెన్సివ్‌గా అడిగారు కాబట్టి సరిపోతుందేమో అని నేను అనుకున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) : అధ్యక్షా, ఈ వడగండ్ల వర్షం వలన అసలే కరువుతో బాధ పడుతున్న సమయంలో వడగండ్లు పడి వున్న కొద్దిపాటి పంటకూడా పూర్తిగా దెబ్బతినడం జరిగింది. అంతేగాకుండా ఈ వడగండ్ల వర్షం వలన పశువులే కాకుండా మనుషులు కూడా చనిపోయారు. దాదాపు ఏడుగురు మనుషులు ఈ సందర్భములో చనిపోయినట్లుగా సమాచారం వుంది. వీరికి కేవలం ఆపద్బంధు పథకం క్రింద ప్రతి వ్యక్తికీ యాభై వేల రూపాయలు ఇస్తున్నట్లుగా చెప్పబడింది. ఈనాడు ఈ యాభై వేల రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఈ యాభై వేల రూపాయలకు బదులు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఇస్తే చాలా బాగుంటుంది. పంట నష్టానికి ఇచ్చినటువంటి నష్టపరిహారం చాలా తక్కువగా వుంది. వాస్తవంగా ఎంత నష్టం జరిగిందో, ఆ మొత్తాన్ని ఇవ్వవలసిన అవసరం వుంది. ఎందుకంటే కరువుతో సతమతమవుతున్న పరిస్థితులలో రైతులు వున్నారు. ఇప్పుడు కూడా మనం సగమే ఇస్తున్నాము. కొద్దిగా ఇస్తామని చెబితే అంత బాగుండదు. వారికి జరిగిన నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి ఇస్తే బాగుంటుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి, నిజామాబాద్ జిల్లాల తరువాత ఎక్కువగా నష్టం మా జిల్లాలోనే జరిగింది. దగ్గర, దగ్గర 668 హెక్టార్స్‌లో డ్యామేజీ అయింది. చాలా భయంకరముగా ఈ ప్రాంతములో పంట నష్టం జరిగింది. ముఖ్యంగా నా నియోజక వర్గములోని మేడ్చెల్, షామీర్‌పేట, కీసర ప్రాంతములోని గ్రేప్ గార్డెన్స్ గాని, కూరగాయలు, పండ్లతోటలు బాగా దెబ్బతిన్నవి. క్రాప్ ఒక్కటే నష్టం కాకుండా మిగతావి కూడా శాశ్వతంగా బాగా దెబ్బతిన్నవి. ఒక్క గ్రేప్ గార్డెన్ దాదాపు పది నుండి పదిహేను సంవత్సరముల పాటు వుంటుంది. అలాంటిది అవి అంతా దెబ్బతిన్నాయి కాబట్టి మనం నార్మల్ రిలీఫ్ క్రింద ఇస్తే 500,1500 రూపాయల చొప్పున ఇవ్వడం సరికాదు. వారికి ఏ మాత్రం కూడా సరిపోదు. ఎప్పుడూ జరగని విధంగా ఈసారి చాలా పెద్దయెత్తున రైతాంగము నష్టపోయారు. కనుక దీని పైన ప్రత్యేకమైన శ్రద్ధతో సపరేట్‌గా మేము కొన్ని జీవోలను ఇష్యూ చేశాము. స్పెసిఫిక్‌గా కరువు కొరకు మాత్రమే ఇష్యూ చేశాము. కాబట్టి ఆ విధంగా వీటికి కూడా సపరేట్‌గా రిలీఫ్ ఇవ్వాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. చాలావరకూ

పశువులు చనిపోయాయి, వాటిని మాఫీ చేసుకోడానికి అవకాశం వుంది. బ్యాంకర్స్‌తో మాట్లాడి వెంటనే మీరు ఇవ్వాలని నేను తమ ద్వారా మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. సీతారాం : అధ్యక్షా, మీకు నా అభినందనలు తెలుపుతున్నాను. ఈ వడగండ్ల వర్షం వలన వరి చేలు, కంకి చేలు మాత్రమే కాకుండా పండ్ల తోటలు కూడా బాగా దెబ్బతిన్నవి. ఎంతో ప్రసిద్ధి పొందిన మా మూడు జిల్లాలలోని మామిడి తోటలు, జీడి తోటలు అన్నీ కూడా వడగండ్ల వర్షం వలన దెబ్బతినడం వలన రైతులు చాలా నష్టపోయారు. అలాగే మూడు సంవత్సరాలుగా జీడి, మామిడిని సాగు చేసే రైతులందరూ కొన్ని కోట్ల రూపాయలను నష్టపోయారు. కాబట్టి వ్యవసాయ శాఖ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి మనవి చేసేది ఏమిటంటే నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని సభాముఖంగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, వ్యవసాయం అంటే కీటకాల నుండి చివరకు కాటా పట్టుకున్న కళాసు వరకూ రకరకాలుగా అన్యాయం చేసేటటువంటిది. రైతాంగము పడుతున్న బాధల పైన, వారికి వున్న కష్టాల పైన ప్రభుత్వానికి ప్రత్యేకమైన సానుభూతి వుంది. దురదృష్టం ఏమిటంటే ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన నష్టం ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోనే కాదు, దేశంలో గాని, ప్రపంచములో గాని నష్టాన్ని పూడ్చడం అనేది ఏ ప్రభుత్వం వలన సాధ్యం కాదు అనేది నా నిశ్చితమైన అభిప్రాయం. ఇక్కడ అనేక సందర్భాలలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు, వరదలు వచ్చినప్పుడు, గాలివానలు వచ్చినప్పుడు ప్రభుత్వాలు ఇస్తున్నటువంటిది నష్టపరిహారం అని పిలిచే దాని కంటే మనం కూడా దానిని ఇన్‌పుట్స్ సబ్సిడీ అని అంటున్నాము. నష్టాన్ని పూర్తిగా పూడ్చడం అనేది జరిగేపని కాదు. ఇన్ని కార్యక్రమాలు చేశామని మనం అనుకుంటున్నాము. ఇవాళ కరువుతో రాష్ట్రం ఇబ్బంది పడుతూ వున్నా ఆ నష్టాన్ని పూడ్చడం జరగలేదని నా అభిప్రాయం. ఈనాడు ఇస్తున్నటువంటిది నష్టపరిహారం మాత్రమే కాదు ఇది. దెబ్బతిన్న రైతాంగానికి ఎంతో కొంత ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇచ్చి మరలా కొనసాగించడానికి అవసరమైన సహకారం అందించడం అవసరం. చాలా కాలంగా కొన్ని నార్మ్స్ పెట్టుకున్నాము. రిలీఫ్ అసిస్టెన్స్ ఇచ్చినప్పుడు ఈ నార్మ్స్ ఏ విధంగా వున్నాయో అందరికీ తెలిసిందే. ప్రతిపక్ష సభ్యులకు తెలుసు. ఇక్కడ వున్న సభ్యులందరికీ కూడా తెలుసు. ఇది ఇప్పుడే దివాకర్‌రావు గారు చెప్పారు. దాదాపు తొమ్మిది కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. ఏ జిల్లా కలెక్టర్ నుండి ప్రతిపాదన వచ్చినా ప్రభుత్వం చాలా లిబరల్‌గా కన్‌సర్న్ చేస్తుంది. వున్న మేరకు ఈ ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇచ్చేదానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. ఇక్కడ కొన్ని ప్రతిపాదనలు వచ్చాయి. రిలీఫ్ అసిస్టెన్స్‌ని, ఇన్‌పుట్స్ సబ్సిడీని బాగా పెంచమన్నారు. పెంచడం మాకు కూడా ఇష్టమే. కాని ఇంత భారీయెత్తున పెంచితే దానిని మీట్ అవ్వవలసినటువంటి నిధులను పెట్టుకోగలగాలి. దీని పైన మరలా వేరే డిబేట్ పెట్టుకుందాము. అలాంటి నిధులు సమకూర్చుకోగలిగినటు వంటి స్థితి వుంటే తప్పకుండా ఇద్దాము. రైతాంగానికి ఇవ్వడానకి ఈ ప్రభుత్వానికి ఎట్లాంటి భిన్నమైన అభిప్రాయం లేదు. కాని సరైనటువంటి నిధులు సమకూర్చుకోగలగాలి. దానికి కూడా వున్నటువంటి వెసులుబాటు చూసుకొని, సరైన సందర్భములో ఆలోచన చేద్దామని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. టిడిపి., సిపిఐ., సభ్యుల నుండి ఒక రిక్వెస్ట్ వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పుడే చెప్పారు. చనిపోయిన వారికి యాభై వేల రూపాయలు నష్టపరిహారం ఇస్తున్నాము. అది కాకుండా దానిని కూడా పెంచితే బాగుంటుందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు వారి రిలీఫ్ ఫండ్ నుండి మరొక యాభై వేల రూపాయలను జోడించడానికి ఇప్పుడే అంగీకరించారు. ఎవరైతే ఇక్కడ చనిపోయినటువంటి ఏడు కుటుంబాలు వున్నాయో, వారికి ఆపద్బంధు తరపున యాభై వేల రూపాయలు, ముఖ్యమంత్రి గారి రిలీఫ్ ఫండ్ నుండి ఇంకొక యాభై వేల రూపాయలు జోడించి వారికి అందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మ.12.00

అధ్యక్షా, సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గారు చెప్పారు. సన్‌ఫ్లవర్‌కి ఇతర పంటలకి సంబంధించి 1250 రూపాయల నుండి పెంచమని చెప్పారు. పెంచడం తప్పనిసరిగా మాకు ఇష్టమే! అన్ని విధాలా ప్రభుత్వం రైతులకు సహాయపడడం, ఏవి చేసినా వారి నష్టాన్ని పూడ్చడం అనే అభిప్రాయంతో మేము ఏకీభవిస్తున్నాము. కాని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, స్కేల్ ఆఫ్ ఇన్‌పుట్ సబ్సిడీ పెంచడానికి డీటెయిల్డ్‌గా మరొకసారి పరిశీలిస్తాము. ఇలాంటి సంధర్భాలు వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం చేస్తున్నటువంటివి సరిపోతాయా లేదా, ఏ మేరకు దీనిని పెంచడానికి అవకాశం ఉంటుందని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారితో మాట్లాడి సమగ్రంగా ఏదైనా పెంచే విషయం ఉంటే మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. తరువాత ద్రాక్ష విషయానికి సంబంధించి పెద్ద నష్టం జరిగిందన్నారు, అలాగే 5 ఎకరాలకి లిమిట్ చేసామన్నారు. ఇది 5 ఎకరాలకు లిమిట్ చేయడంతోనే, రైతాంగాన్ని ఆదుకోవడం అనేది ఇటువంటి వాటితో ఆదుకోవడం సాధ్యం కాదు కనుక లిమిట్ చేయడం జరిగింది. ఎప్పుడైనా ఇటువంటి సంధర్భంలో అందరం ఒక అభిప్రాయానికి వస్తే, ఇంకా పెంచాలంటే పరిస్థితులు అందుకు అనుకూలంగా ఉంటే, ఆలోచిద్దాము. ఈ నష్టపరిహారాన్ని జిల్లా కలెక్టర్ నుండి వచ్చినటువంటి నివేదనల మేరకు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అలాగే ఇతర ప్రతిపాదనలు కొన్ని వచ్చాయి. ఈ ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతుంది. ఈ నివేదికకు సంబంధించి ఇంకా జిల్లాలలో క్లియర్ కట్‌గా ఎన్యూమరేషన్ పెరుగుతుంది, చిన్న చిన్న ఫిగర్స్ పెరగొచ్చు, కొన్ని హెక్టర్స్ మారొచ్చు. అయినప్పటికి ఈనాడున్నటువంటి నార్మ్స్‌కి అనుకూలంగా వారందరికీ చెల్లింపులు చేయడం జరుగుతుందని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్: అధ్యక్షా, మా మనవి ఏమిటంటే, మా నిజామాబాద్ జిల్లాలో గత మూడు నాలుగేళ్ల నుండి కరువు ఉంది. కరువు ఉన్నా , ప్రభుత్వం ఆదుకుంటున్నా ... రైతులు పండ పండించుకోవాలంటే కనీసం ఆరు వేల నుండి ఏడు వేల రూపాయలు అవుతున్నాయి. వాళ్ల పంట అమ్ముకుంటే దాదాపు పన్నెండు నుండి పదిహేను వేల రూపాయలు పై పై ఇనకమ్ ఉంది. మీరు ఇచ్చే 500 రూపాయలు ఏదైతే ఉందో పర్ ఎకర్‌కి అది ఇచ్చినా ఇవ్వకపోయినా చాలా తక్కువ సహాయం కాబట్టి మీరు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ ఏదైతే ఉందో, నేను 50 శాతం ఇవ్వమని కూడా అడగడం లేదు, కనీసం వాళ్లు పెట్టుకునే ఖర్చులో ఇరవై శాతం అయినా ఇవ్వండని మనవి చేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే డబ్బు కాకుండా అదనంగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చే ప్రయత్నం చెయ్యాలని మనవి చేస్తున్నాను. చాలా అధ్వాన పరిస్థితులలో ఉన్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: దీనికి ఎకనామిక్స్ అన్నీ వర్క్ అవుట్ చెయ్యవలసి ఉంది, ఫైనాన్స్ వారితో సమగ్రంగా పరిశీలించవలసి ఉంది. ఇప్పటికి ఈ హౌస్‌లో ఎలాంటి హామి ఇవ్వలేను. అదే విధంగా మేకలకు సంబంధించి చెప్పారు. అలాగే ఇతర పశువులకి సంబంధించి చనిపోయినప్పుడు ఫైనాన్సింగ్ బ్యాంక్స్‌కి కాంటాక్ట్ చేసి మాఫీ చేయించే కార్యక్రమం గురించి దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. తప్పకుండా డిస్ట్రిక్ట్ కలెక్టర్స్, బ్యాంకర్స్‌తో మీటింగ్ పెట్టి ఇలాంటి ఇశ్యూస్ ని టేకప్ చెయ్యమని బ్యాంకర్స్‌ని కొంత ముందుకు రమ్మని రిక్వెస్ట్ చేయించడం జరుగుతుంది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, స్కేల్ ఆఫ్ ఇన్‌పుట్ సబ్సిడీ అనేది సమగ్రంగా ఇంకా చర్చించకుండా ఈ హౌస్‌లో నేను ఎలాంటి హామి ఇవ్వదలచుకోలేదు. తప్పకుండా సభ్యులు చెప్పిన విషయాన్ని,

వారి ఆవేదనని అర్థం చేసుకున్నాము. పరిశీలిస్తాము, సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి): అధ్యక్షా, పశువులకు సంబంధించి వడగంట్ల వాన, పిడుగు పడి పాడి పశువులు చనిపోతున్నాయి. ఆ రైతులకు సహాయం అందించడానికి , ఆదుకోడానికి ప్రయత్నం చెయ్యాలని తప్పనిసరిగా నిర్ణయం తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ రిలీఫ్ స్కేలు ఈ మాదిరిగా ఉంది. బఫెల్లోకి 3750/- రూపాయలు, షీప్‌కి 500/- రూపాయలు, గోట్స్‌కి 380/- రూపాయలు, బుల్లక్స్‌కి 1800/- రూపాయలు, , కౌస్‌కి 3000/- రూపాయలు రిలీఫ్ అసిస్టెన్స్ ఉంది. ఇది కాకుండా ఇంకా పెంచడానికి సమగ్రంగా చర్చించి, పరిశీలించాలి. ఈ మేరకు నష్టపోయినటువంటి రైతాంగానికి అందించడం జరుగుతుంది.

MR. SPEAKER: I have to make an announcement to the House.

## ప్రకటన

## ఇంటర్నెట్‌లో శాసనసభ ప్రొసీడింగ్స్ లభ్యత గురించి

"I am to announce to the House that the Live proceedings of the Assembly are now available on Internet. A Website www.ap assembly live.com has been hosted and viewers from all over the world can watch the proceedings of the Andhra Pradesh Legislative Assembly live. The previous day's proceedings are also available on the Internet till the commencement of the day's proceedings at 8.30 a.m. "

ఇంటర్నెట్‌లో ఏ.పి. అసెంబ్లీ ప్రొసీడింగ్స్ లైవ్ ఎవైలబుల్‌గా ఉంటాయి. కావున లైవ్ సమయం అయిపోయిన తరువాత మ. 1.30 నుండి నెక్స్ట్ డే మార్నింగ్ వరకు రికార్డెడ్ వెర్షన్ అంతా కూడా ఇంటర్నెట్‌లో ఎవైలబుల్‌గా ఉంటుంది. ఇంకా ఏమైనా ఫీడ్‌బ్యాక్స్, or any other inputs , మీ సలహాలేమైనా ఉంటే you can get back to me. We are always welcome for suggestions.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, సలహా కాదు. We are welcoming it. దాంట్లో వేరే thought కూడా లేదు. మొదటి నుండి లైవ్ టెలికాస్ట్ వెళ్లాలనేటువంటి ఆలోచన ఉంది. మొన్న జరిగినటువంటి జనరల్ పర్పస్ కమిటీలో ఆల్ పార్టీస్ కూడా రెయిజ్ చేశాము. లైవ్ as it isగా కొన్ని సంధర్భాలలో వెళ్లడం లేదని, అదే విధంగా తమరికి కొన్ని సూచనలు కూడా ఇచ్చాము. ఏవైతే ఛానెల్స్ ఉన్నాయో, వాళ్లని పిలిచి మాట్లాడమన్నాము. మాట్లాడారా లేదా, ఎప్పుడు మాట్లాడుతారు? దాని రిజల్ట్ ఏమిటి?

MR. SPEAKER: I have already told that. టీవీ ఛానెల్స్ వారిని కూడా పిలిపించి, ఎక్కువ సమయం ఆంధ్రప్రదేశ్ శాసన సభ లైవ్ అవుట్‌పుట్ ఎట్లాగో టి.వి. ఛానెల్స్‌కి ఇచ్చాము కాబట్టి, ఆ తీసుకున్న అవుట్‌పుట్‌ని టి.వి ఛానెల్స్ ద్వారా ఎక్కువ సమయం వ్యూవర్స్‌కి ఈ అవకాశాన్ని కల్పించాలని వారితో విజ్ఞప్తి చేశాము. We are in the process. టి.వి ఛానెల్స్ కాకుండా ఈ అనౌన్స్‌మెంట్ ఏమిటంటే ప్రత్యేకంగా ఇంటర్నెట్ ద్వారా .. ఎందుకంటే ఇది టోటల్‌గా మన కంట్రోల్‌లో ఉంటుంది కాబట్టి ఉ. 8.30 నుండి మ.

1.30 వరకు సభ నడిచే పూర్తి సమయం ఈ లైవ్ టెలీకాస్ట్ అనేది ఇంటర్నెట్‌లో ఉంటుంది. హౌస్ అయిన తరువాత ఆ రోజు నుండి తెల్లారే వరకు రికార్డ్‌డ్ వర్షన్ పూర్తిగా ఇంటర్నెట్‌లో అవైలబుల్‌గా ఉంటుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఇంటర్నెట్‌లో విజువల్స్ ఉంటాయా? స్క్రిప్ట్ ఉంటుందా?

మిస్టర్ స్పీకర్: లైవ్ అంటున్నాను కదా, మీరు మాట్లాడిందంతా ఇప్పుడు ఇంటర్నెట్‌లో ఉంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను అనేదేమిటంటే, ఇప్పుడు మనం ఒకటికి నాలుగు సార్లు ఆ విషయాలలో మాట్లాడారు, అనేక రకాల పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ రోజు కూడా కమిటిలో తమరితో స్పష్టంగా చెప్పాను. మనకు స్పేస్ సరిపోవడం లేదు. మిగిలిన ఇద్దరినో, ముగ్గురునో మనం ఎలవ్ చెయ్యలేమని అనుకున్నాము. ఆపరేటర్స్ విషయంలో ప్రాపర్‌గా లేదు. మాకు కావలసిన వాళ్లను మేము పంపుతామనే ప్రతిపాదన వాళ్ల వైపు నుండి వచ్చింది. టి.వి. 9 కాని ఈటీవి 2 కాని, తేజ కాని వీళ్లంతా రెగ్యులర్‌గా నడుపుతున్నారు న్యూస్‌ని. మనం అటువైపు నుండి ఆలోచించి, డబ్బుతో సంబంధం లేకుండా ఫ్రీ అఫ్ కాస్ట్‌తో నడుపుతాము సెషన్స్ వరకు అయినా మాకు ఇవ్వండనే ప్రతిపాదన కూడా వస్తుంది. ఇప్పుడు మీ డిస్క్రిషన్‌కి వదిలేశాము. మీరు చెప్పింది మేము వింటామన్నాము. ఆపరేటర్స్ విషయం ఒకసారి ఆలోచిస్తే బాగుంటుంది. తమరు పరిశీలనలో పెట్టండి.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు కరువుపై చర్చ ఉంటుంది.

## లఘుచర్చ

### దుర్భిక్ష పరిస్థితి, వ్యవసాయ కార్మికుల వలసపై

(కొనసాగింపు)

# 17.3.05

●
శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఈ అసెంబ్లీ ప్రొసీడింగ్స్ అన్ని కూడా ఇంత కాలం మన రాష్ట్ర ప్రజలు, మన దేశ ప్రజలు చూసారు, ఇప్పుడు ప్రపంచమంతా చూస్తారు. కాబట్టి నా మనవేమిటంటే, ఇప్పటికే మనం సగం లొల్లి చేస్తిమి. ఈ లొల్లిపెట్టడంలో నా విజ్ఞప్తి ఏమిటంటే, ప్రపంచమంతా మన భాగోతం చూస్తాది కాబట్టి దయచేసి జాగ్రత్తగా ఉంటే మంచిదని అందిరికీ మనవి చేస్తున్నాను.

సార్, మొన్నటి రోజు ఈ చర్చ మధ్యాంతరంగా ఆగిపోయింది. నేను ఎక్కడైతే ఆపానో, అక్కడినుండే మొదలు పెడతాను. మొదటికి పోవడం లేదు. మళ్లి రెడ్డొచ్చె మొదలుపెట్టు అన్నట్లు ఉంటుంది. కాబట్టి ఎక్కడైతే ఆపానో అక్కడి నుండి మొదలు పెడతాను. మీరు ఎక్కువ సమయం ఇవ్వరని కూడా నాకు తెలుసు. ఈనాడు త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్న సంగతి సభకు తెలుసు, మీకు తెలుసు, ప్రభుత్వానికి తెలుసు. ముఖ్యంగా వరంగల్ కార్పొరేషన్ చాలా తీవ్రమైనటువంటి ఆందోళనకరమైన పరిస్థితులలో కొట్టుమిట్టాడుతుంది.
మ 12.10

కాకతీయ కాలువ నుంచి వచ్చే నీళ్లు as on today అక్కడ ఉండే ఈ సమ్మర్ స్టోరేజ్ చెరువులు వడ్డేపలి కానీ, భద్రకాళీ కానీ 125 ఎమ్.సి.ఎఫ్.టి ఉంది. అందులో 80 ఎమ్.సి.ఎఫ్.టి మాత్రమే వాడుకోగలుగుతాము. మిగతా 45 ఎస్.సిఎఫ్.టి ఎవాబరేషన్ క్రింద, సీపేజ్ క్రింద వెళుతోంది. కాబట్టి జూన్ వరకు వరంగల్ మహానగరంలో మంచి నీటి ఎద్దడిని తట్టుకోవాలంటే కాకతీయ కాలువ నుంచి రోజుకు 200 క్యూసెక్స్ నీరు చొప్పున ఏప్రిల్ 10 వరకు నీళ్లు ఇస్తే వరంగల్‌లో కొంత ఇబ్బంది తొలగించగలుగుతాము. దయచేసి మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నమెంట్ వారు ఈ నెల చివరకు కాలువలు బందు చేస్తాము అంటున్నారు. వరంగల్ ప్రజల దాహార్తిని దృష్టిలో పెట్టుకుని కాలువ నీళ్లను ఏప్రిల్ 10 వరకు పొడిగిస్తే ఆ కాలువ నీళ్లను వరంగల్‌కు సక్రమంగా రానిస్తే అక్కడి ప్రజలు గట్టెక్కుతారు. ఇక మీద తాగునీటి సమస్యల కాలువల దగ్గర, బోర్ల దగ్గర రాజకీయాలతో ముడిపెట్టవద్దు. నిన్న నేను ప్రస్తావించాను. మా జిల్లాలో చెన్నూరు నియోజక వర్గంలో ఇద్దరు మహానాయకుల మధ్య ఒక బోర్ ఆగి ప్రారంభానికి నోచుకోక రెండు సంవత్సరాలు ఆ ప్రజలు గొంతు ఎండిపోయి ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు చెన్నూరు నియోజక వర్గం నుంచి ఎమ్.ఎల్.ఏ గా శ్రీనివాస రావు గారు ఎన్నికైన తరువాత వారు వెళ్లి తక్షణమే ఆ సమస్యను పరిష్కరించారు. ఆ విధంగా లేకి రాజకీయాలను, రాజకీయ పంచాయతీలను తేవద్దని నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా ఇవ్వాళ వలసలు ఉన్నాయి. గ్రామాలకు గ్రామాలు లక్షలాది మంది రైతులు, కూలీలు, చేతి వృత్తుల వారు గ్రామాలు వదిలిపెట్టి నగరాలకు అందుబాటులో ఉన్న ప్రాంతాలకు పోతున్నారు. ఈ వలసలు ఆపాలి. ఎక్కడ చూసినా కానీ గ్రామాలలో బ్రతుకుతెరువు లేక పల్లెలు ఎండిపోయి పచ్చదనం పోయి చస్తున్నారు. దీనికి కారణం " పచ్చిపోయే వాన జల్లుకు పచ్చిగడ్డి మొలవదాయే. పచ్చదనమూ మచ్చుకైనా ఎచ్చటా కనిపించదాయె. వాడిపోయెను పైరులన్నీ, మోడులాయెను బతుకులన్నీ – వలసపోయెను పల్లెలన్నీ నేలకూలెను గుడిసెలన్నీ. పాడి గేదెలు, సూడి ఆవులు, కాడి ఎద్దులు, కోడె గిత్తలు గడ్డి లేక డొక్కలెండి కోతకమ్ముడు పోయెరో! ఆల్‌కబీరుకు చేరెరా". ఇదీ దుస్థితి. కాబట్టి తక్షణమే గ్రామాలను వదిలి పెట్టి వలసలు పోయే రైతులను, రైతు కూలీలను

---

● An asterisk before the name indicates confirmation by the Member.

ఆపవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. భారీ స్థాయిలో వీరిని ఆదుకుంటే తప్ప వలసలు ఆగిపోవు. కాబట్టి వలసలు ఆగాలంటే రైతాంగానికి, రైతు కూలీలకు కానీ గ్రామాలలో కనీసం నెలకు 20 రోజులు పని కల్పించాలి. కనీసం నెల రోజులు పని కల్పించినట్లయితే ఆ వలసలు ఆపగలుగుతాము. ఈ పనులు కల్పించాలంటే ప్రధానంగా కుంటలు, చెరువులు తర తరాలుగా పూడిపోయిన వాటికి ఆ పూడికలు తీసి వేసి ఆ కాలువలు మరమత్తు చేసి ఈ చెరువులు, కుంటలలో నీటి నిలువ సామర్థ్యం ఒరిజినల్ స్థాయికి తెస్తే రానున్న భవిష్యత్తులో మనకు భూగర్భ జలాల మట్టం పైకి వచ్చి ఆ సమస్య శాశ్వతంగా పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా ఆ పనులలో ఎట్టి పరిస్థితులలో యంత్ర పరికరాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. గతంలో జరిగింది. ఏ పథకాలు పెట్టినా ప్రొక్లెయినర్స్, యంత్రాలు వచ్చి కాయ కష్టం చేసే వారి నోటిలో మట్టి కొట్టారు. ఈ కరవు నివారణ పనులలో యంత్ర పరికరాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఈ పనులకు కంట్రాక్టర్లను దూరంగా ఉంచాలి. ఎవరైతే తట్ట మోస్తారో, గడ్డ పార తవ్వుతారో, కాయకష్టం చేస్తారో అలాంటి రైతు కూలీలకు, రైతులకు దీనిని పరిమితం చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా వృద్ధులకు, అనాథలకు ఇప్పుడు కరవు బియ్యం, పెన్షన్ ఇస్తున్నారు. కానీ ఇంకా అర్హులైన వారు గ్రామాలలో నిరుపేదలు, అనాథలు చాలామంది ఉన్నారు. ఈ పథకాలు వారికి కూడా వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామాలలో అనేక మంది అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందలేదు. కానీ లక్షలాది మందికి దొంగ రేషన్ కార్డులు ఉన్నాయి. అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి. దొంగ రేషన్ కార్డులు డీలర్స్ దగ్గర ఉన్నవాటిని రద్దు చేయడానికి తక్షణమే రీ సర్వే చేయించాలి.

కరవు ప్రాంతాలలో ఉండే విద్యార్థులు పాఠశాలల్లో కానీ కాలేజీలలో కాని చదువుకునే విద్యార్థులు చెల్లించవలసిన ఫీజులు తక్షణమే రద్దు చేయాలి. ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్న బడుగు, బలహీన పేద గ్రామీణ విద్యార్థులు చెల్లించవలసిన ఫీజులు ప్రభుత్వమే భరించాలని నేను ఈ సందర్భంగా సూచిస్తున్నాను. పోతే కరవు వల్ల అయితేనేమి, భారీ యంత్రాలవల్ల, పరిశ్రమల కారణంగానైతేనేమి తమ చేతి వృత్తులను కోల్పోయిన చేతి వృత్తులవారికి ప్రత్యామ్నాయంగా పనులు కల్పించాలని, ఉపాధి కలిగించాలని, వారిని భారీ స్థాయిలో ఆదుకోవాలని కోరుతున్నాను. అన్ని రకాలుగా రుణాలను వాయిదా వేయాలని, అదే విధంగా వ్యవసాయ దారులకు పాత అప్పులతో నిమిత్తం లేకుండా సరి కొత్త రుణాలను ఇవ్వడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

గృహ అవసరాలకు వాడుకున్న కరెంటు బిల్లుల గురించి డిస్‌కనెక్ట్ కాకుండా నిర్భంధ వసూళ్లకు పాల్పడకుండా వసూళ్లు చేసుకుంటే ఫర్వాలేదు. కరెంటు డిస్‌కనెక్ట్ కాకుండా చూడాలి. మా జిల్లాలో, ఇంకా అనేక చోట్ల ఎస్.సి., ఎస్.టి ల మీద విజిలెన్స్ దాడులు అవుతున్నాయి. కేసులు కూడా బుక్ చేశారు. వేల రూపాయలు పెనాల్టీ కట్టమంటున్నారు. ఎస్.సి., ఎస్‌టి ల మీద విజిలెన్స్ వారు బుక్ చేసిన కేసులను రద్దు చేయాలని నేను కోరుతున్నాను. వ్యవసాయ రంగానికి మినిమమ్ 10 గంటలు 5 గంటలు ఒకసారి, 5 గంటలు ఒకసారి రెండు దఫాలుగా మొత్తం 10 గంటలు నాణ్యమైన కరెంటును వ్యవసాయానికి ఇవ్వాలి. అదే విధంగా ఒక ముఖ్యమైన విషయం కరువును కూడా ప్రకృతి వైపరీత్యంగా, ప్రకృతి బీభత్సంగా ఇంతవరకూ గుర్తించ లేదు. కేవలం తుఫాను వస్తేనో, సునామీ వస్తేనో అదీ బీభత్సమే కానీ కరవును కూడా ప్రకృతి బీభత్సంగా గుర్తించాలి. ఇంతకు ముందు రెవిన్యూ శాఖ మంత్రి గారు మాట్లాడుతూ అది చేయలేము, ఇది చేయలేము అన్నారు. పూర్తి నష్టం ఇవ్వలేము అన్నారు. తుఫానులొ కొబ్బరి చెట్లు పోతే నాలుగు వేలు, పది వేల రూపాయల వరకు

ఇచ్చారు. కానీ తెలంగాణాలో అనేక జిల్లాల్లో మామిడి చెట్లు, బత్తాయి, చీనీ, జామ, దానిమ్మ తోటలు గత నాలుగు సంవత్సరాలుగా కరవుకు ఎండిపోతున్న వందల, వేల ఎకరాలు ఉన్నాయి. ఆ ఎండి పోయిన చెట్లకు కొబ్బరి చెట్లకు ఇచ్చిన మాదిరే పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. తుఫాను ఎట్లా ప్రకృతి వైపరీత్యం అనుకుంటున్నదో ప్రభుత్వం అదే విధంగా కరవును కూడా ప్రకృతి వైపరీత్యంగా, ప్రకృతి బీభత్సంగా అనుకుని సరైన చర్యలు చేపట్టాలి. ఇవన్నీ తాత్కాలిక కార్యక్రమాలు కానీ శాశ్వత పరిష్కారాలు ఏమిటి? దీర్ఘకాలిక శాశ్వత కరవు నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి. కరవు సైలెంట్ కిల్లర్. తుఫాను వస్తే ఠప్పున వస్తుంది. 50 మందినో, 100 మందినో, 1000 మందినో చంపుతుంది. కొన్ని వేల ఇళ్లను కూల్చిపోతుంది. కానీ కరవు సైలెంట్ కిల్లర్. మనిషిని క్రమక్రమంగా జీవం లేకుండా చేస్తుంది. కరవును ప్రకృతి వైపరీత్యంగా గుర్తించాలి. కరవు నివారణ కోసం కరవు ప్రాంతాలలో నీటి ప్రాజెక్టులు ఏవైతే ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్నాయో వాటికి టాప్ ప్రయారిటీ ఇచ్చి వాటిని పూర్తి చేసిన తరువాతనే కొత్త ప్రాజెక్టులకు పోవాలి. అది తెలంగాణాలో కానీ, రాయలసీమలో కానీ సర్కారు జిల్లాల్లో మెట్ట ప్రాంతాలలో కానీ ఎక్కడ ఉన్నా కానీ కరవుకు గురైన ప్రాంతాలకు పెండింగులో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేసిన తరువాతనే కొత్త ప్రాజెక్టులకు పోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఒక నదీ పరీవాహక ప్రాంతాల అవసరాలు తీరిన తరువాతనే మిగులు జలాలు ఉంటే వేరే నదీ పరీవాహక ప్రాంతాలకు తరలించాలి తప్ప అనుసంధానం చేయడానికి ప్రయత్నించకూడదు. గోదావరి జలాలను తెలంగాణా అవసరాలు తీరకుండా, ఉత్తర ఆంధ్ర అవసరాలు తీరకుండా అనుసంధానం చేసే ప్రయత్నం సరైనది కాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.
మ.12.20

శాశ్వత కరవు బారిన పడిన ప్రాంతాల గుర్తింపుకు కొన్ని ప్రామాణికాలను పరిగణనలోనికి తీసుకోవాలి. ఎక్కడ ఎక్కువ మంది రైతులుఆత్మహత్యలకు పాల్పడుతున్నారో, ఎక్కడ అధిక మొత్తంలో వలసలు పోతున్నారో, ఎక్కడ నుండి వందల , వేల సంఖ్యలో పశువులు కబేళాలకు తరలిపోతున్నాయో, వీటన్నింటిని మీరు ప్రామాణికాలుగా తీసుకొని కరువు మండలాలను గుర్తించండి. ఆ విధంగా చూసినప్పుడు మొదట తెలంగాణా ఆ తరువాత రాయలసీమ, తదుపరి ఉత్తర సర్కార్ ఆంధ్ర లోని మెట్ట ప్రాంతాలు కరువుకు గురి అయినట్లుగా విశదం అవుతుంది. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని ఆయా ప్రాంతాలకు వనరులను కల్పించవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది. వీటికి ప్రాధాన్యత యిచ్చిన తరువాత కొత్త ప్రాజెక్టుల జోలికి పోండి. చివరగా ఒక్క కోరిక. రైతు సంక్షేమ కమిషన్ ప్రొఫెసర్ జయతీఘోష్ అధ్యక్షతన యిచ్చిన రిపోర్టు ప్రభుత్వానికి వచ్చి మూడు నెలలైంది. ఆ నివేదికను ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. అందులోని పాజిటివ్ అంశాలు ప్రజలకు తెలియాలి. ఆ అంశాల ఆధారంగా రైతాంగ ఉద్ధరణ కొరకు , కరువు నివారణ కొరకు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. రెవిన్యూ మంత్రిగారు కరువుకు సంబంధించి నిన్న కొన్ని వివరాలు చెప్పారు. ధర్మాన ప్రసాదరావు గారంటే నాకు బాగా గౌరవ భావం వుంది. స్థిత ప్రజ్ఞుడు, ఈ సభలో ఎక్కువగా మాట్లాడని వారు ఆయనే అనిపిస్తుంది. కానీ అధికారులు తయారు చేయగా వారు చదివిన రిపోర్టులో అనేక పొరబాట్లు వున్నాయి. అధికారులు వారికి తప్పుడు రిపోర్టు యిచ్చారు. ఉదాహరణకు ఒకటి చూడండి. ఖమ్మం జిల్లాలో 46 మండలాలు వున్నాయి. అందులో 5 మండలాలను కరువు మండలాలుగా గుర్తించారు. రు. 1 కోటి 70 లక్షలు మంచి నీటి సౌకర్యాల కొరకు కేటాయించారు. వరంగల్ జిల్లాలో 50 మండంలాలకు గాను 40 మండలాలు కరువు మండలాలుగా మీరే గుర్తించారు. రు.1 కోటి మొత్తం జిల్లాకు యిచ్చారు. కోటి రూపాయలు ఒక్క వరంగల్ కార్పొరేషన్‌కే కావలసి వుంటుంది. అటువంటిది మొత్తం జిల్లాకు కోటి

రూపాయలు కేటాయించారు. వరంగల్ నగరంలో 90 ట్యాంకర్స్ నీరు లేని బస్తీలకు నీటిని సప్లయ్ చేస్తున్నట్లు మీ రిపోర్టులోని 18వ పేజ్‌లో వుంది. కానీ యాక్చువల్‌గా వరంగల్ నగరంలో 22 ట్యాంకర్స్ మాత్రమే పని చేస్తున్నాయి. నేను పొద్దున మునిసిపల్ అధికారులతో మాట్లాడాను. మంత్రిగారికి ఎవరు ఈ రిపోర్టు యిచ్చారని వారిని అడుగుతే వారు తమకు తెలియదని అంటున్నారు. అంతే కాకుండా సమ్మర్‌లో ఎఫెక్ట్ అయ్యే విలేజెస్ వున్నాయి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: సత్యనారాయణ రెడ్డిగారు వరంగల్ పట్టణానికి సంబంధించి డ్రింకింగ్ వాటర్ గురించి చెప్పారు. డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించి సరిగా అర్థం చేసుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. కలెక్టర్ గారు యిచ్చిన ఆదేశం ఏమంటే ప్రతి గ్రామానికి, అడిగిన ప్రతి కుటుంబానికి అవసరమైతే ట్రాన్స్‌పోర్ట్ చేసి అయినా నీరందించండి అని చెప్పారు. డబ్బుకు సంబంధించి కోటి రూపాయలు యిచ్చారనో, రు. 50 వేలు యిచ్చారనో ఆందోళనపడవద్దు. అవసరమైతే ఎంతమొత్తమైనా యివ్వడానికి నిర్ణయం తీసుకున్నాము. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు యిచ్చారు. వరంగల్ జిల్లా ప్రజల నీటి అవసరాల మేరకు , జిల్లాకలెక్టర్ అడుగుతే , ప్రతి కుటుంబానికి ట్రాన్స్‌పోర్ట్ చేసి అయినా సరే నీరు యివ్వడం కోసం ఆ అవసరాలకు ఏ మొత్తం అవసరమైనా యివ్వడం జరుగుతుంది. సత్య నారాయణ రెడ్డిగారూ, వరంగల్ జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఒక సజెషన్. నార్మల్‌గా, కరువు వచ్చినప్పుడు జిల్లాలవారీగా మంచినీటికి, పశుగ్రాసానికి స్పెసిఫిక్‌గా రిలీజ్ చేస్తాము. ధర్మాన ప్రసాదరావు గారు యింటింటికి ఎవరు అడిగితే వారికి యివ్వండని చెప్పారు. దానికి ఏవయినా ఫండ్స్ రిలీజ్ చేశారా? సత్యనారాయణ గారు పట్టణానికే ఆ డబ్బు సరిపోదని అంటున్నారు. జిల్లా మొత్తానికి రిలీజ్ చేసిన తరువాత , మునిసిపాలిటీకి సపరేట్‌గా యివ్వకపోతే డిపార్ట్‌మెంట్‌కు రిలీజ్ చేస్తాము. మునిసిపాలిటీకి స్పెసిఫిక్‌గా రిలీజ్ చేయకపోతే జిల్లా కలెక్టర్ ఎక్కడి నుండి డబ్బు తెస్తారు? ఫస్ట్ ఆఫ్ ఆల్ ఎంత డబ్బు రిలీజ్ చేశారు? రిలీజ్ చేయడం కోసం మీ ప్రణాళిక మిటి? జిల్లా కలెక్టర్ అడిగారా? అందుకు మీ రెస్పాన్స్ ఏమిటి? గాలికి మాట్లాడి ఇంటింటికి నీరు యివ్వండంటే విత్ అవుట్ ఫండ్స్ ఎలా సాధ్యమండీ?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, వారు కోటి రూపాయలు మాత్రమే యిచ్చారని అన్నారు. జిల్లా కలెక్టర్ దగ్గర కోటి రూపాయలుబ ఎవైలబుల్‌గా వుంది. కోటి రూపాయలంటే చిన్న మొత్తం ఏమీ కాదు. ప్రతి బుధవారం జిల్లాలోని పరిస్థితులను వివరించవలసిందిగా ప్రభుత్వానికి చెప్పాము. అవసరమైన మేరకు నిధులను విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్లకు చెప్పాము. ఇంతకంటే ఏమి కావాలి?

మిస్టర్ స్పీకర్: నో యింటరప్షన్స్, సత్యనారాయణ రెడ్డిగారూ, కంప్లీట్ చేయండి.

శ్రీ యం . సత్యనారాయణ రెడ్డి: అవసరమైనన్ని నిధులు, కాగితం పైన వున్నా లేకపోయినా యిస్తామని హామీ యిస్తున్నందుకు మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా. కానీ జరుగుతున్నది ఏమంటే ఆర్‌డబ్ల్యుయస్ వారికి కూడా జిల్లా కలెక్టర్ నిధులను విడుదల చేయడం లేదు. తమ దగ్గర నిధులు లేవని అంటున్నారు. లైక్‌లీ టుబి ఎఫెక్టెడ్ డ్యూరింగ్ సమ్మర్ అని కొన్ని ఉత్తర్వులు యిచ్చారు. అందులో కరీంనగర్, మెట్‌పల్లి, జగిత్యాల, కోరుట్ల , అన్నీ వున్నాయి. కరీంనగర్ వాసులకు మానేరు వుంది.

ఎండాకాలంలో తూము నుండి ఎత్తిపోసుకున్నా రెండు, మూడు టియంసిల నీరు వస్తంది, త్రాగవచ్చు. వాటిని గుర్తించారు. వరంగల్, జనగామ, పరకాల్, మహబూబాబాద్, చేర్యాలలో యిప్పటికే భయంకరమైన నీటి కరువు వుంది. లైక్లీ టు బి ఎఫెక్టెడ్ కాదు, ఇప్పటికే ఎఫెక్ట్ అయినాయి. నివేదికలో ఆ పేర్లు లేవు. వీటి విషయం పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను. కరువు నివారణ చర్యలు చేపట్టే విషయంలో రాజకీయాలకు అతీతంగా రాజకీయ పార్టీలన్నీ పాజిటివ్‌గా స్పందించి కరువు నివారణ కార్యక్రమంలో ప్రభుత్వంతో సహకరిస్తాము. వరంగల్ జిల్లా కలెక్టర్ రు. 16 కోట్లు కావాలని అడిగారు. కానీ ప్రభుత్వం యింతవరకు ఏమీ చెప్పలేదు. అవసరమైనన్ని నిధులు యిస్తామని యిప్పుడే మంత్రిగారు చెప్పారు. వారు తమ హామీని నిలబెట్టుకుంటారనే నమ్మకం నాకుంది. ఆ నమ్మకం వమ్ము చేయవద్దని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు): అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: రామయ్య గారూ, 15 నిముషాల్లో ముగించండి.

శ్రీ పి. రామయ్య: అధ్యక్షా, సమస్య చాలా తీవ్రంగా వుంది. మొత్తం రాష్ట్రంలోని మండలాలు 1128 కాగా ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలు 802 . దీన్ని బట్టి మన రాష్ట్రం ఎంతటి కరువుతో విలవిల్లాడుతున్నదో అర్థం అవుతుంది. ఇది చాలా ముఖ్య సమస్య. దీన్ని గురించి ప్రభుత్వం, అందరం తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వుంది. కరువు మండలాల నిర్ధారణలోనే కొన్ని పొరబాట్లు, లోపాలు జరుగుతున్నాయనేది ప్రభుత్వం గమనించాలి. మనం సాధారణంగా మండల హెడ్ క్వార్టర్స్‌లోని యంత్రపరికరం యిచ్చే వర్షపాత కొలతలను దృష్టిలో వుంచుకొని కరువు మండలాల నిర్ధారణ చేస్తున్నాము. అందువల్ల నిజంగా కరువు వున్న మండలాలు, కరువు లేని మండలాలు తారుమారయ్యే పరిస్థితి వుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని చూడవలసిన అవసరం వుంది. కరువు కారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడి పశుసంపద క్షీణిస్తోంది. కరువులు, తుఫానులు వచ్చినప్పుడు కేంద్రం నుండి పరిశీలక బృందాలు వస్తూ, పోతూ వుంటాయి. ఈ కరువు పరిస్థితుల్లో పరిశీలక బృందాలు మూడుసార్లు వచ్చాయి. మన రాష్ట్ర ప్రభుత్వం రు.1200 కోట్లు, 22.5 మెట్రిక్ టన్నుల బియ్యం కావాలని, అప్పుడే కరువు పరిస్థితులను తట్టుకోగలమని కేంద్రాన్ని కోరింది. కేంద్ర ప్రభుత్వం యిప్పటికి ఏమిచ్చిందో తెలియదు. కార్యక్రమాలు మాత్రం కుంటుపడుతున్నాయి.
మ.12.30

ఆ కార్యక్రమాలన్నీ ఇంకా స్పీడ్ అందుకోలేదు. ఆ విషయాన్ని ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు, కరవు కాని, తుఫానులు కాని వచ్చినపుడు మొట్టమొదట affect అయ్యేది వ్యవసాయ కార్మికులు, చిన్న చిన్న రైతులు, మధ్యతరగతి రైతాంగం, చేతి వృత్తులు చేసుకునే ప్రజలు. ఎందువల్లంటే, వారికి పని లేకుండా పోయే పరిస్థితి వస్తుంది. తిండి దొరకని దుస్థితి వస్తుంది. అందువల్ల ఈ పరిస్థితిని మనం తట్టుకోవాలంటే ప్రభుత్వం సరైన శాశ్వత చర్యలు చేపట్టాలి. మీకు ఇక్కడ ఒక విషయం గుర్తు చేస్తున్నాను. గత ప్రభుత్వం ఒక నూతన పద్ధతి ప్రవేశపెట్టింది. విద్యుచ్ఛక్తి స్టాక్ కనెక్షన్స్ అని. అంటే భూగర్భ జలాలు తక్కువుగా ఉన్న చోట, విద్యుత్ కనెక్షన్ల గవర్నమెంట్‌కు సరెండర్ చేసి, మళ్లీ నీళ్లు ఇంకిన తరువాత రీకనెక్షన్ ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టారు. చాలా చోట్ల భూగర్భ జలాలు తగ్గిన చోట ఆ విధంగా రైతాంగం, చిన్న చిన్న రైతులు తమ విద్యుత్ కనెక్షన్లు సరెండర్ చేశారు. ఆ విధంగా నల్గొండ జిల్లాలో 15,500 కనెక్షన్లను సరెండర్ చేశారు. ఇప్పుడు కాస్త తిరిగి నీళ్లు వచ్చిన తరువాత రీకనెక్షన్ ఇవ్వమంటే, ఆ విధంగా

చేయబోమనే పరిస్థితి ఉంది. ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి, అటువంటి వారికి తిరిగి కనెక్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

ఒక్కొక్కసారి ప్రకృతిపరంగా కరవు వస్తుంది, ఒక్కొక్కసారి మనం సృష్టించుకునే పరిస్థితి వల్ల కూడా కరవు వస్తుంది. ఉదాహరణకు చూసినట్లయితే, ఎన్.ఎస్.పి. కుడి, ఎడమ కాల్వల ఆయకట్టు కింద ఈ రోజు స్టాండింగ్ క్రాప్ ఉంది. ఇప్పుడు దానికి కనుక సమృద్ధిగా నీళ్లు ఇవ్వకపోయినట్లయితే మొత్తం ఆ పంట అంతా ఎండిపోయే పరిస్థితి వస్తుంది. దాని వల్ల పంట చేతికి రాకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందువల్ల ఆ రకంగా మనం తగినంతగా నీరు ఇవ్వకుండా, కరవు పరిస్థితులను మనంతట మనం సృష్టించుకునే పరిస్థితిని తెచ్చుకోకూడదని మనవి చేస్తున్నాను. ఆ విధంగా పంట పాడైపోతే మాత్రం 10,12 వేల రూ.ల పెట్టుబడి పెట్టే రైతాంగం తీరా నోటి దగ్గరకు వచ్చేటప్పటికీ తగిన నీళ్లు లేక నష్టపోతే కరవు పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ రోజున రైతులంతా అప్పులు తెచ్చుకుని పంట వేసుకున్న వారే ఉన్నారు. వారు ఆ అప్పుల్ని తిరిగి చెల్లించలేని పరిస్థితి వస్తుంది. ఆ విధంగా మనం చేయవలసిన పని చేయకపోవడం వల్ల ఆ ప్రాంతమంతా కరవును సృష్టించే ప్రమాదకర పరిస్థితి వస్తుంది. అందువల్ల ఎన్.ఎస్.పి. కుడి, ఎడమ కాల్వల కింద ఉన్న స్టాండింగ్ క్రాప్‌ను ఈనాడు మనం రక్షించుకోవలసిన అవసరం ఉందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వం కూడా అటువంటి హామీ ఇచ్చి ఉంది. ఆ ప్రకారం సత్వరమే సరిపోయేంత నీటిని సరఫరా చేస్తే, కరవు నుండి ఆ ప్రాంతాన్ని రక్షించుకునే ఆస్కారం ఉంటుందని చెప్పి ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, విపరీతంగా వలసలు చోటు చేసుకుంటున్నాయి. ఈరోజు మనం కొన్ని లెక్కల ప్రకారం చూస్తే, 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు వలసలు వెళ్లినట్లుగా కొన్ని లెక్కలు ఉన్నాయి. అయితే వలసలు వెళ్లిన వారికి రక్షణ లేకుండా పోతోంది. వెళ్లిన చోట కూడా పని ఉన్నట్లుగా కనబడటం లేదు. ఏదో ఆశతో వెళ్లుతున్నారు, మళ్లీ వస్తున్నారు. ఆ విధంగా తినీ, తినక వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు అవస్థలు పడుతున్నారు. ఆ విధంగా వలసలు వెళ్లుతున్న వారికి ఇప్పటి వరకు రక్షణ లేకుండా ఉంది. వలస కార్మికుల ప్రయోజనాలను రక్షించడానికి ఒక చట్టం కావాలి. కేంద్రంలో అటువంటి చట్టం ఉంది. అటువంటి చట్టాలని మన ప్రభుత్వం కూడా పరిశీలించి, వలస వెళ్లుతున్న పేద ప్రజలను ఆ చట్ట పరిధిలోనికి తీసుకుని వచ్చి, వారి ప్రయోజనాలకు గ్యారంటీ ఇవ్వవలసిన అవసరం ఉందనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కరవు బాగా తీవ్రంగా ఉన్నప్పుడు, కొన్ని తాత్కాలిక పనులను మనం చేపట్టవలసి ఉంటుంది. పస్తులతో బాధ పడే ప్రజలను ఆ బాధ నుండి విముక్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉంది. ఒక ఉదాహరణ చెపుతాను. గతంలో సిపిఎం ఒక కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టింది. బాగా తీవ్రంగా కరవు ఉన్న ప్రాంతాల్లో కనీసం వాళ్ల ప్రాణాలు పోకుండా నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలను మేము ఏర్పాటు చేశాము. ఈ అంబలి కేంద్రాల్లో రాగి జావ పోసి, ప్రాణాలు నిలబెట్టే ప్రయత్నం చేశాము. ఆ విధంగా 2003 సం.లో దాదాపు 300 గ్రామాల్లో సిపిఎం కొన్ని అంబలి కేంద్రాలను పెట్టింది. సి.పి.ఐ. మరికొన్ని కేంద్రాలను పెట్టింది. ఆ విధంగా వామపక్షాలు చేసిన ప్రయోగం చాలా ఉపశమనాన్ని కల్గించింది. ఆ రోజు చాలా మంది అన్నారు --పెడితే పంచభక్ష్యపరమాన్నాలు పెట్టాలి కాని ఈ రాగి జావ ఏమిటని ఎద్దేవా చేశారు. కాని అక్కడి ప్రజలు పెద్ద ఉపశమనాన్ని పొందారు. తమ ప్రాణాలు పోకుండా నిలబెట్టుకునే దానికి ఈ మూడు, నాలుగు వందల కేంద్రాలు బాగా ఉపయోగపడ్డాయి.

ప్రభుత్వానికి నేను చేసే మనవి ఏమిటంటే, ఏవో చిన్న చిన్న పార్టీలు, పరిమితమైన వనరులు ఉన్న పార్టీలు ఈ విధంగా, 200, 300 కేంద్రాలు పెట్టి, ప్రజల ప్రాణాలను నిలబెట్టే ఒక ప్రయత్నాన్ని చేసినపుడు, ప్రభుత్వం ఎందుకు చేయకూడదు అని. వారికి అన్ని ఏర్పాట్లు తర్వాత చేయవచ్చు. ముందుగా వలసలు ఆపడానికి, ప్రాణాలు నిలబెట్టేదానికి అవసరమైన ఆ చిన్న కార్యక్రమాన్ని ప్రభుత్వం చేసినట్లయితే చాలా ఉపశమనం కల్గుతుంది అనేది ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆ విధంగా వలసల్ని కొంత వరకు ఆపవచ్చు.

(అధ్యక్ష స్థానంలో శ్రీ సి. నర్సిరెడ్డి ఉన్నారు )

తరువాత వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. ఈ పని కల్పించే దానికి అక్టోబరు 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. తరువాత నవంబర్‌లో ప్రధానమంత్రి ఇక్కడకు వచ్చిన తరువాత, వారు ఉపాధి హామి పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ మొత్తంగా చూసినట్లయితే, ప్రభుత్వం జి.ఓ. నంబరు 25 జారీ చేసింది. దాని ప్రకారం చూసినట్లయితే రూ.100 కనీస వేతనాన్ని వారికి ఉండాలని తెలుస్తున్నది. దాని ప్రకారం లబ్ధిదారులను ఇప్పటికే గుర్తింపు చేసి ఉండవలసింది. వారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు, వారికి ఎటువంటి పని కల్పించాలి అనేది గుర్తించలేదు. ఆ విధంగా గుర్తించాలి. ఈ జి.ఓ.లో కొన్ని నిబంధనలు పెట్టారు. ఏమిటంటే, ఒక క్యూబిక్ మీటర్ పని చేస్తే ఇంత ఇవ్వాలి అని పెట్టారు. అసలు రూ.100 లకు పని ఇవ్వాలని చెప్పి ప్రభుత్వమే చెప్పిన తరువాత, ఈ జి.ఓ. ఇష్యూ చేసిన తరువాత, క్యూబిక్ మీటర్‌కు ఇంత అని చెప్పడం ఎంతవరకు సమంజసం? నేలలో చాలా తేడాలు కనిపిస్తున్నాయి. కనీసం క్యూబిక్ మీటర్ పని అయినా చేయలేని పరిస్థితి వస్తోంది. దానిని దృష్టిలో పెట్టుకోకుండా, కామన్‌గా రూ. 100 ల పని కల్పించే ఇంకొక పథకం ఉంది. దాని ప్రకారం అయినా నిలుపుకోవాలంటే, ఆ పని చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ప్రధాన మంత్రిగారు ప్రవేశపెట్టిన ఆ పథకం ప్రకారం ఈ రోజు వారికి పని ఉన్నా లేకపోయినా, ఆ కుటుంబానికి రూ.100 రోజుకు ఇచ్చేటట్లు, 5 కేజీల బియ్యం, మిగతా కొంత డబ్బు ఇచ్చినట్లయితే, ఒక ఆరు నెలలు ఆ విధంగా వారికి పని కల్పిస్తారు. పని ఇవ్వకపోతే, ఆ డబ్బులు ఇవ్వకుండా ఫైలు ఆగిపోతే, వారికి అడ్వాన్సుగా డబ్బులు ఇవ్వాలి. వారి ప్రాణాలు నిలబెట్టుకొనే దానికి వీలుంటుంది. తరువాత పని ఉన్నప్పుడు వారి చేత పని చేయించుకునే పథకాన్ని ప్రవేశపెట్టారు. అది ఇంకా అమల్లోకి రాలేదు. కాబట్టి గ్రామీణ పేదల వలసలను నివారించే దానికి చేపట్టినటువంటి ఈ కార్యక్రమాలన్నింటిని ప్రభుత్వం ఇంకా చురుకుగా ప్రారంభం చేయలేదు. అది చేయకుండా మాత్రం గ్రామాల నుండి వలసలను అరికట్టడం అనేది సాధ్యం కాదు అని మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈ వలసలను నివారించాలంటే వెంటనే ప్రభుత్వం కరవు ఉన్న ప్రాంతాలన్నింటిలో ఉపాధి హామి పనులు చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ప్రకారం 100 రూ.ల కనీస వేతనాన్ని అమలు చేయవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, అయితే ఈ పనుల్లో పొక్లెయిన్లు వంటి యంత్రాలను కూడా వినియోగించే ప్రమాదం ఉంది. ఆ విధంగా యంత్రాలను ఉపయోగించకుండా, కేవలం మాన్యువల్ ద్వారానే వర్క్ చేయించే విధంగా చర్యలు తీసుకుని వారికి పనులు కల్పించాలి అంటే, మనం ఈ పనులను ఎక్కడయితే ప్రారంభిస్తున్నామో, ఆ గ్రామంలోనో, ఆ ప్రాంతంలోనో, లేకపోతే మొత్తం నియోజకవర్గానికి మొత్తానికి కలిపి ఒక అఖిల పక్ష కమిటీని వేసి, ఆ పనులన్నింటిని పర్యవేక్షించే దానికి ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది.

అంతేకాకుండా, ఎస్.సి, ఎస్.టి., బి.సి. లొకాల్టీల్లో సివిక్ అమెనిటీస్ లేవు. కాబట్టి అటువంటి లొకాల్టీల్లో రోడ్లు, మంచి నీటి సరఫరా, అంతర్గత రోడ్లు, అప్రోచ్ రోడ్లు, పాఠశాలలు మొదలైన ప్రధానమైన పనులను ఎంపిక చేసి, కరవు పనులు కల్పించినట్లయితే, వాళ్ల కాలనీల్లో సివిక్ ఎమినిటీస్ ఏర్పడటమే కాకుండా, అవి

ఫిక్స్‌డ్ ఎస్సెట్స్‌గా కూడా ఉంటాయి, తమ ప్రాంతంలో పనులు చేసుకోగలిగాము అనే స్థయిర్యం వారికి వస్తుంది. కాబట్టి కరవు పనులు ఎంపిక చేసేటప్పుడు ఇటువంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం ఉందని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.12.40

అంతేకాకుండా ఇప్పుడు క్రాప్ ఇన్సూరెన్సు అన్నారు. చాలా మంది అనుభవంలోకి వచ్చింది. ఇది సక్రమంగా ఎక్కడా అమలు జరగడం లేదు. మండలం ఒక యూనిట్ అన్నారు. అలా చేసినప్పటికీ సక్రమంగా న్యాయం జరగడం లేదు. గ్రామాన్ని పూర్తి యూనిట్‌గా తీసుకుని క్రాప్ ఇన్సూరెన్సు చేయవలసిన అవసరం ఉంది. అది కూడా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అసలు కరువులు, వైపరీత్యాలు, సహాయకాలు ఇవన్నీ ఫెమైన్ కోడ్ లో ఉన్నాయి. వాటిలోని నిబంధనలను అనుసరించి ఇవి జరుగుతున్నాయి. ఆ ఫెమైన్ కోడ్ ప్రకారం చేస్తే సక్రమంగా అనుకున్న ప్రకారం ఆ బాధితులకు సహాయపడే పరిస్థితి రాదు. రేపటికి అయినా వీటిని ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా మార్చవలసిన అవసరం ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వం చేయాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని మార్పించడానికి ప్రయత్నం చేయాలి.

అప్పులు, మార్ట్‌గేజ్ అన్నారు. అప్పులు కలెక్టు చేయకూడదు అన్నారు. ఒక సంవత్సరం విచారణ, సమీక్ష చేసి అవసరం అయితే ప్రత్యామ్నాయ పరిస్థితి ఏర్పాటు చేస్తామని ఆరోజు అన్నారు. ఆ రోజు పరిస్థితి చూస్తే గ్రామీణ రుణ విమోచన చట్టం ఉండేది. ఈ చట్టం ఇప్పుడు వస్తే తప్ప పరిస్థితి బాగుపడదు. దీని ప్రకారం రెండున్నర ఎకరాల మాగాణి, 5 ఎకరాల మెట్ట , చేతివృత్తులు చేసుకునే వారు ఈ చట్టం పరిధిలోకి వచ్చారు. ఈ చట్టం రెన్యువల్ చేసుకోకుండా ఉంది. దీనిని ఏర్పాటు చేస్తే చిన్నచిన్న రైతులు చేసిన అప్పులకు కాస్త గ్యారంటీ ఉంటుంది. ఆ అప్పులు తీర్చలేని పరిస్థితులలో అవి రద్దైపోతాయి. ఆ సహాయాన్ని చిన్న రైతులకు చేయడానికి పూనుకోవాలి. ఇప్పటికే చిన్నచిన్న రైతులు వాళ్ల ఆస్తులన్నీ వేలం పెట్టి ప్రైయివేటు లెండర్స్ తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామీణ రుణ విమోచన చట్టం రెన్యూవల్ చేసి తేవడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

సహాయక చర్యలు తక్షణమైనవి, శాశ్వతమైనవి అని ఉన్నాయి. తక్షణంగా చేసే వాటిలో రుణాలను గుర్తించవలసిన అవసరం ఉంది. కరువు ప్రాంతాలలో ఉండే రైతుల రుణాలు రద్దు చేయడం మంచిది. ఎందువల్లనంటే వారు కట్టలేని పరిస్థితి . అందువల్ల రుణాలు రద్దు చేయాలి. ఒకే సంవత్సరం కరువు ఏర్పడితే పంట రుణాలపైన వడ్డీని మాఫీ చేయాలి. వరుసగా మూడు నాలుగు సంవత్సరాలు కరువు వస్తే రుణాలు ఎట్లా చెల్లిస్తారు? ప్రభుత్వం పరిశీలించాలి. పంటలకు పరిహారం వెయ్యి రూపాయలు, విత్తనాల వంటివి ఉన్నాయి. ఈ పరిహారాన్ని రూ.2 వేలకు పెంచవలసిన అవసరం ఉంది. అలాగే బీమా పథకం సరిచేయాల్సిన పరిస్థితి ఉంది.

పశుగ్రాసం కొరత ఏర్పడింది. దీనిని ఏవిధంగా చేయాలో ప్రభుత్వం ఆలోచించి ఉన్నచోటు నుంచి లేని చోటుకి సరఫరా చేయాలి. లేకపోతే కొరత తీరడం సాధ్యం కాదు. అలాగే ఈ రోజు మంచినీటికి కటకటగా ఉంది. డెల్టా ప్రాంతంలో కూడా, నేను స్వయంగా చూశాను, చెరువులు అడుగంటిపోయి ఉన్నాయి. మంచి నీరు దొరకక రెండు మూడు కి.మీ దూరం పోయి తెచ్చుకునే పరిస్థితి . ఆ విధంగా 8 వేల గ్రామాలు

ఉన్నాయని అంచనా. ఈ 8 వేల గ్రామాలలో త్రాగు నీరు ఒక్క చుక్క కూడా లేని పరిస్థితి . 18 వేల గ్రామాలలో నీటి ఎద్దడి ఉంది. వీరికి కనీస అవసరం అయిన మంచి నీటి వసతులను ఏర్పాటు చేయాలి. మంచినీటిని సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. చెడిపోయిన బోర్లను, చేతి పంపులను బాగు చేయాలంటే అక్కడ ఉండే ఇంజనీర్లు, అధికారులు డబ్బులు లేవు అంటున్నారు. బాగు చేయించడానికే డబ్బులు లేకపోతే మంచి నీరు ఏవిధంగా ఇస్తారని ప్రభుత్వం ఆలోచించాలి. మంచి నీరు సరఫరా చేయడానికి అవసరం అయితే నీరు ఉన్న చోటు నుంచి ట్యాంకర్ల ద్వారా అయినా సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. పుష్కలంగా నిధులు కేటాయించి మంచి నీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆయా గ్రామాలలో పర్యవేక్షణ కమిటీలను,అఖిల పక్షంగా అయినా ప్రజలకు బాధ్యత వహించే విధంగా వేసి మంచి నీటిని సరఫరా చేసే ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఇక శాశ్వతంగా చేయాల్సిన పరిస్థితులలో సాగు నీరు పొలాలకు రాష్ట్రంలో పుష్కలంగా అందక పోతే చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. గౌ. ముఖ్యమంత్రి గారు ధైర్యంగా , స్థైర్యంగా , తప్పకుండా చేయగలమని పూర్తి విశ్వాసంతో పెద్ద ప్రాజెక్టులు చేపట్టారు. మంచిదే. అనుకున్న టైంలో వాటిని పూర్తి చేయడానికి విల్ పవర్‌తో ముందుకు వచ్చారు. అందుకు అభినందిస్తున్నాం . ఆ విధంగా చేస్తే శాశ్వత పరిష్కారం మనకు లభిస్తుంది. అంతేగాకుండా మనం కొంత ఆలోచించవలసిన పరిస్థితి ఏమిటంటే తక్కువ నీటితో అక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను ప్రభుత్వం రికమెండ్ చేయాలి. రైతాంగం ఒక పద్ధతి ప్రకారం చేస్తారు. తక్కువ నీటితో వాతావరణ పరిస్థితులను బట్టి నీటి ఎద్దడిని తట్టుకునే పంటలను రికమెండ్ చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా రైతాంగాన్ని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉంది. అలాగే భూమి అభివృద్ధిని కూడా చేపట్టాలి. ఆ విధంగా చేయక పోతే ఎంత చేసినా ఇట్లాగే ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి చెరువులు, కాల్వల లైనింగ్ వేయకపోతే నీరు వృ ధాగా పోతుంది. నీటిని రక్షించుకోవాలి. లైనింగ్, మోడ్రనైజేషన్ ప్రాజెక్టులలో చేయాలి. ప్రధాన లోపం ఏమిటంటే మనకు అగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ ఇంకా చేసుకోవడం లేదు. వ్యవసాయాధార పరిశ్రమలు గ్రామ సీమలలో చేయకపోతే ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ పెరగదు. అందువల్ల అగ్రోబేస్డ్ ఇండస్ట్రీస్ కొరకు ప్లాన్ చేసుకోవలసిన అవసరం ఉంది.

ఆత్మహత్యలు జరుగుతున్నాయని కమిషన్ వేశారు. వీటిని ఎట్లా నివారించాలని, కారణాలు కనుక్కోవాలని. జయతీ ఘోష్ విచారించి రిపోర్టు ఇచ్చారు. చాలా మంది పెద్దలు, బయటి ఆర్గనైజేషన్స్ ప్రభుత్వానికి చెబుతున్నాయి. ఎందుకు ఆ రిపోర్టును లోపల పెట్టుకుంటారు? సొరుగులో ఎందుకు పెట్టుకుంటారు? ఏముందో ఆలోచిద్దాం . మీరు చేయగలిగింది చేసి, లేనివి చెప్పండి . దాచి పెట్టుకోవడంలో ఉపయోగం లేదు. జైతీ ఘోష్ కమిషన్ రిపోర్టు శాసన సభ ముగిసేలోగా సభలో పెట్టండి . చర్చించి అభిప్రాయాలు చెబుదాము. అప్పుడు చేసిన సూచనలను గమనించడానికి వీలు ఉంటుంది. ఆ రిపోర్టు సభ ముందు పెట్టమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఛైర్మన్ : రామయ్య గారూ, మీకిచ్చిన టైం అయిపోయింది.

శ్రీ పి. రామయ్య : ముగిస్తాను అధ్యక్షా. మైనర్, మీడియం ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేయవలసిన అవసరం ఉంది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు కాల నిర్ణయంలో ప్రాధాన్యతలను బట్టి

చేయవలసినవి . ఈ కార్యక్రమాలను తీసుకుంటే మనం తప్పకుండా ఈ కరువును కొంతవరకు అయినా నివారించే పరిస్థితి వస్తుంది. ప్రధానంగా ఈ వలసలను నివారించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ పనికి ఆహారం పథకం గానీ, హామీ పథకం గానీ తప్పకుండా అమలు చేయవలసిన అవసరం ఉంది.

మాటలు మాత్రం చెబుతున్నాం . ఈ పథకాలన్నీ అమలు చేయడానికి ప్రభుత్వం ఇంకా చేతలలోకి రాలేదు. ఈ పని గాని చేయకపోతే మనం గ్రామసీమలలో పనులు దొరకక తిండి లేక ఆత్మగౌరవం కోల్పోయి, రకరకాల వ్యాపకాలలో పడిపోయే పరిస్థితి వస్తుంది. ఆకలి చావులు సంభవించే పరిస్థితి దాపురిస్తుంది. దీనిని తట్టుకోవాలంటే , వలసలు వెళ్లే వాళ్లను ఆపాలంటే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను ప్రభుత్వం ప్రకటించి అయినా, సక్రమంగా అమలు చేయవలసిన అవసరం ఉంది.

యంత్రాలు, ప్రొక్లెయిన్లు వాడుతున్నారా, ప్రజలతో మాన్యువల్‌గా చేయిస్తున్నారా అనేది అఖిలపక్ష కమిటీలను ఆయా ప్రాంతాలలో వేసి పర్యవేక్షించాలి. లేకపోతే కరువు నివారణ సాధ్యం కాదు. నేను చేసిన సూచనలు పరిగణనలోకి తీసుకుని నివారణాచర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.12.50

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో నెలకొని వున్న అనావృష్టిని మనం తీవ్రమైన సమస్యగా చూస్తున్నాము. గత 4 సంవత్సరాల నుంచీ కరువుంది. ఈ సంవత్సరం మరీ తీవ్రమైన పద్ధతులలో వర్షపాతం తగ్గిపోయి, చాలా ఇబ్బందికరమైన, దారుణమైన పరిస్థితి మన రాష్ట్రంలో నెలకొని వుంది. ఒకసారి వర్షపాతాన్ని మనం గమనంలోకి తీసుకుంటే, మన రాష్ట్రంలో వర్షపాతాన్ని డెఫిసిట్‌లో తీసుకుంటే, అది సగటున 28 శాతం అయితే, కరీంనగర్ 49, ఆదిలాబాదు మెదక్ 53 శాతం – ఈ రకంగా మొత్తంగా చూస్తే వర్షపాతం డెఫిసిట్ చాలా ఆందోళన కలిగించే విధంగా వుంది.

పంటలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా రు.877.61 కోట్లు నష్టం వస్తే, ఒక్క తెలంగాణాలోనే రు.631 కోట్ల పంట నష్టం వచ్చిందని మంత్రిగారు తమ నోట్‌లో చెప్పారు. అంటే రైతాంగం బాగా నష్టపోయి, పంట చేతికి రాని పరిస్థితి వుంది. వర్షాకాలంలో వేసే మెట్ట పంటలకు సంబంధించి, రైతాంగం పూర్తిగా అప్పుల పాలయిపోయిన పరిస్థితి వుంది. కరువు మండలాలకు సంబంధించి చూస్తే, 1125 మండలాలలో 822 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారంటే 73 శాతం మన రాష్ట్రంలో తీవ్రమైన కరువు మండలాలున్నట్లు మనకు అర్థమవుతోంది. మిగతా మండలాలలో కూడా కరువుంది. అక్కడ కరువు లేదని చెప్పడం సరియైన పద్ధతి కాదు.

ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సకాలంలో కేంద్ర ప్రభుత్వానికి నివేదించిందని మేము అభిప్రాయ పడుతున్నాము. రు.1200 కోట్ల మేరకు ఈ రాష్ట్రానికి ఆర్థిక సహాయాన్ని అందించమని, 22.5 లక్షల టన్నుల బియ్యాన్ని అందజేయాలని మన ప్రభుత్వం విన్నవించింది. అయితే కేంద్రం నుంచి మనకు అందింది చూసుకుంటే రు.17.88 కోట్లు ,2.20 లక్షల టన్నుల బియ్యం మాత్రమే విడుదలైంది. ఇదంతా చూసుకుంటే మనం కేంద్రాన్ని ఏదైతే అర్థించామో, కోరామో, అందులో మనకు అందిన సహాయం నామ మాత్రంగా వుంది.

అందుకని మనం కేంద్రం పైన మరింత వత్తిడి పెంచి, రాష్ట్రంలో వున్న తీవ్రమైన కరువు కోరలలో చిక్కుకున్న వ్యవసాయ కార్మికులను, కూలీలను, పేద వారిని ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మంత్రి గారు చేపట్టబడిన సహాయక చర్యలనుగురించి చెబుతూ, రు.321 కోట్లను విడుదల చేసామని చెప్పారు. మన రాష్ట్రంలో ఈ రోజు వలసలకు హద్దూ అదుపూ లేకుండా పెరిగిపోతున్న పరిస్థితి కనపడుతోంది. ఎప్పుడూ లేని విధంగా కోస్తా జిల్లాలలో, ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని కైకలూరు నుంచి 50000 మంది వలసలు పోయారంటే ఎంత తీవ్రమైన కరువుందో మనకు అర్థమవుతోంది. వరంగల్, మహబూబ్‌నగర్, కరీంనగర్ – ఇట్లా ప్రతి జిల్లా నుంచీకూడా వలసల పరంపర కొనసాగుతోంది. ఈ వలసలను నివారించడానికి మనం ప్రత్యేకమైన చర్యలను తీసుకోవలసిన అవసరం వుంది.

అట్లాగే మంత్రిగారి స్టేట్‌మెంట్ చూస్తే, పశు సంవర్ధక శాఖకు సంబంధించి గడ్డి విత్తనాలను సరఫరా చేసారు, అందులో తప్పు పట్టడం లేదు. గడ్డి విత్తనాలు సరఫరా చేస్తే మనకు సరిపోయే పరిస్థితి లేదు. గడ్డిని కూడా ప్రభుత్వం తప్పనిసరిగా సరఫరా చేయాలి. పశుగ్రాసం లేకపోతే పశువులు బ్రతకవు. పశువులు లేకపోతే రానున్న కాలంలో అనేక ఇక్కట్లు తప్పవు, పశువుల మీద ఆధారపడిన రైతాంగం లక్షలాది మంది బజారున పడే ప్రమాదం వుంది.

ఎక్కడా నీరు దొరకడం లేదు. అందువల్ల గొర్రెలు, మేకలు, గేదెలు, ఆవులు వంటి పశువులు త్రాగడానికి వీలుగా అక్కడక్కడ తొట్టెలు పెట్టంచి, వాటిని నీటితో ఎప్పటికప్పుడు నింపించవలసిన అవసరం వుంది. లేనట్లయితే దప్పికతో అవి చనిపోయే ప్రమాదం వుంది. పశుగ్రాసాన్ని రైతాంగానికి అందించే విషయంలో ప్రభుత్వం తక్షణమే చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను. అట్లాగే పశువులు త్రాగడానికి నీరు అందించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి ఇప్పుడు రోజుకు 7 గంటలు ఇస్తున్నారు. ఒకసారి ఉదయం కరెంటు ఇచ్చి, మళ్లీ రాత్రి మరొక 3 గంటలు ఇస్తున్నారు. అందువల్ల మధ్యాహ్నం పశువులకు నీరు అందడం లేదు. కాబట్టి మధ్యాహ్నం కూడా పశువులకు నీరు అందేందుకు వీలుగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

త్రాగునీటికి సంబంధించి ప్రస్తుతమున్న పరిస్థితులను మనం లోతుగా అధ్యయనం చేసుకుంటే, నాకంటే ముందు మాట్లాడిన మిత్రులు చెప్పారు. వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ వారు నీటి ఎద్దడికి, అందుకు సంబంధించి చేపట్టవలసిన సహాయక చర్యలను గురించీ ఇంకా నిర్ధారించుకోకపోవడం చాలా ఆందోళన కలిగించే అంశం. చాలా చోట్ల ఇంకా ప్రభుత్వం దృష్టికి రాని, కలెక్టర్ నివేదిక ఇవ్వని పరిస్థితి కూడా వుంది. పట్టణ ప్రాంతాలలో కాని, గ్రామీణ ప్రాంతాలలో కాని, త్రాగునీటి సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనే విషయాన్ని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి.

ఇప్పుడు మనం మార్చి 17వ తారీఖులో వున్నాము. మనకింకా ఏప్రిల్, మే నెలల్లో ఎండలు పెరిగి, దాహార్తి పెరుగుతుంది, భూగర్భ జలాలు అడుగంటుతాయి. అటువంటి పరిస్థితులలో ముందుగా త్రాగునీటి సమస్యకు బాగా ప్రాధాన్యతనివ్వాలి. ప్రభుత్వం కొన్ని బోర్లను కాని, బావులను కాని హైర్‌కు తీసుకోవడం ద్వారా, ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా నీటిని కొన్ని ప్రాంతాలకు అందిస్తున్నామని చెబుతోంది. ఈ ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా నీటిని

సరఫరా చేసేందుకు గాను నిధులను పెంచవలసిన అవసరం వుంది. ఇప్పటికి రు.172.60 కోట్ల మేరకు నిధులు లభ్యంగా వున్నాయి, రు.136 కోట్లను ఖర్చు చేసామని చెప్పారు.

చాలా జిల్లాలలో కలెక్టర్లు మంజూరు ఇచ్చారు. కాని అక్కడ డబ్బులు సరిపోయే పరిస్థితి లేదని వారి ద్వారా మాకు వచ్చిన సమాచారం. ఏది ఏమైనప్పటికీ కూడా మంత్రి గారితో మాట్లాడినా, ముఖ్యమంత్రి గారితో మాట్లాడినా ఏ మాత్రం ఇబ్బంది వుండదు, కరువులో వుండే ప్రజలనందరినీ కాపాడతాము, త్రాగునీటి సమస్య వుండదని చెబుతున్నారు. చాలా సంతోషం. ఆ రకమైన చర్యలు తీసుకుంటే చాలా అభినందిస్తాము. ఈ రోజు వున్న పరిస్థితులలో మనకున్న యంత్రాగాన్ని చూసుకుంటే కలెక్టర్ జిల్లాలోని పరిపాలనా వ్యవహారాలతో సహా అనేక విషయాలలో తలమునకలై వుంటారు కాబట్టి క్రింది స్థాయిలో వున్న ఎం.ఆర్.ఒ., ఎం.డి.ఒ. అగ్రికల్చర్ ఆఫీసర్ వంటి వారు ఎక్కడ త్రాగునీటి సమస్య వుంది, దానిని ఎట్లా పరిష్కరించాలి అనే విషయంలో కదిలి పనిచేయడంలో విఫలమవుతున్నారు.

బోర్లు ఎండిపోతున్నాయి. నీరు లేని చోట్ల పైపుల ద్వారా నీటిని అందించాలంటే కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో మేము చూసాము. అప్పుడు ఒక టీమ్ వర్క్ వుండేది. ఎస్.ఇ. స్థాయిలో గల ఆ కమిటీలో వుండే టెక్నికల్ టీమ్ ఎక్కడ బోర్లు రిపేర్‌కు వస్తే అక్కడకు వెంటనే వెళ్లి వాటిని యుద్ధ ప్రాతిపదికన రిపేర్లను చేపట్టేది. మనం దానిని ఒక సవాలుగా తీసుకుని, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎప్పటికప్పుడు రెవ్యూ చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించి ప్రజలను ఆదుకోవాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దీనికి సంబంధించి నాకున్న అభిప్రాయమేమిటంటే, ప్రతి నియోజక వర్గంలోనూ మంచినీటి సమస్యను ప్రతి వారం సమీక్షించేందుకు గాను స్థానిక శాసన సభ్యులు, ఎం.పి.టి.సిలు, జడ్.పి.టి.సి.లు వంటి స్థానిక ప్రజా ప్రతినిధులతో కమిటీలను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఉపాధికి సంబంధించి గౌరవ సభ్యులు రామయ్య గారు చాలా స్పష్టంగా వివరాలు చెప్పారు. ఈ రోజున ఏమి జరుగుతోంది, ఉపాధిని కల్పించేందుకు మనం విడుదల చేసిన బియ్యం కాని, డబ్బు కాని నేరుగా పనిచేసే వారికి అందకుండా మధ్య దళారుల పాలవుతోంది.

మనం గతంలో కూడా చూశాము. పనికి ఆహారం పథకం బియ్యం అభాసు పాలైంది. అది కొద్దిమంది చేతులలోకి వెళ్లింది. గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, గ్రామ కార్యదర్శిని సూపర్‌వైజర్‌గా పెట్టుకుని నేరుగా పనిచేసిన వారికి బియ్యం అందేలా, తప్పనిసరిగా చర్యలు తీసుకుని, ప్రభుత్వ లెక్కల ప్రకారంగా రు.100, నగదు, 10 కిలోల బియ్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నేను తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే ఈ రోజు పనులకు సంబంధించి, ఏ రకమైన పనులను కూలీలకు కల్పించాలనేది పరిశీలిస్తే, మట్టి పనులు కల్పించడానికి అవకాశం వుంది, ఇంటర్నల్ రోడ్లు వంటివి వేయవచ్చు కాబట్టి, ఆ పనులను కల్పించడానికి అవకాశం వుంది . అట్లాగే చెరువులలో పూడికలు తీసే విషయంలో కూడా, గతంలో ట్రాక్టర్లలో లేబర్ మట్టి నింపేవారు. వారికి ఒక్కొక్కరికీ 10 కె.జి.ల చొప్పున బియాన్ని ఇచ్చే కార్యక్రమం మా జిల్లాలో అమలైంది.

మ.1.00

దీనికి సంబంధించి కూడా తిరిగి చెఱువులలో మట్టి పూడిక తీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. ఆ రకమైన పద్ధతిలో అవసరం అనుకుంటే, చేయవచ్చు. రైతులు నష్టపోయారు. దీనికి సంబంధించి ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జెస్ లేవు కాబట్టి బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందించి ఈ మట్టి తీసివేయడం ద్వారా రానున్న వర్షాకాలంలో మంచిగా పంటలు పండించడానికి అవకాశం ఉంటుంది. దానికి సంబంధించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఉపాధి హామీ పథకానికి సంబంధించి రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. గతంలో చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పన చేసి 250 జిల్లాల్లో మొత్తం దేశ వ్యాప్తంగా అమలుచేస్తామంటున్నారు. దీనికి సంబంధించి మన రాష్ట్రంలోఅన్ని జిల్లాల్లో తీవ్రమైన కరువు ఉంది కాబట్టి దీనిని ఉపాధి హామీ పథకంగా మార్చామన్నారు. ఏది మార్చినా, పేదలకు తినడానికి తిండి, త్రాగడానికి నీరు, కడుపులో మంట, ఆకలిని తీర్చడానికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటివరకూ 9.15 లక్షల మందికి 10 కేజీల బియ్యం రాష్ట్రంలో వృద్ధుల ఆర్థిక సహాయం క్రింద ఇస్తున్నారు. ఇది గ్రామాల్లో చూస్తే నామమాత్రంగా ఉంది. చాలా చోట్ల వృద్ధులు ఆవేదన, బాధ పడుతున్నారు. వారి సెలక్షన్స్‌లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. కనీసం మరొక 5 లక్షలకయినా వృద్ధుల పెన్షన్‌కి సంబంధించి 10 కేజీల పథకాన్ని పెంచడం ద్వారా గ్రామాలలోని పేద వృద్ధులను ఆదుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంత్యోదయ పథకాలకు సంబంధించి కనీసం ఇప్పుడు విపత్తులో కష్టకాలంలో ఉన్నామని కేంద్రం ద్వారా 2 లక్షల అంత్యోదయ కార్డులు కొత్తవి ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు ఉన్న పరిస్థితి గురించి పెద్దలు రామయ్యగారు మాట్లాడారు. గతంలో సిపిఐ., సిపియం పార్టీలవారు చాలా చోట్ల అంబలి కేంద్రాలు పెట్టడం జరిగింది. ఇప్పటికి కూడా నడపాలనే ఆలోచనతో ఉన్నాము. ప్రభుత్వం వైపు నుండి పెద్దలను ఆదుకునే మానవతా దృష్టితో ఇంతటి తీవ్ర పరిస్థితిలో నీటి ఎద్దడి, వలసపోతున్న పరిస్థితులలో దీనిని నివారించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవడానికి ఎప్పటికప్పుడు మనం సమీక్షలు జరుపుకోవలసిన అవసరం ఉంది. మొత్తం యంత్రాంగాన్ని కదిలించడానికి సీరియస్‌గా ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి , వర్షం పడే వరకూ రాష్ట్రంలో ఉన్న తీవ్ర కరువును బయట పెట్టాలి. ముఖ్యమంత్రిగారు శాశ్వత పరిష్కారానికిగాను ప్రాజెక్టుల మీద శ్రద్ధ వహిస్తున్నందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. సకాలంలో వీటిని పూర్తి చేయాలి. గోదావరి జలాలు క్రిందకు పోతున్న విషయం తెలుసు. వీటికి సంబంధంచి ప్రాజెక్ట్ రూపకల్పనకుగాను స్వాగతం పలుకుతున్నాము, అభినందనలు తెలుపుతున్నాము. ఈ శాశ్వత కరువు ప్రాంతాలను కరువు బారి నుండి విముక్తి చేయడానికి పునుకుంటున్నారు, వారు ఈ బాటలో ముందుకు సాగాలని కరువుతో బాధపడే ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం పకడ్బందీగా రూపకల్పన చేసి తద్వారా చర్యలు చేపట్టాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మ.1.10

డా.ఎస్. శైలజానాథ్ (శింగనమల)ః కరువు మీద చ ర్చ జరుగుతోంది. చర్చ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రధానంగా మా జిల్లాకు సంబంధించిన వారు కాబట్టి ఎక్కువగా మంచి పాయింట్స్ చెబుతారని ఆశించాము. చివరకు కరువు, వలసలను కూడా దుమ్మెత్తే విధంగా మా జిల్లా శాసనసభ్యులు మాట్లాడారు. గతంలో, ఇప్పుడు కానీ ఎన్నడూకానీ కరువు అన్న అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు కరువుకు వ్యవసాయానికి, కరువుకు నీటికి ముడిపడి ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీకి కరువు గురించికానీ, వలసల గురించి కానీ, ఆత్మహత్యల గురించికానీ చర్చించడానికికూడా అర్హత, అధికారం లేదనేది మొట్టమొదటగా చెబుతున్నాను. చాలాసార్లు రైతాంగం ఆత్మహత్యల గురించి మాట్లాడారు. పరిహారం

గురించి, ఆ ప్యాకేజ్ గురించి మాట్లాడారు. ఈ రాష్ట్రంలో 1.50 లక్షల మంది రైతాంగం నిరాశ, నిస్పృహలతో ఆత్మహత్యలకు పాల్పడినప్పుడు రైతుకు డైరెక్ట్‌గా అతని కుటుంబ పోషణ నిమిత్తం, అతని కుటుంబం గౌరవంగా బ్రతకడం కోసం ఇప్పటివరకూ 1800 మందికి సహాయం అందించిన సంగతి గుర్తు చేసుకోవాలి. వ్యవసాయం వృధా, కరువు లేదు అన్న వారున్నారు. ఒక చిన్న ఉదాహరణ, ఇంతకుముందు ఫ్యామిలి బెనిఫిట్ స్కీమ్ క్రింద రు.10,000 ఇచ్చేవారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మరణాలు ఎక్కువ అయ్యాయని రు.5,000లకు కుదించారు. అంతేకాదు, బలవన్మరణాలు ఈ స్కీమ్‌లో వర్తించవు అన్నారు. అనంతపురం జిల్లా క్రింద అందులో ప్రకటించిన వారికి కాంగ్రెస్‌పార్టీ నుండి సోనియాగాంధిగారి చేతుల మీదుగా ఇచ్చిన సహాయం మీద పదే పదే ప్రస్తావించారు. ఇక్కడ ఒక్కటే మాట చెప్పాలనుకున్నాను. ఆ రోజు రైతు చావులు నిరాకరించబడ్డాయి. అవి రికార్డ్‌లో ఎక్కకుండా నిరాకరించడం జరిగింది. కంప్లయింట్ చేస్తే, హాస్పటల్‌కి వెళితే అదొక నేరంగా చిత్రీకరించినారు. ఎవరు ఏ విధంగా మరణించారో కూడా రికార్డులు గోల్‌మాల్ చేశారు. సాయినాథ్‌గారని ప్రముఖ ఫ్రీలాన్సర్ జర్నలిస్ట్ 2,500 మంది చనిపోయారని వ్రాసిన పుస్తకం ఉంది. కావాలంటే పుస్తకం చదవమనండి. గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ఉదాసీనంగా ఉండవద్దు, నిమ్మకు నీరెత్తకుండా ఉండద్దు, ప్రజలలో కన్నీళ్లు ఇంకి పోతున్నాయి. ఎర్రమన్ను కలుపుకుని త్రాగుతున్నారు. వారు ఎందుకు ఈ మాటలు మాట్లాడుతున్నారు. ఆ రోజున కరువుతో ఆకలి చావులకు గురైన రోజుల్లో గంజి పోసిన కమ్యూనిస్ట్ పార్టీలు మాట్లాడాలి. లేకుంటే, జనహిత లాంటి సైన్స్ సంస్థలు మాట్లాడాలి. ఆకలి చావులను ఒప్పుకోవడానికి నిరాకరించారు వారు. మా సమయంలో లేవన్నారు. తెలుగుదేశం పార్టీవారు మాట్లాడడానికి ఏ మాత్రం ఎలిజిబిలిటి ఉందోఅనేది వారే అంతరంగంలో ఆలోచించాలని కోరుతున్నాను. రుణాల పైన మారిటోరియం గురించి మాట్లాడారు. పక్కింటివారు పలకరించలేదన్నారు. కోఆపరేటివ్ సిస్టం గురించి చూస్తే, అసలు మీరు వేస్ట్ అన్నట్లు మాడ్లాడారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజా సర్వీసెస్ ఒక పద్ధతి ప్రకారంగా ధ్వంసం చేశారు. అందులో కోఆపరేటివ్ వ్యవస్థ మినహాయింపు కాదు. ఇంత చిత్తశుద్ధి ఉన్నవారు 9 సంవత్సరాలు ఏ ఎన్నికలు పెట్టారు. ఎవరి చేత నడిపించారో నాకన్నా వారికి బాగా తెలుసు. ఏదయినప్పటికీ, దీనికి సమాధానం చెప్పకుండా పోతే నేను ఆ జిల్లాకి అన్యాయం చేసిన వాడిని అవుతాను. కరువు గురించి మాట్లాడవలసి వస్తే, ఈ రాష్ట్రంలో అనంతపురం జిల్లా గురించి మాట్లాడాలి. మహబూబ్‌నగర్ జిల్లా గురించి మాట్లాడాలి. ఎందుకంటే, కరువు మా కళ్ల ముందే ఉంటుంది. కరువులో పడుకుంటాము, నిద్ర లేస్తాము. కరువును చూస్తాము. కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా అక్యూట్‌గా వచ్చిన సమస్యలు నిజమే. జిల్లాల్లో వేలాది గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉండవచ్చు. వార్తలుగా వస్తూ ఉండవచ్చు. కానీ ఇక్కడ స్పెసిఫిక్‌గా ఒక సమాధానం లెక్కల్లో, పేపర్ల మీద వ్రాతలు కాదు. చిత్తశుద్ధితో ఆ టార్గెట్ పాయింట్‌వల్ల పోయిందా,లేదా అనేది చూడాలి. ముఖ్యమంత్రిగారు చెప్పారు. డబ్బుతో సమస్య లేదు. ఎంతయినా ఖర్చు కానివ్వండి అన్నారు. ఇప్పుడే రెవెన్యూ మినిస్టర్ చెప్పారు. మనుషులకు త్రాగడానికి నీరు ఖచ్చితంగా వారి ఊరికి, వీధికి వెళతాయి. అనుకూలిస్తే ఇంటికి వెళతాయన్నారు. ఎప్పుడూ, పేపర్ల మీద లెక్కల మీద బ్రతికినవారికి ఇవన్నీ ఇబ్బంది కలగవచ్చు. వారు అర్థం చేసుకోవాలి. మాకు దానిమీద ఉన్న శ్రద్ధ వారు అర్థం చేసుకోవాలి. అంతేకాకుండా, అనంతపురం జిల్లా 19,130 చ.కి.మీ విస్తరించి ఉంది. చాలా పెద్ద జిల్లా. అంతేకాదు. మా జిల్లాలో వ్యవసాయానికి సేధ్యమయిన భూమి 13,3,000 హెక్టార్లు ఉంటుంది. నీటిని నిలుపుకోనే భూములు 10 శాతం వరకూ ఉండవచ్చు. వర్షాధార భూమి 9,30,000 హెక్టార్లు. రెండు పంటలు పండించే భూమి 2 లక్షల హెక్టార్లకు అటూ, ఇటుగా ఉంటుంది. అప్పుడప్పుడు రెండు పంటలు వేసుకోవడానికి ఉంటుంది. మా దగ్గర పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు లేవు. మా వద్ద రెండు పంటలు, మూడు పంటలకు నీరు ఇవ్వండని అడిగే రైతాంగం లేదు. కనీసం సంవత్సరానికి ఒక పంటకు, రెండు సంవత్సరాలకు ఒక్కసారి ఇవ్వమని అడిగే రైతాంగం మాత్రమే

ఉంది. అష్యూర్డ్ ఇరిగేటెడ్ ల్యాండ్ 40 శాతం వరకే ఉందని చెప్పడం జరిగింది. మా జిల్లాలో 10 శాతం వరకూ ఈ బోర్లు, బావులు కలుపుకొని భూములు ఉండవచ్చు. కరువు, తిండి, నీరు, పశు గ్రాసం గురించి పెద్దలు చెప్పారు. ఓ.కె. కరువును ఒక్క కోణం నుంచి చూసే పద్ధతి మానుకోవాలి. కరువు మొత్తం సమాజాన్ని నాశనం చేస్తుంది. కల్చర్‌ని, ఆలోచనా రీతిని నాశనం చేస్తుంది. ఫ్యామిలీ రిలేషన్స్‌ని నాశనం చేస్తుంది. మనంద రం అప్పుడప్పుడు చెప్పుకునే విధంగా మానవత్వం లేకుండా చేస్తుంది. ఒకరేమి అంటారంటే, తినడానికి తిండి లేకుంటే ఒరే, ఏరా కాకుండా ఏమండీఅనే మాటలు వస్తాయా అంటారు? ఇక వలసల విషయానికి వస్తే, మా జిల్లాలో వలసలు ఎప్పుడూ ఉంటాయి. సత్యనారాయణరావుగారు కలెక్టర్‌గా ఉన్నప్పుడు, ప్రతి సంవత్సరం ఒకటిన్నర, రెండు లక్షల మంది జిల్లా నుండి వలస పోయేవారు. కరువు ఎక్కువ వచ్చినప్పుడు మూడు నుండి నాలుగు లక్షల మంది వరకూ వెళతారు. గత సంవత్సరం 2002-03లో మూల లక్షల పైచిలుకు వెళ్లిపోయారు. బహుశా, వేరే జిల్లాల నుంచి వలస పోతే ఛార్జీలు కూడా పెట్టుకొని వెళతారు. మా జిల్లా వారు ఛార్జీ కూడా పెట్టుకోలేక దొంగతనంగా పోయి మధ్యలో దింపినప్పుడు, నడుచుకునే అనంతపురం వచ్చిన సంఘటనలు చాలా ఉన్నాయి. ప్రత్యేకించి గూడేరు మండలంలో అటువంటి కుటుంబాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఈ దేశం మొత్తం మీద జైసల్మీర్ ప్రాంతంలో వర్షాలు తక్కువ పడితే, తరువాత తక్కువ వర్షం పడే ప్రాంతం మహబూబ్‌నగర్ తరువాత మా జిల్లా. అందులోనూ గూడేరు, ఆత్మకూరు మండలాలు అదృష్టవశాత్తు నా నియోజకవర్గంలోనివే. రాయలసీమ వాసులకు, ప్రత్యేకంగా మా జిల్లా వాసులకు కరువును దృష్టిలో పెట్టుకొని సానుభూతిపరంగా సహాయం చేయాలి. లేకపోతే కరువును ఒక దీర్ఘకాలిక ఉపశమనంగా ఆలోచించి చేయాలి. కరువును రాజకీయ లాభం కోసం కాకుండా కరువును శాశ్వతంగా నిర్మూలించడానికి ఏమి చర్యలు చేపట్టాలో గౌరవ శాసన సభ్యులంతా కలిసి ఆలోచించాలని కోరుతున్నాను. కరువు ప్రక్కన రైతాంగ ఆత్మహత్యలు పూర్తిగా పక్కన పెట్టి చూస్తే 1997కి ముందు మా జిల్లాలో ఆత్మహత్యలు అంత పెద్దగా లేవు. 1997 తరువాత ఆత్మహత్యలు ప్రారంభమయినాయి. ఈ రోజు కూడా కొనసాగుతున్నాయి. బహుశా, ఆ రోజు అర్థం కాకపోవచ్చు. అభివృద్ధి అంటే వారి దృష్టిలో నెక్లెస్ రోడ్డులో సాయంత్రం పూట కనిపించేవి కానీ, మా వద్ద చూస్తే, అభివృద్ధి శాతం అర్థమవుతుంది. 1997 తరువాత ఈచావులు ఎక్కువ సంభవించాయి. ప్రత్యేకించి మా జిల్లాలో అందరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. అనేక విధి విధానాలు దీనికి కారణం. మాకు కరువు కొత్త కాదు. 1974 లో పెద్ద కరువు వచ్చింది. పుస్తకాలలో కూడా ఉంది. 40 శాతం రాయలసీమ ప్రజలు చనిపోయారని వచ్చింది. కరువు మాకు కొత్త కాదు. పంట వేసినప్పుడు పైకి చూడడం, మేమంతా కరువును ఎదిరించినవారము. బ్రహ్మచెవుడుమొక్కలాగా ఎడారి మొక్క లాగా బ్రతికేవారము. కానీ 1997 తరువాత చావు అన్నది మేము ఆహ్వానిస్తున్నాము. దీనికి కారణం వేరుశనగ పంట వేయవద్దని అన్నారు. అది వేయడంవల్ల నష్టపోతున్నారు. చనిపోతున్నారని అన్నారు. మా జిల్లాలో 90 శాతం భూముల్లో నీరు నిలుపుకోలేని పరిస్థితి ఉంది. అప్పుడప్పుడు పలకరింపుగా వచ్చే వర్షాల వల్ల శనక్కాయల పంట మా రైతులు వేసుకొని దాదాపు 6,7 మూటలు వస్తే చాలా సంతోషంగా ఫీల్ అవుతారు. మా రైతులు కరువుకు తట్టుకోలేకపోతున్నారు. నీరు ఇస్తామని చెప్పిన మాటలు విని విని విసిగిపోయి బ్రతికి బయటపడ్డారు. ఎప్పుడయితే పండించిన పంటకు గిట్టుబాటు ధర రాలేదో బ్రతకలేక, అప్పుల్లో నెట్టివేస్తే భవిష్యత్తులో బాగుపడతామని ఆశ లేని వారు ప్రాణాలు తీసుకున్నారు. ఇక పామ్‌ఆయిల్ దిగుమతికి సంబంధం లేదాఅని అడుగుతున్నాను. పామ్ ఆయిల్ వల్ల మేము చస్తున్నామని చెప్పాము. ఇబ్బడిముబ్బడిగా మొత్తం ఎక్స్‌పోర్ట్స్‌లో 60 శాతం పైగా వంటనూనె దిగుమతి చేసుకోవడం జరుగుతుంది.

మ. 1.20

రేటు లేకపోతే ఒక సంవత్సరం బ్రతకవచ్చు, రెండు సంవత్సలు బ్రతకవచ్చు. స్కేర్‌సిటి ఐటమ్స్ ఉంటే, వాటికి రేట్లు ఎక్కువగా ఉంటాయి. కానీ మా దగ్గర వేరు శనగ పంట పండకపోయినా రేట్లు పెరగవు. వేరు శెనగ నూనె ధర పెరగదు. మా చిన్న తనంలో ఏదైతే ధర ఉందో దానికి 5, 6 రూపాయలు మాత్రమే పెరిగింది. ఒక్క కరువే కాదు, నీరు కూడా లేకపోవడం, దానితోబాటు అనేక విధి విధానాలు, ప్రత్యేకించి ప్రపంచబ్యాంకు షరతులను యధాతథంగా అమలు చేసిన వారు గుండెలపై చెయ్యి వేసుకొని, మా గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఎన్నికల్లో ఓడిపోతే, అన్ని పాపాలు కొట్టుకు పోతాయని అనుకొన్నారా? పెద్దలు చెప్పినట్లు ప్రాయశ్చితంతో కొంత తగ్గుతాయి. తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగించిన ఆరాచక విధానాలవల్ల రాష్ట్ర రైతాంగం, రాష్ట్ర ప్రజానీకం ఇబ్బంది పడుతోంది. వారి కాలంలో ఫ్లై ఓవర్‌లు, ఫైవ్ స్టార్ హోటళ్లు, హెరిటేజ్ సంస్థలు బాగుపడి ఉంటే ఉండవచ్చు. కానీ, నిజంగా మీరు మాట్లాడిన మాటలు వింటుంటే, వీరు మనసు మార్చుకొన్నారో ఏమో ఆనుకొంటున్నాను. ఉచిత విద్యుత్‌పై మీ పార్టి స్టాండ్ ఏమిటి? దీనిపై మీరేమి ప్రచారం చేయబోతున్నారు. మా వేరుశనగ రెతులపై మీ స్టాండ్ ఏమిటో కూడా చెప్పాలి. అధ్యక్షా, రాజకీయాల కోసం మాట్లాడడం కాదు. ప్రతి ఒక్కరికి తాత్విక చింతన ఉండాలి. మానవ జీవనం బాగుపడాలి. దీనిపై మీ తాత్విక చింతన ఏమిటి? అక్కడ ఉన్న వారి గురించి ఏమి ఆలోచిస్తున్నారు.

అధ్యక్షా, మా ప్రాంతంలోని నల్ల చెరువు మండలంలో కేపులపుట్ట గ్రామం లో 14మంది వలస వెళ్లి తిరిగి వచ్చారు. అక్కడ ఉన్న పరిస్థితి ఏమంటే, కొంత మంది రెండవ పెళ్లి చేసుకొన్నారు. కొంత మందికి వేరే సంబంధాలు, కొంత మందికి వేరే జబ్బులు వచ్చాయి. చివరకు తండ్రిని కొడుకు చంపాడు. కరువు వల్ల, ఎంత దయనీయమైన పరిస్థితులు వస్తున్నాయో చూడండి. కదిరి నియోజకవర్గంలో కొన్ని తండాలు ఉన్నాయి. వాటిలో ఆడపిల్లలు కుటుంబాలను పోషించడానికి, బెంగుళూరు, బొంబాయి, కోల్‌కతాలకు వళ్లు అమ్ముకొనే వారుగా వెళ్లారు. ౨ 20 సంవత్సరాలు కూడా నిండని ఇద్దరు, ముగ్గురు ఎయిడ్స్ వ్యాధితో చనిపోయారు. వీరిని అడిగితే, మా దగ్గర ఏమి ఉంది, భూమి ఉన్నా పండదు, కాల్వలలో నీరు లేదు, ఉన్నా పైకి రాదు. మేము బ్రతికి, మా వారిని బ్రతికించుకోవాలంటే మా ఒళ్లు తప్ప మా దగ్గర ఏమీ లేదని అంటున్నారు. చేతనైతే వారు కూలీ చేసుకొంటున్నారు. వారి ఆలోచనా ప్రకారం వారు ఆ వృత్తిని ఎంచుకొన్నారు. దీనికి కారణం ఎవరో ఆలోంచించాలి. గాజుల పల్లి గ్రామంలో, తెరుగునీటి గాజుల నర్సయ్య అనే పెద్దాయన ఉన్నారు. ఆయనకు వంద ఎకరాల భూమి ఉంది. ఆయన ఇండిపెండెంట్ మూవ్‌మెంట్‌లో కూడా పనిచేశారు. 1959 నుండి 1979 వరకు సర్పంచ్‌గా ఉన్నారు. 1979 నుండి 1980వరకు సమితి ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 1952వ సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు పులగం పల్లెలో అన్నం కేంద్రం ఏర్పాటు చేస్తే, అప్పటి ప్రధాని నెహ్రూ గార్ని, తీసుకు వచ్చారు. ఆ తరువాత, మరకతం చంద్రశేఖర్ గార్ని , జార్జిఫెర్నాండేజ్ వంటి వారిని ఆ ప్రాంతంలో తిప్పిన వ్యక్తి ఆయన. ఈయనకు సోషలిస్టు భావాలు ఉన్నాయి. నేడు ఆయనకు 30 ఎకరాల భూమి మాత్రమే మిగిలింది. 5 సంవత్సరాలుగా పంటలు పండడం లేదు. ఆయన ఇంటికి వెళితే కాఫీ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. కరువుని కరువు లాగా చూడండి. కరువుని ఎట్లా అంతం చేయాలో ఆలోచించండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, కేంద్రంలో మన్‌మోహన్ సింగ్ గారు ఆహార పథకం ప్రకటించారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు కూలీలు వలసపోకుండా ఎన్ని పనులైనా చేపెట్టండని చెపుతున్నారు. నీటి సమస్య లేకుండా చేస్తా మంటున్నారు. పశుగ్రాసం కొరత లేకుండా చేస్తామని అన్నారు. మేము ఈ విషయాలను నమ్ముతున్నాము. మా ప్రభుత్వానికి మా పార్టీకి, ప్రజల పట్ల కన్‌సర్న్ ఉంది. ప్రజల కోసం పని చేయాలని తాత్విక చింతన ఉంది. ప్రజల కడగండ్లను, కష్టాలను దగ్గర నుండి

చూసిన అనుభవం ఉంది.   మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని అనుకొంటున్నాను.

అధ్యక్షా, కరువు వల్ల వ్యాపారాల్లో నష్టం వస్తుంది. కానీ, అనంతపురం మార్కెట్ యార్డుకి రూ.6లక్షల లాభం వచ్చింది.  ఎందుకంటే, పశువుల అమ్మడం వల్ల. మా జిల్లాలో ఉన్న బక్క చిక్కిన పశువులను అమ్మడం వల్ల, సొంత బిడ్డల్లా సాకుకొన్న పశువులు చనిపోతుంటే, చూడ లేక, తట్టుకోలేక అమ్ముకొన్నారు. ఆ విధమైన పరిస్థితులు ఉన్నాయి. రాయలసీమకు, ముఖ్యంగా అనంతపురం జిల్లాకు మీరు టాప్ ప్రియారిటీ ఇవ్వండి. నీరు రావడమే, కరువుకి ఒకే ఒక శాశ్వత పరిష్కారం అని తెలియజేస్తున్నాను. మన ముఖ్యమంత్రి గార్ని చూసినప్పుడు భయం వేస్తుంది. అప్పుడప్పుడు, ఎకర, ఎకరానికి నీరు పారిస్తానంటాడు. మా ప్రాజెక్టులకు నీరు ఇస్తామంటారు. కాలువల్లో నీరు పారిస్తామంటారు, బహుశా గౌరవ రాజశేఖరరెడ్డి గార్కి, కరువు ప్రాంతాలపట్ల ఒక కన్‌సర్న్ ఉంది. కరువు ప్రాంత ప్రజల పట్ల ప్రేమ ఉన్నదని అనుకొంటాను. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ హయాంలో, ఈ ప్రభుత్వ హయాంలో అది సాధించి తీరుతారని అనుకొంటున్నాను.

కరువుని కరువుగా కాకుండా ప్రకృతి వైపరీత్యంగా గుర్తించండి. మొవ్వకు తెగులు వస్తే శాస్త్రీయంగా అధ్యయనం చేయకుండా, వైరస్‌తో వచ్చే జబ్బుకి మోనోక్రోటోఫాస్ కొట్టించుకోండని జిల్లా మొత్తం పంచిన తెలుగుదశం ప్రభుత్వం వారు ఇక్కడ ఉన్నారు. వారి హయాంలో, వరి పంటకు తెగులు వస్తే, విమానాల్లో నుండి కొట్టిస్తారా? అంటే మా వేరుశెనగకి, పొగాకుకి విలువ లేదా. 7 సంవత్సరాల కాలంలో, 7వేల కోట్ల రూపాయలు పెట్టుబడుల క్రింద, బీదరికంలో ఉంటే, అత్యంత కరువుతో ఉండే అనంతపురం జిల్లా రైతాంగం నష్టపోయిందన్న విషయం గుర్తు పెట్టుకొంటే, ప్రభుత్వం ఖచ్చితంగా కరువుని కూడా నేచురల్ కలామెటీగా గుర్తించాలి. త్రాగు సాగు నీటి అవసరాలకు గాను తీర్చడానికి మా అనంతపురం జిల్లాకి అగ్రస్థానం ప్రజలకు ఇవ్వాలని కోరుతున్నాను. మా కరువే మాకు ఉన్న అర్హత, మా గొంతులే మాకు ఉన్న అర్హత, మా ఎండిపోయిన నేలే మా అర్హత. సాగునీటి విషయంలో ఇకనైనా మాకు అన్యాయం చేయకుండా ఆదుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
మ.1.30

SRI AKBARUDDIN OWAISI: Sir, Drought has become a recurring phenomenon in Andhra Pradesh irrespective of the Party in power. During the rule of the Telugu Desam Party, the State faced continuous drought for five years, right from 1999 to 2004. During 1999-2000, as many as 690 mandals were declared as drought-hit, followed by 142 mandals in 2000-2001; 995 mandals in 2001-2002; 1087 mandals in 2002-2003 and 453 mandals in 2003-2004. After the Congress came to power in May last, the State has again been facing severe drought.

I agree with the Revenue Minister that the adverse seasonal conditions such as drought have their impact not only on human beings and animal health but also on ground-water table, drinking water, surface irrigation, power generation and crop and fodder production. The Minister has pointed out that the State received 28 per cent deficit rainfall during the monsoon season. In view of this, the State Government has declared 802 mandals out of a total of 1128 mandals as drought-affected.

Barring four district - Srikakulam, Vizianagaram, Visakhpatnam and Khammam - the impact of the drought is quite severe in all other districts including the twin cities of Hyderabad-Secunderabad. All the 16 mandals in Hyderabad, 34 out of 37 mandals in

Rangareddy district, 54 out of 59 mandals in Nalgonda and all the 46 mandals in Medak and 64 Mandals in Mahabubnagar district have been declared as drought-affected.

This shows the seriousness of the drought in the State Capital and the adjoining four districts. The situation in all the Telangana districts, in fact, is quite serious with severe drinking water scarcity and lack of seasonal employment opportunities making the life difficult for the people. There is large scale migration of affected people from the villages in Telangana districts to towns and cities as well as to neighbouring States.

After the unprecedented rainfall and floods that we experienced in Hyderabad and other parts of the State in August, 2000, we have been witnessing drought during the successive years due to monsoon failture to varying degrees. This has impacted us in the State capital due to the steep drop in the ground-water table, drying up of wells and borewells during peak summer and drinking water scarcity due to less inflows into the reservoirs such as Osmansagar, Himayatsagar, Singur and Manjira that supply water. Osmansagar and Himayatsagar reservoirs have dried up a couple of times due to the failure of monsson.

Out of the existing water supply sources, Manjira, Singur, Osmansagar and Himayatsagar received least inflows during the recent monsson. The present capacities of all the four reservoirs are far below last year's levels, accounting for a deficit of 16 tmc, which is 67 per cent less than the previous year. Himayatsagar and Osmansagar have already dried up. The position of Singur will make the city survive only till June, 2005 and the entire water supply to the city will totally be dependendent on Krishna drinking water supply project thereafter.

Sir, in every summer Hyderabad Metro Water Supply Board prepares action plan and I don't know what has happened this year - whether it has been prepared or not and every year drought relief is provided during summer. Therefore, I request the Government to provide drought relief now at the time when it is needed and not afterwards.

In this backdrop, I must admit that the drinking water supply position in the twin cities and adjoining municipalities would have been quite worse this year but for the timely steps taken by the previous Telugu Desam Government for expeditious completion of the Stage-I of Phase-I of Krishna Drinking Water Supply project in April, 2004 for supply of 45 million gallons a day.

I urge upon the Government to ensure that the Stage-II works are completed, as programmed, by the end of December, 2005 in all respects. We are told that the Stage-II construction work is being expedited and an additional quantity of 45 MGD is programmed for supply by June, 2005, even as the drawals from Stage-I have been raised to 58 MGD due to extra pumping. I would like to warn the Government that any delays in execution of these works would create an alarming situation for the 60 lakh residents of the twin cities and adjoining Municipalities.

According to the Note provided by the Revenue Minister, 15423 seasonal borewells out of 47328 borewells in the Municipal areas have already dried up. At present, 17 towns have been identified as problematic. In another 59 towns, water supply is likely to be affected during the peak summer months. So, in all, drinking water supply is seriously affected in 76 Municipal towns, including 37 of them in Telangana districts.

The Government needs to take all steps to ensure drinking water supply in urban areas in general and the twin cities of Hyderabad-Secunderabad and adjoining Municipalities in particular in the next three months. At the same time, I would demand

that the Government take steps to augment the drinking water supply to the State Capital from river Godavari also, apart from Krishna river. Otherwise, the future growth of Hyderabad Metropolitan area will be seriously affected due to water famine.

For a total of 146 days from July, 2004, cloud-seeding operations were undertaken in 510 mandals in 16 districts ata total costs of Rs.20 crore. The increase in rainfall in these places is said to range between 5 and 15 percent. But I very much doubt the efficacy of these operations. The Agriculture Minister tells us that similar cloud-seeding operations would be undertaken on a much larger scale with more budgetary allocations in the ensuring monsoon season. I can only advise him to be more cautious in this regard.

Under Social Security Assistance, over 9 lakh drought pensions have been sanctioned to cover poor and destitute persons for distributing 10 kgs. of rice per person upto March, 2005 in the drought-affected areas. However, not a single person is being covered under this scheme even though all the 16 mandals in Hyderabad have been declared as drought-hit. There are thousands of destitute women and elderly men in the city who have nobody to look after them. I would urge the Government to relax the rules, if needed, to render assistance to such persons here by way of drought pensions. You can name it as Rajiv Nagara Pension scheme if you want, but give the relief to the poor and destitute in the twin cities also.

About 32,270 Anganwadis are existing in the drought-affected areas and 11.62 lakh additional beneficiaries are being covered by special nutrition programme. But, this figure includes only 16,344 children in Hyderabad. There is need to open more anganwadis in the slums and poor localities in the twin cities for coverage or more children under special nutrition programme in these areas.

Under the National Food for Work Programme launched by the Prime Minister from Chevella, only eight districts are covered in the State. They included six districts from Telangana and two from Rayalaseema. The Central Government has released only 1.25 lakh tonnes of rice and Rs.122.00 crore for this scheme. There is need to extend the scheme to the remaining Telangana districts as well as the other districts of Rayalaseema and Costal Andhra.

Lastly, the Revenue Minister mentions that the State Government submitted a drought memorandum to the Central Government for seeking central assistance of Rs.1200 crore and 22.5 lakh tonnes of rice under SGRY (Sampoorna Grameena Rozgar Yojana) or Food Assurance Scheme for wage employment. The Government estimated the crop loss to be as much as Rs. 879.00 crore.

However, the Central Government has so far released only 2.2 lakh tonnes, only 10 per cent of what the State Government demanded. Similarly, the Central Government has provided cash assistance of Rs. 18 crore under National Calamity Contingency Fund to mitigate the current drought situation. The cash allocation works out to only one and a half per cent of what the State Government demanded.

This is the meager assistance that the Congress Government in the State has secured from the Congress-led UPA Government at the Centre, despite the Chief Minister making umpteen trips to Delhi and taking up the issue with the Prime Minister, the Agriculture Minister, the Rural Development Minister and other Central Ministers. Prime Minister Manmohan Singgh had also visited the State twice - in July and November - to see the plight of the drought-affected people and promised liberal assistance but nothing much happened.

Chandrababu Naidu had managed to get over 50 lakh tonnes of free rice to tackle the drought situation during a three-year period 2001-02 to 2003-04, apart from cash assistance under the National Calamity Contingency Fund. But the present regime is not able to exert pressure on the Central Government to secure higher quantum of cash assistance and free rice. I hope Dr. Y.S. Rajasekhar Reddy will show his miraculous powers and secure more central assistance for the State for the people in drought-affected years.

CHAIRMAN: The House is adjounred to meet again at 08.30 AM tomorrow.

(The House then adjourned at 01.40 PM to meet again at 08.30 AM on Friday, the 18th March, 2005.)